గురువారం 5, ఫిబ్రవరి 2026 https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## సీఎం చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ భేటీ

- నామినేటెడ్, రాజ్యసభ పదవులు, కల్తీ నెయ్యి పలు కీలక అంశాలపై చర్చ

3




## డ్వాక్రా ఉత్పత్తులకు బ్రాండింగ్

- 'స్వయం' పేరును ఖరారు చేసిన చంద్రబాబు
- జాతీయ, అంతర్జాతీయ మార్కెటింగ్‌కు చర్యలు
- సచివాలయంలో సెర్ప్, మెప్మాపై సమీక్ష

3

డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు బ్రాండింగ్ కోసం "స్వయం" అనే పేరును ముఖ్యమంత్రి చంద్రబాబు ఖరారు చేశారు. డ్వాక్రా మహిళలు అద్భుతమైన ఉత్పత్తులను తయారు చేస్తున్నారు. వారికి మంచి మార్కెటింగ్ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఉత్పత్తులకు డిమాండ్ పెరగాలంటే బ్రాండింగ్ ఆకర్షణీ యంగా ఉండేందుకు బ్రాండ్ పేరు, లోగో ఆకట్టుకునేలా ఉండాలి. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఉత్పత్తులను తెస్తున్నారు కాబట్టి స్వయం అనే పేరు బాగుంటుంది. అదే తరహాలో లోగో డిజైన్ కూడా ఉండాలని సూచించారు.

## ముడి పొగాకు ఉత్పత్తులపై సున్నా సుంకం



- కేంద్ర ఆర్థిక శాఖ గెజిట్‌కు ఏపీ మద్దతు
- రైతులు, చిరువ్యాపారులకు ప్రయోజనం
- స్వాగతించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

ఎలాంటి బ్రాండ్ లేని ముడి పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాన్ని సున్నాకు తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాగతించారు. ఇది రాష్ట్రంలో జరిగే అన్ బ్రాండెడ్ పొగాకు వాణిజ్యానికి ప్రయోజనం చేకూరుస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పొగాకు రైతులందరికీ మేలు చేసే నిర్ణయమని స్పష్టం చేశారు. రైతులకు మంచి ధర దక్కటంతో పాటు వ్యాపారులకు, ఎగుమతులకు కూడా ప్రయోజనం చేకూర్చనుందని వివరించారు. కాగా ఫిబ్రవరి 1 నుంచే సున్నా ఎక్సైజ్ సుంకం వర్తిస్తుందని గెజిట్‌లో పేర్కొంది. 2

## మైక్రో ఎంటర్‌ప్రెన్యూర్లుగా వెనుకబడినవర్గాలు

- తీర్చిదిద్దేందుకు కార్యాచరణ తయారుచేయాలి
- సాస్కీ నిధులతో బీసీ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం
- ఆదరణ-3లో ఆధునిక పరికరాల పంపిణీకి చర్యలు
- బీసీ సంక్షేమ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

2



వెనుకబడిన వర్గాలను మైక్రో ఎంటర్‌ప్రెన్యూర్లుగా, ఎంఎస్‌ఎంఈలుగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ తయారుచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. ఆదరణ 3 పథకం ద్వారా కులవృత్తుల వారీగా ఆధునిక పరికరాలను పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. సచివాలయంలో బుధవారం బీసీ సంక్షేమ శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.

## బడ్జెట్ కేటాయింపులపై చర్చ

- మంత్రులతో పయ్యావుల వరుస సమావేశాలు
- సంక్షేమం, అభివృద్ధికి సమపాళ్లలో నిధులు
- ప్రాధాన్యతలపై ఆర్థిక శాఖ కసరత్తు

ఈనెల 14న 2026-27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను మంత్రి పయ్యావుల కేశవ్ ఏపీ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో మంత్రులతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు ఐదు శాఖలకు చెందిన మంత్రులతో సమావేశాలు పూర్తయ్యాయి. ఆయా శాఖలకు నిధుల కేటాయింపులు, ప్రాధాన్యతలపై విస్తృతంగా చర్చించారు. సంక్షేమం, అభివృద్ధికి సమపాళ్లలో నిధులు కేటా యించేలా ఆర్థిక శాఖ కసరత్తు చేస్తోంది.

4





## నేడు సాగునీటి సంఘాల అధ్యక్షుల సదస్సు

- పాల్గొననున్న సీఎం చంద్రబాబు 5
- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి నిమ్మల

రాష్ట్రంలోని సాగునీటి సంఘాల అధ్యక్షులతో గురువారం సదస్సు జరగనుంది. "మన నీరు-మన భవిష్యత్తు" సాగునీటి సంఘాల పాత్ర శీర్షికన సదస్సు ఏర్పాటు చేశారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఈ సదస్సు నేలపాడు (అమరావతి)లో హైకోర్టు దగ్గర పరేడ్ గ్రౌండ్స్‌లో మధ్యాహ్నం 12.30 గంటల నుంచి జరగనుంది.



## బూతు నేతలను దండించకుండా పరామర్శలా?

- జగన్ పర్యటనలు డ్రామాలు మాత్రమే
- వెళ్లేటప్పుడు 9 గంటలు.. వచ్చేందుకు 30 నిమిషాలేనా?
- ప్రజాబలం లేని యాత్రలతో మభ్యపెట్టలేరు
- జంగిల్ రాజ్ పాలన చూసే 11 సీట్లకు దించారు
- ప్రజా సమస్యలపై దమ్ముంటే అసెంబ్లీలో చర్చకు రావాలి
- ఆయనను, వైసీపీ పార్టీని ప్రజలు బంద్ చేస్తారు
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

7

# జంగిల్‌రాజ్ పాలనకు కేరాఫ్ జగన్‌రెడ్డి

- అరాచక శక్తులకు ఆయన అండ కొత్తేమీ కాదు
- వైసీపీ పాలనలో మీ అరాచకాలకు జవాబు చెప్పాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య
- మీది 11 సైకో టీమ్: సీడాప్ చైర్మన్ దీపక్‌రెడ్డి
- కల్తీ నెయ్యిపై చర్చకు సిద్ధమా: అశోక్‌బాబు



గత ఐదేళ్ల తన అరాచక పాలనలో ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసిన జగన్మోహన్‌రెడ్డి ఈరోజు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడ టం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ధ్వజమెత్తారు. టీడీపీ కేంద్ర కార్యాల యంలో బుధవారం మీడియా సమావేశంలో గుంటూరులో జగన్ చేసిన వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. రాష్ట్రంలో జంగిల్‌రాజ్ (ఆటవిక పాలన)కు బీజం వేసింది జగన్‌రెడ్డే..వైసీపీ ఐదేళ్ల పాలనలో జరిగిన అకృత్యాలే ఇందుకు నిదర్శనమని మండిపడ్డారు.

6

# ముడి పొగాకు ఉత్పత్తులపై సున్నా సుంకం

- కేంద్ర ఆర్థిక శాఖ గెజిట్‌కు ఏపీ మద్దతు
- రైతులు, చిరువ్యాపారులకు ప్రయోజనం
- స్వాగతించిన ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి(చైతన్యరథం): ఎలాంటి బ్రాండ్ లేని ముడి పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాన్ని సున్నాకు తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వాగతించారు. ఇది రాష్ట్రంలో జరిగే అన్ బ్రాండెడ్ పొగాకు వాణిజ్యా నికి ప్రయోజనం చేకూరుస్తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసిన గెజిట్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంది. శుద్ధి చేయని పొగాకుకు (హెచ్ఎస్ కోడ్ 2401) వర్తించే సుంకం విధానాన్ని స్పష్టం చేస్తూ ఆర్థిక శాఖ ఈ గెజిట్‌ను జారీ చేసింది. ఇక నుంచి అన్ బ్రాండెడ్ పొగాకు రీటైల్ విక్రయాలకు ఎక్సైజ్ సుంకం సున్నాగా పేర్కొంటూ ఈ గెజిట్‌ను కేంద్రం విడుదల చేసింది. పొగాకు విక్రయాలపై పన్నుల విషయంలో ఏకరూపత, స్పష్టత, పారదర్శకంగా ఉండేలా ఈ గెజిట్ ను కేంద్ర ఆర్థిక శాఖ జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కీలకమైన ముందడుగని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో ఎలాంటి బ్రాండ్ లేని బల్క్ పొగాకు క్రయ విక్రయాలు, వాణిజ్యానికి స్పష్టమైన తేడా లేక పోవటంతో చట్టంలోని వేర్వేరు నిబంధనల కారణంగా ఇబ్బందులు తలెత్తేవి. ఈ తరహా అస్పష్ట విధానాల కారణంగా రైతులు, వ్యాపారులు నష్టపోతున్న నేపథ్యంలో అన్ బ్రాండెడ్ ఉత్పత్తుల సుంకాన్ని సున్నా శాతానికి తగ్గిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ గెజిట్ ద్వారా ఎక్సైజ్ డ్యూటీ విధింపులో వేర్వేరు వర్గీకరణల వల్ల జరిగే ఇబ్బందులు తగ్గనున్నాయి. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పొగాకు రైతులందరికీ మేలు చేసే నిర్ణయమని ముఖ్య మంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. రైతులకు మంచి ధర దక్కటం తో పాటు వ్యాపారులకు, ఎగుమతులకు కూడా ప్రయోజనం చేకూర్చనుందని వివరించారు. స్పష్టమైన మార్గదర్శకాలు, నిబం ధనల కారణంగా ఎక్సైజ్ డ్యూటీ ఎగవేత గణనీయంగా తగ్గ తుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. తప్పుడు మార్గాల్లో పన్ను ప్రయోజ నాలు పొందకుండా అడ్డుకునేలా ఉన్న ఈ విధానాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమర్థిస్తుందని తెలిపారు. ఈ నోటిఫికేష న్‌ను దేశవ్యాప్తంగా ఒకేలా కఠినంగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని, కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డుకు ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

### ఫిబ్రవరి 1 నుంచే ఈ మార్పులు అమలు

పొగాకు హెచ్ఎస్ 2401 కోడ్ కిందకు వచ్చే బ్రాండ్ లేని, రీటైల్ విక్రయాలకు కోసం ప్యాక్ చేయని పొగాకు ఉత్పత్తులకు సున్నా శాతం ఎక్సైజ్ సుంకం వర్తించనుంది. రైతులు సంచులలో విక్రయించే పొగాకు ఈ పరిధిలోకి రానుంది. ఇక దుకాణాల కోసం చిన్న చిన్న ప్యాకెట్లలో ప్యాక్ చేసిన పొగాకు ఉత్పత్తులకు, కంపెనీ బ్రాండ్ పేరు ముద్రించిన పొగాకు సంచులు, ప్యాకెట్లకు కూడా 18 శాతం ఎక్సైజ్ సుంకం వర్తిస్తుందని కేంద్ర ఆర్థిక శాఖ తన గెజిట్‌లో పేర్కొంది. ఎక్సైజ్ సుంకంలో తాజా మార్పులతో ముడి పొగాకు సరఫరా వ్యవస్థకు ఉపశమనం లభిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. వాణిజ్య ప్రయోజనాల కోసం విక్ర యించే ఉత్పత్తుల నుంచి ప్రభుత్వ ఆదాయానికి కూడా ఇబ్బంది ఉండదని వెల్లడించింది. ముడి పొగాకు రీటైల్ విక్రయాలు పన్ను పరిధిలోకి వస్తుందా లేదా ప్యాకింగ్ వల్ల పన్ను రేటు మారుతుందా అన్న అంశాలపై నిబంధనలు అస్పష్టంగా ఉండేవని.. ప్రస్తుత గెజిట్ నోటిఫికేషన్‌తో సందేహాలు తొలగిపోయాయని ఆర్థిక శాఖ వెల్లడించింది. బ్రాండ్ లేని ప్యాకింగ్ లేని పొగాకు రీటైల్ విక్రయా లపై 2026 ఫిబ్రవరి 1 నుంచే సున్నా ఎక్సైజ్ సుంకం వర్తిస్తుం దని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. మిగిలిన పొగాకు ఉత్పత్తులన్నిటి పైనా 18 శాతం మేర ఎక్సైజ్ సుంకం వర్తిస్తుందని తద్వారా ఆడిటింగ్, బిల్లింగ్ సమయంలో తలెత్తే వివాదాలు తగ్గనున్నాయని ప్రభుత్వం తెలియచేసింది. ఈ నిర్ణయం ద్వారా రైతులు, చిరు వ్యాపారులకు ప్రయోజనం కలుగనుంది. రైతులు సాగు చేసిన పొగాకును యథాతథంగా ఎలాంటి బ్రాండ్ లేకుండా సంచుల్లో బల్క్‌గా విక్రయిస్తున్నందున దీనికి ఎలాంటి సుంకమూ ఇక వర్తిం చదని నోటిఫికేషన్ పేర్కొంది. తద్వారా వారికి నేరుగా ప్రయో జనం కలుగుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. గతంలో అస్పష్టమైన నిబంధనల వల్ల అధికారులు రైతులను కూడా ప్రశ్నించే పరిస్థితి ఉండేది. ప్రస్తుత నిర్ణయంతో రైతులకు ఇబ్బందులు తప్పాయి. బల్క్ పొగాకుపై ఎలాంటి పన్నూ లేకపోవటంతో రైతుల కు మెరుగైన ధర కూడా లభించే అవకాశం ఉందని రాష్ట్రప్రభుత్వం తెలియచేసింది. దీంతో పాటు బ్రాండెడ్ ఉత్పత్తుల రీటైల్ విక్రయా ల్లో ముడి పొగాకు పేరుతో జరిగే దుర్వినియోగానికి కొత్తగా జారీ చేసిన మార్గదర్శకాలు అడ్డుకట్ట వేయనున్నాయి.

## మైక్రో ఎంటర్‌ప్రెన్యూర్లుగా
# వెనుకబడినవర్గాలు



- తీర్చిదిద్దేందుకు కార్యాచరణ తయారుచేయాలి
- సాస్కీ నిధులతో బీసీ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం
- ఆదరణ -3 ద్వారా ఆధునిక పరికరాల పంపిణీకి చర్యలు
- బీసీ సంక్షేమ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి(చైతన్యరథం): వెనుకబడిన వర్గాలను మైక్రో ఎంటర్‌ప్రెన్యూర్లుగా, ఎంఎస్ఎంఈలుగా తీర్చిదిద్దేందుకు కార్యా చరణ తయారుచేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఆదరణ 3 పథకం ద్వారా కులవృత్తుల వారికీ ఆధునిక పరికరాలను పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. సచివాలయంలో బుధవారం బీసీ సంక్షేమశాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్ల నిర్మాణంతో పాటు అక్కడ సురక్షిత తాగునీటి కోసం ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. రూ.60 కోట్ల సాస్కి నిధులతో రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్ల నిర్మాణం చేపట్టాలని సీఎం సూచించా రు. 814 బీసీ సంక్షేమ హాస్టళ్లలో రూ.17 కోట్ల వ్యయంతో మార్చిలోగా ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. దీంతో పాటు హాస్టళ్లలో శానిటేషన్‌తోపాటు విద్యార్థు లకు అందించే ఆహార నాణ్యతపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సీఎం స్పష్టం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యా బోధన సహా అన్ని అంశాల్లోనూ బెస్ట్ ప్రాక్టీసెస్ అనుసరించాలని సూచనలు ఇచ్చారు. బీసీ విద్యార్థులకు విద్యాపరమైన అంశాల పర్యవేక్షణకు అపార్ ఐడీలను నమోదు చేసి అను సంధానం చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న బీసీ భవనాలను పూర్తి చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న 6 మహాత్మా జ్యోతిరావు పూలే రెసిడెన్షి యల్ స్కూళ్లను జూనియర్ కాలేజీలుగా మార్చాలని సీఎం ఆదేశిం చారు. బీసీ హాస్టళ్లు, రెసిడెన్షి యల్ పాఠశాలల్లో నెట్ జీరో కాన్సెప్ట్ కూడా ఉండేలా చర్యలు తీసుకోవాల న్నారు. ప్రతీ నియోజక వర్గంలోనూ బీసీ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు ఆలోచన చేస్తు న్నామని తెలిపారు.. రాష్ట్రంలో బీసీ స్టడీ సర్కిళ్లను తదుపరి స్థాయి కి తీసుకెళ్లేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. వెనుక బడిన వర్గాలకు కూటమి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని వారికి ప్రయో జనం కలిగేలా పథకాలు రూపొందించాలని దిశానిర్దేశం చేశారు.

## ముడి పొగాకు ఉత్పత్తులపై
# సున్నా ఎక్సైజ్ సుంకం హర్షణీయం

- పొగాకు రైతులకు, చిరు వ్యాపారులకు పెద్ద ఊరట
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి(చైతన్యరథం): బ్రాండ్ లేని ముడి పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాన్ని సున్నా శాతానికి తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వాగతిస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని పొగాకు రైతులు, చిరువ్యాపా రులకు ప్రత్యక్షంగా లాభం చేకూరుస్తుం దని పేర్కొన్నారు. పొగాకు హెచ్ఎస్ కోడ్ 2401 కిందకు వచ్చే, రీటైల్ విక్రయాల కోసం ప్యాక్ చేయని అన్ బ్రాండెడ్ ముడి పొగాకుపై ఇకపై ఎలాంటి ఎక్సైజ్ డ్యూటీ వర్తించదని తెలిపారు. గతంలో అస్పష్టమైన నిబంధనలవల్ల రైతులు, వ్యాపారులు ఎదుర్కొన్న ఇబ్బందులు ఈ గెజిట్‌తో తొలగిపోతాయని చెప్పారు. అయితే బ్రాండెడ్‌గా ప్యాక్ చేసిన పొగాకు ఉత్పత్తులపై 18శాతం ఎక్సైజ్ సుంకం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో పన్నుల విషయంలో స్పష్టత, పారదర్శకత పెరుగుతాయని, రైతులకు మెరుగైన ధర లభించే అవకాశం ఉందని తెలిపారు. ఈ మార్పులతో ముడి పొగాకు సరఫరా వ్యవస్థకు ఉపశమనం లభిస్తుందని, ప్రభుత్వ ఆదాయానికి ఎలాంటి భంగం కలగదని స్పష్టం చేశారు. గతంలో ప్యాకింగ్, రీటైల్ విక్రయాలపై పన్ను వర్తింపుపై ఉన్న సందేహాలు ప్రస్తుత గెజిట్‌తో పూర్తిగా తొలగిపోయాయని మంత్రి తెలిపారు. బల్క్ ముడి పొగాకుపై ఎలాంటి పన్ను లేకపోవడం వల్ల రైతులకు నేరుగా లాభం చేకూరుతుందని, మెరుగైన ధర లభించే అవకాశం ఉందన్నారు. అలాగే బ్రాండెడ్ ఉత్పత్తుల పేరుతో జరిగే దుర్వినియోగానికి ఈ కొత్త మార్గ దర్శకాలు అడ్డుకట్ట వేస్తాయని తెలిపారు.

## మంత్రి నాదెండ్లతో పయ్యావుల సమావేశం

అమరావతి(చైతన్యరథం): రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో, ముం దస్తుగా బడ్జెట్ కూర్పుపై ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్.. పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌తో సమావేశ మయ్యారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో పేద ప్రజలకు నాణ్యమైన ఆహారోత్పత్తులు అందించడంతో పాటు రైతులకు ఎటువంటి అవాంతరాలు లేకుం డా పౌర సరఫరాల శాఖను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన నిధుల కేటాయింపులపై సుదీర్ఘం గా చర్చించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్‌కుమార్, సెక్రటరీ రోనాల్డ్ రాస్, పౌర సరఫరాల శాఖకు చెందిన ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# డ్వాక్రా ఉత్పత్తులకు బ్రాండింగ్




- “స్వయం” పేరును ఖరారు చేసిన ప్రభుత్వం
- జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లను ఆకట్టుకునేలా..
- సెర్ప్, మెప్మాపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి(చైతన్యరథం): డ్వాక్రా ఉత్పత్తులకు బ్రాండింగ్ కోసం “స్వయం” అనే పేరును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు ఖరారు చేశారు. డ్వాక్రా మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పించే అంశంపై బుధవారం సీఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్షించారు. బ్రాండింగ్ కల్పించే ప్రక్రియలో భాగంగా అధికారులు ప్రతిపాదించిన వివిధ పేర్లు, లోగోలను సీఎం పరిశీలించారు. అధికారులు ప్రతిపాదించిన రెండు లోగోల ను పరిశీలించి లోగో ఖరారుపై డ్వాక్రా సంఘాల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఆదేశించారు. మెజార్టీ అభిప్రాయం మేరకు లోగో ఖరారుపై నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ డ్వాక్రా మహి ళలు అద్భుతమైన ఉత్పత్తులను తయారు చేస్తున్నారు. వారికి మంచి మార్కెటింగ్ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. స్థానికంగా ఉండే మార్కెట్లే కాకుండా జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లను కూడా ఆకర్షించేలా మహిళా ఉత్పత్తులకు డిమాండ్ పెరగాలంటే అదే స్థాయిలో బ్రాండింగ్ ఆకర్షణీయంగా ఉండాలి. బ్రాండ్ పేరు, లోగో ఆకట్టుకునేలా ఉండాలి. బ్రాండ్ పేరు, లోగో తోనే కాన్సెప్ట్ అందరికీ అర్థమయ్యేలా ఉండాలి. స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఉత్పత్తులను తెస్తున్నారు కాబట్టి... స్వయం అనే పేరు బాగుంటుంది. అదే తరహాలో లోగో డిజైన్ కూడా ఉండాలని సూచించారు. ఈ సమీక్షలో మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సెర్ప్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.






## సీఎం చంద్రబాబు, పవన్ కీలక భేటీ



అమరావతి(చైతన్యరథం): సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ బుధవారం ఉదయం ఉండవల్లిలోని సీఎం నివా సంలో భేటీ అయ్యారు. ఇద్దరి మధ్య పలు విషయాలపై చర్చ జరి గింది. ప్రస్తుత రాజకీయ పరిణామాలు, సున్నితమైన అంశాలపై విపక్షం రెచ్చగొట్టే ప్రయాత్నాలు, తదితర అంశాలపై చర్చించినట్లు తెలుస్తోంది. అలాగే రాజ్యసభ ఎన్నికలు, అభ్యర్థుల ఎంపిక, నియామక పదవులు, కూటమి పక్షాల సమన్వయం, వైసీపీ విషప్రచారాన్ని తిప్పి కొట్టడంపై చర్చించినట్లు సమాచారం. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారంపై చర్చ జరిగినట్లు సమాచారం. భక్తుల మనోభావాలను గౌరవించే విధంగా ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఎన్‌డీడీ బీ ఇచ్చిన నివేదిక ఆధారంగానే గతంలో సీఎం మాట్లాడటం, విచారణకు ఆదేశించడం, ఈ అంశంపై సుప్రీంకోర్టుకు పలువురు వెళ్లగా సీబీఐ నేతృత్వంలో సిట్ ఏర్పాటై విచారించడం జరిగింది. సిట్ తన నివేదికను కేబినెట్ ముందు ఉంచగా మంగళవారం మంత్రివర్గ సమావేశంలో కూడా సుదీర్ఘంగా చర్చ జరిగింది. నెయ్యి కల్తీ జరగడం వాస్తవమని తేలడంతో ఇందులో ఎవరు సూత్రధారులు అనే దానిపై కేబినెట్‌లో చర్చించడంతో పాటూ కల్తీకి ఆస్కారం ఇచ్చిన వారంతా బాధ్యులే అని సమావేశంలో నిర్ణయించినట్లు సమాచారం.

## కోటప్పకొండ తిరునాళ్లకు పటిష్ట ఏర్పాట్లు

- రూ.30 లక్షల నిధుల మంజూరు
- ప్రతి భక్తుడికీ మహా శివరాత్రిన ఉచిత లడ్డు
- వీఐపీ పాసుల స్థానంలో వీఐపీ టికెట్లు
- ఆన్‌లైన్‌లో టికెట్ బుక్ చేసుకునే అవకాశం
- దేవాదాయ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



నరసరావుపేట(చైతన్యరథం): దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి కోటప్పకొండలో వేంచేసి ఉన్న త్రికోటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. దర్శన అనంతరం వేద పండితుల చేత వేద ఆశీర్వచనాలు అందుకున్నారు. అనంతరం రానున్న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పల్నాడు జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవితో కలిసి సమీక్ష నిర్వహించారు. వీఐపీ పాసుల విషయంలో గత అనుభవాల దృష్ట్యా వీఐపీ టికెట్లు మంజూరు చేయనున్నామని తెలిపారు. వీఐపీ దర్శన టికెట్ల ఫిబ్రవరి 10 నుంచి 14 వరకూ ఆన్‌లైన్‌లో సైతం బుక్ చేసుకునే వెసులుబాటు కల్పిస్తామన్నారు. వీఐపీలు వాళ్లకు ఇచ్చిన టైం స్లాట్‌లో మాత్రమే దర్శనం చేసుకునేలా చూడాలన్నారు. త్రికోటేశ్వర స్వామిని దర్శించుకున్న ప్రతి భక్తుడికి మహాశివరాత్రి పర్వది నాన స్వామి వారి ప్రసాదం ఒక ఉచిత లడ్డూ అందజేస్తామని తెలిపారు. క్యూ లైన్లలో భక్తులు ఎక్కువగా వేచి చూడకుండా త్వరగా దైవ దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. అలాగే మహాశివరాత్రి కోటప్పకొండ తిరునాళ్ల నిర్వహణకు రూ.30 లక్షలు మంజూరు చేయనున్నామని వెల్లడించారు. మహాశివరాత్రి పర్వదినానికి కోటప్పకొండకు లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున, క్యూ లైన్లను శాస్త్రీయంగా ఏర్పాటు చేయా లని ఆదేశించారు. ఆలయ పరిసరాలు, కొండ మార్గాలు, క్యూ లైన్ల ప్రాంతాల్లో పారిశు ద్ధ్య పనులు నిరంతరంగా చేపట్టాలని, ప్రత్యేక పారిశుద్ధ్య బృందాలను నియమించాలని సూచించారు. తాగునీరు, మరుగుదొడ్లు, వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లు, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్లు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. మహాశివరాత్రి రోజున రాత్రి పూట భక్తులు కొండపైనే ఉండే అవకాశం ఉన్నందున, భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకూడదని, లిఫ్ట్ సమస్యలు, ఇతర విద్యుత్ సమస్యలు తలెత్తితే పరిష్కరిం చేందుకు సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ ఈ సంవత్సరం మహాశివరాత్రికి 618 బస్సులు కేటాయించామన్నారు. కేవలం కొండ మీద నుంచి కిందకు భక్తులను తరలించేందుకు 95 బస్సులు కేటాయించామ న్నారు. శివరాత్రికి రాత్రి పూట కొండపైన ఉండే భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ప్రభల సమయంలో వెలుతురు నాణ్యత మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, పల్నాడు జిల్లా ఎమ్మెల్యేలు చదలవాడ అరవిందబాబు, ప్రత్తిపాటి పుల్లారావు, జూలకంటి బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రులతో పయ్యావుల వరుస సమావేశాలు



- బడ్జెట్ నేపథ్యంలో కేటాయింపులపై చర్చ
- సంక్షేమం, అభివృద్ధికి సమపాళ్లలో నిధులు
- ప్రాధాన్యతలపై ఆర్థిక శాఖ కసరత్తు

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఈనెల 14వ తేదీన 2026-27 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్‌ను మంత్రి పయ్యావుల కేశవ్ ఏపీ అసెంబ్లీలో ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో మంత్రులతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. బడ్జెట్ కసరత్తులో భాగంగా వరుసగా ప్రీ-బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటివరకు ఐదు శాఖలకు చెందిన మంత్రులతో సమావేశాలు పూర్తయ్యాయి. మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, నిమ్మల రామానాయుడు, అచ్చెన్నాయుడు, అనితలతో వరుసగా సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఆయా శాఖలకు నిధుల కేటాయింపులు, ప్రాధాన్యతలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. వివిధ శాఖల మంత్రులు తమ ప్రతిపాదనలను ఆర్థిక మంత్రికి సమర్పించారు. సంక్షేమం, అభివృద్ధికి సమపాళ్లలో నిధులు కేటాయించేలా ఆర్థిక శాఖ కసరత్తు చేస్తోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులను దృష్టిలో ఉంచుకుని బడ్జెట్‌ను రూపొందిస్తున్నారు. ఈసారి బడ్జెట్‌లో ఇరిగేషన్ ప్రాజెక్టులు, ఉత్తరాంధ్ర-రాయలసీమ ప్రాంతాల అభివృద్ధి ప్రాజెక్టులకు అధిక ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణానికి అవసరమైన నిధులను కేటాయించేలా బడ్జెట్ కూర్పు సాగుతోంది. పారిశ్రామిక రంగాన్ని ప్రోత్సహిం చేందుకు ప్రత్యేక కేటాయింపులు జరిగే అవకాశం ఉంది. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు పారిశ్రామిక ప్రోత్సాహకాల చెల్లింపులకు ఎస్క్రో ఖాతాలు తెరుస్తామని స్పష్టం చేశారు. ఈ బడ్జెట్‌లో సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు సమాచారం. తల్లికి వందనం, దీపం-2.0, అన్నదాత సుఖీభవ, స్త్రీ శక్తి, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు వంటి పథకాలకు ప్రత్యేక నిధులు కేటాయించే అవకాశం ఉంది. వివిధ వర్గాలకు అందించే సంక్షేమ పథకాలకూ రాష్ట్ర ప్రభుత్వం నిధులను కేటాయించనున్నట్లు తెలుస్తోంది. రోడ్ల అభివృద్ధిపైనా ఈ బడ్జెట్‌లో ప్రత్యేక దృష్టి సారించనున్నారు. పాత హోల్స్ రోడ్లు, కొత్త రోడ్ల నిర్మాణానికి ఫోకస్ పెట్టే అవకాశం ఉంది. హార్టికల్చర్ రంగ అభివృద్ధికి ప్రత్యేక కేటాయింపులు, లాజిస్టిక్స్ సెక్టార్ వృద్ధిపై సర్కార్ ప్రత్యేక ఫోకస్ పెట్టనుంది. అంతేకాకుండా, జల్ జీవన్ మిషన్ పథకాన్ని వేగవంతం చేసేందుకు తగిన ప్రణాళికలు, నిధుల కేటాయింపులు జరిగేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే బడ్జెట్ కేటాయింపులపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మంగళవారం చర్చలు జరిపారు. అలాగే మిగిలిన శాఖల మంత్రులతోనూ త్వరలో సమావేశాలు జరపనున్నారు.

### హోంమంత్రి వంగలపూడి అనితతో సమావేశం

రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో ముందస్తుగా బడ్జెట్ కూర్పుపై ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, హోంమంత్రి వంగలపూడి అనితతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకై హోమ్ శాఖను మరింత పటిష్టంగా నిర్వహించడానికి అవసరమైన నిధుల కేటాయింపులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో ఆర్థిక శాఖసెక్రటరీలు వినయ్‌కుమార్, రోనాల్డ్ రాస్, జాయింట్ సెక్రటరీ గౌతమ్ అల్లాడ, హోమ్ శాఖ సెక్రటరీ విజయ్‌కుమార్, అడిషనల్ డీజీ శ్రీ మధుసూదన్ పలువురు ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

### వ్యవసాయ, అనుబంధ శాఖలకు

## అదనపు నిధులు కేటాయించండి

### పయ్యావులతో మంత్రి అచ్చెన్నాయుడు భేటీ



అమరావతి(చైతన్యరథం): రానున్న అసెంబ్లీ సమావేశాల్లో 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో ముందస్తుగా బడ్జెట్ కూర్పుపై రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు...ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భం గా రాష్ట్రంలో రైతన్నలకు బలమైన అండగా నిలిచేలా వ్యవసాయ, అనుబంధ శాఖల అభివృద్ధికి, అలాగే రాష్ట్రంలో పాడి పరిశ్రమను మరింత ప్రోత్సహించే దిశగా వ్యవసాయ, పశు సంవర్ధక శాఖలకు అవసరమైన నిధుల కేటాయింపులపై సుదీర్ఘంగా చర్చించారు. రైతుల ఆదాయం పెంపు, వ్యవసాయ ఉత్పాదకత వృద్ధి, ఆధునిక సాంకేతికత అమలు, పశుసంవర్ధక రంగ విస్తరణ వంటి అంశాలకు బడ్జెట్‌లో ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలని ఆర్థిక మంత్రికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా వ్యవసాయ, అనుబంధ శాఖల పరిధిలో ముఖ్యమైన కార్యాలయ భవనాలు, మౌలిక వసతుల నిర్మాణం, కొనసాగుతున్న, ప్రతిపాదిత ప్రాజెక్టుల అమలుకు అదనపు నిధులు అవసరమని వివరించారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల కోసం అదనపు బడ్జెట్ కేటాయింపులు చేయాలని కోరారు. ఈ విజ్ఞప్తిపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సానుకూలంగా స్పందిస్తూ రైతు సంక్షేమం, వ్యవసాయ, పశుసంవర్ధక రంగాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తుందని భరోసా ఇచ్చారు. రాబోయే బడ్జెట్‌లో ఈ రంగాలకు తగిన నిధులు కేటాయించే దిశగా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## బ్యాక్‌ల్యాగ్ పోస్టులు మార్చిలోపు భర్తీ చేయాలి

- దివ్యాంగ పాఠశాలల్లో 100 శాతం అడ్మిషన్లు కావాలి
- త్రీవీలర్ మోటార్‌సైకిళ్లకు లబ్ధిదారులను ఎంపిక చేయాలి
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి ఆదేశం
- వెలగపూడి సచివాలయంలో అధికారులతో సమీక్ష



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ఖాళీగా ఉన్న దివ్యాంగ బ్యాక్‌ల్యాగ్ పోస్టులు ఈ ఏడాది మార్చిలోపు భర్తీ చేయాలని దివ్యాం గులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం వెలగపూడి సచివాలయంలో దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. దివ్యాంగులకు ఖణ×ణ కార్డులు, త్రీవీలర్ మోటారుబైక్‌ల పంపిణీ, దివ్యాంగ పాఠశాలల్లో అడ్మిషన్లు, వయోవృద్ధులకు వయో వందన ఆయుష్మాన్ భారత్ కార్డులు, సహాయ పరికరాల పంపిణీ, ట్రాన్స్‌జెండర్స్‌కు గుర్తింపు కార్డులు, నైపుణ్య శిక్షణ తదితర అంశాలపై మంత్రి సమీ క్షించారు. దివ్యాంగ పాఠశాలల్లో అడ్మిషన్లపై విస్తృత ప్రచారం కల్పించాలి, అడ్మిషన్లు 100 శాతం పూర్తి కావాలని సూచించారు. దివ్యాంగ పాఠశాలల్లో మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలి..ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారం తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు మెనూ అమలులో రాజీపడొద్దు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్‌ల్యాగ్ పోస్టులకు వెంటనే నోటిఫికేషన్ జారీ చేసి మార్చిలోపు భర్తీ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. దివ్యాంగులకు ఉచితంగా ఇచ్చే త్రీవీలర్ మోటార్ సైకిళ్ల పంపిణీకి అర్హులైన లబ్ధిదారుల ఎంపిక త్వరితగతిన పూర్తి చేయాలని, వయోవృద్ధులకు సహాయ పరికరాలు ఎక్కువ మందికి పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## మంత్రి దుర్గేష్‌తో ఆర్థిక మంత్రి సమీక్ష

### బడ్జెట్‌లో పర్యాటక రంగానికి కేటాయింపులపై చర్చ



అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో, పర్యాటక రంగ అభివృద్ధి, నిధుల కేటాయింపులపై వెలగపూడి సెక్రటేరియట్‌లో కీలక సమీక్ష జరిగింది. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌తో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, శాఖాధిపతులు భేటీ అయ్యారు. రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని పరుగులు పెట్టించేందుకు అవసరమైన నిధులపై ఈ సమావేశంలో చర్చించారు. రాష్ట్ర పర్యాటక రంగానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో బ్రాండింగ్, మార్కెటింగ్ కల్పించడంతో పాటు వివిధ పర్యాటక ఉత్సవాల నిర్వహణకు రూ. 150 కోట్లు కేటాయించాలని మంత్రి దుర్గేష్ ఆర్థిక మంత్రిని కోరారు. విశాఖపట్నం, తిరుపతి నగరాలను అంతర్జాతీయ స్థాయి పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక తోడ్పాటు అందించాలని చర్చించారు. అదే విధంగా అన్ని జిల్లాల్లోని పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. ఇందుకు ఆర్థిక సహకారం కావాలని కోరారు. ఈ సందర్భంగా 2014-19 కాలానికి సంబంధించిన పాత బకాయిల చెల్లింపులపై కూడా సానుకూలంగా చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని ఆర్థిక మంత్రి హామీ ఇచ్చారు.

# దేవదేవుడితో ఆటలొద్దు జగన్‌రెడ్డి...

- గత ఐదేళ్లు రాష్ట్రాన్ని అడ్డగోలుగా దోచుకున్నారు
- దర్యాప్తు సంస్థలన్నీ కల్తీ నెయ్యిని నిర్ధారించాయి
- మీ అండతోనే ఆ పని జరిగిందని ప్రజలకు తెలుసు
- సంబంధం ఉన్న ఏ ఒక్కరూ తప్పించుకోలేరు
- గనులు, భూగర్భవనరుల మంత్రి కొల్లు రవీంద్ర




అనకాపల్లి(చైతన్యరథం): ఆ దేవ దేవుడి మహా ప్రసాదాన్ని కల్తీ చేసి పవిత్రతతో ఆటలాడుకున్న ఏ ఒక్కరూ తప్పించుకోలేరని గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు. అనకాపల్లి జిల్లా పర్యటనలో భాగంగా అనకాపల్లి టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో వాడే నెయ్యిలో కల్తీ జరిగింది నిజమని సుప్రీం కోర్ట్ ఏర్పాటు చేసిన స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ నివేదికలో స్పష్టంగా పేర్కొంది. ఎక్కడెక్కడ తప్పిదాలు జరిగాయో స్పష్టంగా పేర్కొన్నారు. 2019-24 మధ్యలో 60 లక్షల కిలోల నెయ్యిని బోలే బాబా, వైష్ణవి అనే ఈ రెండు సంస్థలు సరఫరా చేయగా అందులో నెయ్యి లేదని నిర్ధారించింది. నెయ్యి కొనుగోలు సమ యంలో నాటి పాలకవర్గం నిబంధనలను సవరించారని, అవన్నీ కేవలం స్వార్థ ప్రయోజనాల కోసం మాత్రమే సవరించారన్నది స్పష్టంగా పేర్కొన్నారు. మూడు సంవత్సరాల అనుభవం ఉండాలనే నిబంధన సంవత్సరానికి తగ్గించారు. నాలుగు లక్షల లీటర్ల పాలు వాళ్ళ దగ్గర కొనుగోలు నిబంధనను పూర్తిగా తీసేశారు. రూ.250 కోట్ల టర్నోవర్ నిబంధనను రూ.150 కోట్లకు తగ్గించారు. ఈ నిర్ణయాలు తీసుకునే సమయంలో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి సమావేశానికి వెళ్లారు. ఎటువంటి శాస్త్రీయత లేకుండా టెండర్స్ ఖరారు చేశారు. ఇవన్నీ కూడా నివేదికలో స్పష్టంగా ఉన్నాయి.

## అసలు నెయ్యే లేదని తేల్చింది

సెంట్రల్ ఫుడ్ టెక్నలాజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ (సీఎఫ్‌టీ ఆర్ఐ) అసలు నెయ్యే లేదని పేర్కొంది. పామాయిల్, మరికొన్ని కలిపి నెయ్యి పేరుతో సరఫరా చేశారని పేర్కొన్నారు. లాక్టిక్ యాసిడ్, మోనో లాక్టిక్ యాసిడ్ వంటి రసాయనాలతో కల్తీ చేసినట్లు స్పష్టంగా పేర్కొన్నారు. ఈ కల్తీలో ప్రధానంగా బాలాజీ, ధర్మారెడ్డి, ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ ప్రధాన కారకులుగా నివేదికలో పేర్కొన్నారు. చైర్మన్ పీఏకి కిలోకు రూ.25 అడిగారని, దాని నిమిత్తం కొంత అమౌంట్ కూడా అతని అకౌంట్ లో జమ చేసినట్లు నిర్ధారించారు. కొంత హవాలా ద్వారా ట్రాన్స్‌ఫర్ చేసిన ట్లు ఆధారాలు సేకరించారు. పూర్తి స్థాయిలో కుట్రను బట్టబయలు చేసేందుకు కమిటీ వేశాం. దేవుడి విషయంలో జరిగిన కుట్ర మొత్తాన్ని బయటపెట్టి భక్తుల మనోభావాలతో ఆటలాడుకున్న వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మహాపాపం కప్పిపుచ్చుకోవడానికి అబద్ధాలు

నెయ్యి కల్తీపై దర్యాప్తు సంస్థలు ఆధారాలను స్పష్టంగా బయటపెట్టినప్పటికీ.. ఏమీ జరగలేదంటూ వైసీపీ నేతలు మాట్లా డటం సిగ్గుచేటు. వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదాన్ని కల్తీ చేసి నందుకు సిగ్గుపడాలి. చేసిందే ఒక మహాపాపం, ఈ మహా పాపాన్ని కప్పిపుచ్చుకోవడానికి పచ్చి అబద్ధాలను ప్రజలంతా గమనిస్తున్నారు. ఈ కల్తీ కుట్రలో కచ్చితంగా అప్పటి చైర్మన్ పాత్ర, పాలకవర్గం పాత్ర ఉంది. తిరుమల తిరుపతిని అపవిత్రం చేయ డానికి ఎన్ని రకాలుగా చేయాలో జగన్‌రెడ్డి చేశాడు. ఇప్పుడు తిరుమలకు మద్యం బాటిల్స్ తీసుకువచ్చి వేయించడం, క్యూ లైన్లలో సోషల్ మీడియా తప్పుడు ప్రచారం చేయడం మొద లుపెట్టాడు. రాష్ట్రంలో వైసీపీ నేతలు చేస్తున్న కుట్రలను ప్రజలం తా గుర్తించాలని కోరారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా తిరుమల తిరుపతి దేవస్థానం యొక్క పవిత్రత కాపాడుతాం. తప్పు చేసిన వారిపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# నేడు సాగునీటి సంఘాల అధ్యక్షుల సదస్సు

### పాల్గొననున్న సీఎం చంద్రబాబు

### ఏర్పాట్లను పరిశీలిం చిన మంత్రి నిమ్మల



గుంటూరు(చైతన్యరథం): రాష్ట్రంలోని అన్ని సాగునీటి సంఘా ల అధ్యక్షులతో గురువారం సదస్సు జరగనుంది. “మన నీరు-మన భవిష్యత్తు” సాగునీటి సంఘాల పాత్ర శీర్షికన సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఈ సదస్సు నేలపాడు (అమరావతి)లో హైకోర్టు దగ్గర పరేడ్ గ్రౌండ్స్ లో మధ్యాహ్నం 12.30 గంటల నుంచి జరగనుంది. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి 12 వేల సాగునీటి సంఘాల అధ్యక్షులు హాజరుకానున్నారు. ఈ సదస్సు ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జలవనరుల శాఖ చీఫ్ ఇంజినీర్ బి.రాంబాబులతో కలిసి జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు బుధవా రం పరిశీలించారు. భోజన వసతి ఏర్పాట్లు, తాగునీరు, పారిశుధ్యం తదితర అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని ఆదేశించారు. ఉదయం 10 గంటల నుంచి సాగునీటి సంఘాల అధ్యక్షుల రాక ప్రారంభం అవుతుందని, జిల్లాల వారీగా ఏర్పాటు చేసిన కౌంటర్ లలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం అవుతుందని నిమ్మల చెప్పా రు. ఈ కార్యక్రమంలో తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్ కుమార్, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాసరావు, ఏఎస్పీ ఏ.టి.విరవికుమార్, డీఎస్పీ టి.మురళీ కృష్ణ, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వెంకటరత్నం, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.పద్మావ తి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు.చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరుడి బ్రహ్మోత్సవాలకు పవన్

### ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ చైర్మన్



మంగళగిరి(చైతన్యరథం): ప్రముఖ శైవ క్షేత్రం శ్రీకాళహస్తిలో శివరాత్రి సందర్భంగా ఈ నెల 10వ తేదీ నుంచి 23వ తేదీ వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు హాజరుకావాలని కోరుతూ ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయిప్రసాద్ ఆహ్వానించారు. బుధవారం మంగళగిరి క్యాంపు కార్యాలయంలో పవన్‌కళ్యాణ్‌కు ఆహ్వాన పత్రికతో పాటు స్వామి వారి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ అర్చకులు పవన్‌కళ్యాణ్‌కు ఆశీర్వచనాలు అందించారు. ఆలయ ట్రస్ట్ బోర్డు సభ్యులు పగడాల మురళీ, ఆలయ అధికారులు ఉన్నారు.

# సూపర్‌కప్ ఫుట్‌బాల్ విజేత గోదావరి లెజెండ్స్

### 3-0 గోల్స్‌తో కోరమండల్ ఎఫ్‌సీపై విజయం

అనంతపురం(చైతన్యరథం): ఆర్‌డీటీ స్టేడియంలో బుధవారం జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్‌లో సిటాడెల్ గోదావరి లెజెండ్స్ ఎఫ్‌సీ ఏపీ సూపర్‌కప్ ఫుట్‌బాల్-2026ను సొంతం చేసుకుంది. అదనపు సమయం తర్వాత జరిగిన పెనాల్టీ షూటౌట్‌లో కోర మండల్ ఎఫ్‌సీపై 3-0 గోల్స్‌తో విజయం సాధించి టైటిల్‌ను కైవసం చేసుకుంది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన ఈ ఫైనల్ మ్యాచ్‌లో ఇరు జట్లు సమానంగా పోటీపడ్డాయి.

నిర్దేశిత సమ యంలోనూ, అదనపు సమయంలోనూ గోల్స్ నమోదు కాలేదు. దృఢమైన రక్షణాత్మక ఆటతో ఇరు జట్ల డిఫెండర్లు ప్రత్యర్థులకు స్పష్టమైన గోల్ అవకాశాలను ఇవ్వకుండా అడ్డుకున్నారు. దీంతో విజేతను నిర్ణయించేందుకు మ్యాచ్ పెనాల్టీ షూటౌట్‌కు చేరింది. పెనాల్టీ షూటౌట్‌లో సిటాడెల్ గోదావరి లెజెండ్స్ ఎఫ్‌సీ ఆటగాళ్లుఅప్రమత్తంగా ఆడి మూడు పెనాల్టీలను గోల్స్‌గా మార్చారు. రాజా దేబ్‌నాథ్, విగ్నేష్ వెల్ మురుగన్, రమేశోర్ మీతే గోల్స్ సాధించారు. గోల్‌కీపర్ సచిన్ ఝా రెండు కీలక పెనాల్టీలను అడ్డుకొని జట్టు విజయంలో హీరోగా నిలిచాడు. ఈ విజయం ద్వారా సిటాడెల్ గోదావరి లెజెండ్స్ ఎఫ్‌సీ ప్రతిష్ఠాత్మక ఏపీ సూపర్ కప్‌ను గెలుచుకోవడంతో పాటు రూ.10 లక్షల ప్రైజ్ మనీని కూడా అందుకుంది.

# త్వరలో ‘ఆంటోనీ లారా’ వేస్ట్ ఎనర్జీ ప్లాంట్

### స్వచ్ఛాంధ్ర చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

### కర్నూలు సమీపంలో బయోమైనింగ్ సైట్ సందర్శన

కర్నూలు: కర్నూలు నగరానికి సమీపంలో గార్గేయపురంలోని బయోమైనింగ్ సైట్‌ని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ బుధవారం సందర్శించారు. ఆ ప్రాంతం మొత్తాన్ని ఆయన పరిశీలించారు. ఇక్కడి పరిస్థితులను అధికారులు పట్టాభి రామ్‌కు వివరించారు. ఆంటోనీ లారా కంపెనీ(ఆంటోనీ వేస్ట్ హ్యాండ్లింగ్ సెల్ లిమిటెడ్ అనుబంధ సంస్థ) ఇక్కడ వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు వీలుగా, ఈ స్థలాన్ని ఖాళీ చేసి ఆ కంపెనీకి అప్పగించాలని అధికారులను ఆదేశించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చిలో ఇక్కడ 67,308 మెట్రిక్ టన్నుల వేస్ట్ కోసం టెండర్లు పిలిచామని, మొత్తం డిస్పోజల్ జరిగిందని చెప్పారు. అక్టోబరులో 1,08,000 టన్నుల వేస్ట్ కోసం టెండర్లు పిలవగా, 93,183.85 డిస్పోజల్ జరిగినట్లు తెలిపారు. త్వరలోనే ఇక్కడ ఆంటోనీ లారా కంపెనీ వేస్ట్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పా టు చేస్తుందని చెప్పారు. కర్నూలు నగర కమిషనర్ పి.విశ్వనాథ్, ఈఈ గురవప్ప, బయోమైనింగ్ కాంట్రాక్టర్ సౌరాష్ట్ర సంస్థ యజమాని రామిరెడ్డి, ఆంటోనీ లారా కంపెనీ ప్రతినిధి నారాయణ తదితరులు పట్టాభిరామ్ వెంట ఉన్నారు.




## బెంగళూరు ప్యాలెస్ నుంచి

# జంగిల్‌రాజ్ బయటికి వచ్చాడు

- ఆటవిక పాలనకు కేరాఫ్ జగన్‌రెడ్డే
- అరాచక శక్తులకు ఆయన అండ కొత్తేమీ కాదు
- వైసీపీ పాలనలో మీ అరాచకాలకు జవాబు చెప్పాలి
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య
- మీది 11 సైకో టీమ్: సీడాప్ చైర్మన్ దీపక్‌రెడ్డి
- కల్తీ నెయ్యిపై చర్చకు సిద్ధమా: అశోక్‌బాబు





మంగళగిరి(చైతన్యరథం): గత ఐదేళ్ల తన అరాచక పాలనలో ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసిన జగన్మోహన్‌రెడ్డి ఈరోజు ప్రజా స్వామ్యం గురించి మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ధ్వజమెత్తారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గుంటూరులో అంబటి కుటుంబానికి పరామర్శకు వెళ్లి జగన్ చేసిన వ్యాఖ్యలను ఆయన తప్పుబట్టారు. రాష్ట్రంలో జంగిల్ రాజ్ (ఆటవిక పాలన) నడుస్తోందని జగన్ అనడం హాస్యాస్పదం. అసలు రాష్ట్రంలో అరాచక పాలనకు బీజం వేసింది, ఐదేళ్ల పాటు ఫ్యాక్షన్ రాజకీయాలను నడిపింది జగన్‌రెడ్డే. ఆయన పరిపాలనలోనే విపక్ష నేతలపై దాడులు, అక్రమ కేసులు పరాకాష్టకు చేరాయని గుర్తు చేశారు. సభ్యత, సంస్కారం లేని పదజాలంతో ఇతరులను దూషించే అంబటి రాంబాబు వంటి వ్యక్తిని "సౌమ్యుడు, మంచివాడు" అని జగన్ సర్టిఫికెట్ ఇవ్వడం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాం.. అరాచక శక్తులకు జగన్ అండగా నిలవడం కొత్తేమీ కాదని పేర్కొన్నారు. గతంలో పల్నాడు జిల్లా ఆత్మకూరు బాధితులను పరామర్శించడానికి వెళ్తున్న చంద్రబాబును తన ఇంటి గేటుకు తాళ్లు కట్టి మరీ అడ్డుకున్న వ్యక్తి జగన్. విశాఖ, తిరుపతి విమానాశ్రయాల్లో చంద్రబాబును అడుగు బయ ట పెట్టనివ్వకుండా గంటల తరబడి నేల మీద కూర్చోబెట్టిన చరిత్ర జగన్‌ది. కానీ ఈరోజు కూటమి ప్రభుత్వం జగన్‌ను 26 కిలోమీటర్ల దూరాన్ని 5 గంటల పాటు ఊరేగింపుగా వెళ్లనిచ్చిం దంటే ఇక్కడ ప్రజాస్వామ్యం ఎంత బలంగా ఉందో అర్థం చేసుకోవాలని సూచించారు.

### ఈ అరాచకాలు జంగిల్‌రాజ్ పాలన కాదా?

మాచర్లలో నామినేషన్లు వేయడానికి వెళ్లిన బోండా ఉమా, బుద్దా వెంకన్నలపై ఇనుప పైపులతో దాడి చేసి చంపే ప్రయత్నం చేసింది మీ పార్టీ వారు కాదా? అచ్చెన్నాయుడుకు ఆపరేషన్ జరిగిన మరుసటి రోజే గోడ దూకి అక్రమంగా అరెస్ట్ చేసి 14 గంటల పాటు డొక్కు జీపులో తిప్పింది అరాచకం కాదా? వైసీపీ హయాంలో కొల్లు రవీంద్రపై దొంగ కేసులు పెట్టి 53 రోజుల పాటు జైల్లో ఉంచారని గుర్తు చేశారు. పేర్ని నాని కుమారుడు కావాలని చేసిన కుట్రలో భాగంగానే ఈ అక్రమ అరెస్ట్ జరిగిందని, ఇది జంగిల్ రాజ్ కాదా అని జగన్‌ను ప్రశ్నించారు. సంగం డెయిరీ విషయంలో ధూళిపాళ్ల నరేంద్రను కావాలనే టార్గెట్ చేసి అక్రమంగా అరెస్ట్ చేశారని మండిపడ్డారు. ఒక గౌరవప్రదమైన రాజకీయ నాయకుడిని వేధించడమే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం వ్యవహరించిందని ధ్వజమెత్తారు. దేవినేని ఉమపై కూడా తప్పుడు కేసులు పెట్టి వేధించారని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై పోరాడే నాయకులను గొంతు నొక్కడానికి పోలీసు వ్యవస్థను జగన్ ఎలా వాడుకున్నారో ఈ అరెస్టులే సాక్ష్యమని వివరించారు. పట్టాభి ఇంటిపై దాడి చేసి ఆయన భార్యాపిల్లలను భయభ్రాంతులకు గురిచేసింది ఏ రకమైన పాలన? అని ప్రశ్నించారు.

### వారికి పరామర్శ.. అరాచకానికి పరాకాష్ట

బొత్స సత్యనారాయణ ఫోన్ చేస్తే ఐజీ ఎత్తలేదని జగన్ విమర్శిస్తున్నారు. గత ఐదేళ్లలో డీజీపీ అపాయింట్‌మెంట్ కోసం మేము 18 సార్లు ప్రయత్నిస్తే ఒక్కసారి కూడా అవకాశం ఇవ్వలేదు..అప్పటి డీజీపీలు కనీసం ముఖం కూడా చూపించలేదని గుర్తు చేశారు. జోగి రమేష్ చాలా మంచివాడని జగన్ సర్టిఫికెట్ ఇవ్వడంపై రామయ్య విస్మయం వ్యక్తం చేశారు. చంద్రబాబు ఇంటిపైనే భౌతిక దాడికి తెగబడిన చరిత్ర జోగి రమేష్‌ది.. అటువంటి వ్యక్తికి జగన్ మద్దతు తెలపడం అరాచకానికి పరాకాష్ట కాదా? వినుకొండలో బొల్లా బ్రహ్మనాయుడు వ్యవహారశైలి ఎలా ఉంటుందో అందరికీ తెలుసు. విలేకరుల ముందే ఆయన వాడే భాష, ప్రవర్తన అత్యంత అభ్యంతరకరంగా ఉంటాయి. అటువంటి వ్యక్తిని జగన్ వెనకేసుకురావడం సిగ్గుచేటు. భూమన కరుణాకర్ రెడ్డి రాజకీయ ప్రస్థానం ముగిసిపోయిందని జగన్ అనుకుంటున్నా రేమో..కానీ "ముందున్నది ముసళ్ల పండగ" అని హెచ్చరించారు. తిరుపతిలో ఆయన చేసిన అక్రమాలు, అరాచకాలపై చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. కాకాని గోవర్ధన్ రెడ్డి వంటి నేతలకు జగన్ క్లీన్‌చిట్ ఇస్తున్న తీరును తప్పుబట్టారు. తప్పుడు వ్యక్తులకు మద్దతు తెలుపుతూ అరాచక శక్తులను కాపా డుకోవడానికి జగన్ ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా జగన్ తన జంగిల్‌రాజ్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, రాష్ట్రం లో రాజ్యాంగబద్ధమైన పాలన సాగుతోందని స్పష్టం చేశారు.

### జంగిల్‌రాజ్ పాలనకు కేరాఫ్ జగన్‌రెడ్డి

సీడాప్ చైర్మన్ దీపక్‌రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి గుంటూరు పర్యటనలో చాలా అమాయకంగా 'జంగిల్ రాజ్' అని మాట్లాడుతుంటే ఆశ్చర్యంగా ఉందని విమర్శించారు. "వంద ఎలుకలు తిన్న పిల్లి కాశీకి వెళ్లినట్లు" కాకుండా జగన్ తీరు చూస్తుంటే ఆ పిల్లి ఇప్పుడు జెరూసలేం యాత్రకు వెళ్తున్నట్లు ఉంద ని ఎద్దేవా చేశారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అరాచకానికి నిలయంగా మార్చింది జగన్ కాదా అని ప్రశ్నించారు. చంద్రబాబు నివాసంపై జోగి రమేష్ దాడి చేయడం, టీడీపీ కేంద్ర కార్యాల యంపై దాడిని సమర్థించడం జంగిల్ రాజ్ కాదా అని సూటిగా నిలదీశారు. గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలను ఏకరువు పెట్టారు. గన్నవరం పార్టీ ఆఫీసు తగులబెట్టడం, పట్టాభి నివాసం పై దాడులు చేసి ఆడబిడ్డలను భయభ్రాంతులకు గురిచేయడం రాక్షసత్వమని మండిపడ్డారు. జేసీ ప్రభాకర్‌రెడ్డి, అస్మిత్‌రెడ్డిని అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో కోవిడ్ అంటించి చంపే ప్రయత్నం చేశారని ధ్వజమెత్తారు. పల్లా శ్రీనివాస్, అయ్యన్నపాత్రుడు ఆస్తుల కూల్చివేత, పర్యటనకు వెళుతున్న చంద్రబాబు కాన్వాయ్‌పై రాళ్లు వేయడం, కుప్పం సరిహద్దుల్లోనే ఆయన్ని అడ్డుకోవడం అరాచక పాలనకు పరాకాష్ట అని గుర్తు చేశారు. యువగళం పాదయాత్రలో లోకేష్‌ను అడుగడుగునా అడ్డుకుని, కనీసం స్టూల్ మీద నిలబడి మాట్లాడనివ్వకుండా లాక్కోవడం ఏ తరహా రాజ్యాంగమని ప్రశ్నించారు. ఎంపీ రఘురామకృష్ణం రాజును అరెస్ట్ చేసి థర్డ్ డిగ్రీ ప్రయోగించారు.. ఐదేళ్ల పాటు ఆయన్ని సొంత నియోజకవర్గానికి రాకుండా అడ్డుకున్నారు.. అరెస్ట్ చేసిన వారిని లాయర్లకు కూడా తెలియకుండా స్టేషన్ల చుట్టూ తిప్పి రాక్షస ఆనందం పొందారు.. అందుకే ప్రజలు 11 సీట్లకు పరిమితం చేశారని హితవుపలికారు.

### మీది 11 సైకో టీమ్.. అసెంబ్లీకి వచ్చే ధైర్యం ఉందా?

చిలకలూరిపేట నుంచి ఎవరో చిలక పలుకులు పలుకుతున్నారు.. గుడికి వెళ్తే పోలీసులు కేసులు పెడుతున్నారంటూ ఆమె అమా యకంగా మాట్లాడటం ఆశ్చర్యంగా ఉంది. "గుడికి వెళ్తే పోలీసులు కేసులు పెట్టడం ఎక్కడైనా ఉంటుందా? మీరు చేసిన పనులేంటో ప్రజలకు తెలుసు" అని ఆమె తీరును తప్పుబట్టారు. గతంలో సైబరాబాద్‌లో చంద్రబాబు నాటిన మొక్కగా ఆమెకు గుర్తింపు ఉండేదని, కానీ ఈరోజు ఆమె వైసీపీలో చేరి "గంజాయి వనంలో ఒక కలుపు మొక్కగా" మిగిలిపోయారని ప్రజలు మాట్లాడుకుంటున్నారని ఘాటుగా విమర్శించారు. వైసీపీ నేతలు మళ్లీ అధికారంలోకి వస్తే 'రప్ప రప్ప' చేస్తామనడంపై స్పందిస్తూ.. "మేము అధికారంలో ఉన్నాం, తలుచుకుంటే గంటలో మీకు సమాధానం చెప్పగలం, కానీ మా ముఖ్యమంత్రికి సంస్కారం అడ్డం వస్తోందని పేర్కొన్నారు. పార్టీ కేడర్ చేజారిపోకుండా ఉండేందుకే జగన్ ఇలాంటి కుట్ర రాజకీయాలు చేస్తున్నారని, ప్రజలు వీటిని గమనించాలని కోరారు. అలాగే రెడ్‌బుక్ రాజ్యాంగం అనేది లేదని, ఉంటే ముందుగా కొడాలి నాని అరెస్ట్ అయ్యే వారని స్పష్టం చేశారు. వైసీపీ నేతలు అసెంబ్లీకి రావడానికి భయపడుతున్నారు.. అసెంబ్లీలో మైక్ ఇవ్వరనే సాకు వెతుక్కుంటున్నారు..కనీసం స్పోర్ట్స్ మీట్‌కు కూడా ఎందుకు రాలేదని ప్రశ్నించారు. "11 మంది సభ్యులు మీకు ఒక క్రికెట్ టీమ్ లాంటి వారు, అందుకే మీకు 'నెంబర్ 11 సైకో టీమ్' అని పేరు పెట్టాం" అని ఎద్దేవాచేశారు. 11వ తేదీన 11 గంటలకు అసెంబ్లీకి వచ్చి కనీసం 11 నిమిషాల పాటు 11 ప్రశ్నలు అడిగే ధైర్యం ఉందా అని జగన్‌కు సవాల్ విసిరారు.


## కల్తీని దాచలేరు: అశోక్‌బాబు



అనంతరం మాజీ ఎమ్మెల్సీ టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పరుచూరి అశోక్‌బాబు మాట్లాడుతూ తిరుపతి లడ్డులో నెయ్యి కల్తీ అయిందనేది పచ్చి నిజమని స్పష్టం చేశారు. వైసీపీ నేతలు టెక్నికాలిటీస్ పేరుతో దీన్ని కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఒక వ్యక్తిని హత్య చేసినప్పుడు అతను కేవలం 'మరణించాడు' అని చెప్పి వదిలేయలేమని.. ఇక్కడ కూడా కల్తీ జరిగిందనే వాస్తవాన్ని దాచలేరని అన్నారు. ఎన్డీడీబీ రిపోర్టులో జంతు కొవ్వు కలిసిందని తేలిన తర్వాత ముందుగా సుబ్రహ్మణ్యస్వామి, ఆ తర్వాత వైవీ సుబ్బారెడ్డి, హిందూ పరిషత్ వారు కోర్టులో పిటిషన్లు వేశారని గుర్తు చేశారు. వైసీపీ నేతలు తమ అవినీతి బయటపడుతుందనే ఆందోళనతోనే వారు కోర్టులను ఆశ్రయించారని ఆరోపించారు. 16.07.2024న ఎన్డీడీబీ ఇచ్చిన రిపోర్టులో బీఫ్ ఫ్యాట్ (ఆవు/ఎద్దు కొవ్వు) ఉన్నట్లు స్పష్టంగా ఉందని గుర్తుచేశారు. ఆ రిపోర్టు వచ్చే సమయానికి ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లు లేవని, పంపిన నమూ నాలను పరీక్షించి వారే వాస్తవాలే చెప్పారని వివరించారు. రిపోర్టులో పేర్కొన్న 'లార్డ్ (ఘృతం) అంటే ఇంగ్లీష్ డిక్షనరీ ప్రకారం పంది కొవ్వు అని, దాని పరిమాణం కూడా ఎక్కువగా ఉందని తెలిపారు. ఏదో ఒక ఆవుకి జబ్బు వస్తే రిపోర్ట్ ఇలా రాదని, కొన్ని కోట్ల లీటర్ల పాలను సేకరించి తీసిన నెయ్యి కాబట్టి ఇది ముమ్మాటికీ భారీస్థాయిలో జరిగిన కల్తీనే అని తేల్చి చెప్పారు. వైసీపీ హయాంలో లడ్డు నాణ్యత తగ్గిందని లక్షలాది మంది భక్తులు ఫిర్యాదు చేశారు..ఇప్పుడు నాణ్యత పెరిగిందని అందరూ సంతృప్తిగా ఉన్నారు. కళ్లు లేని అబ్బాయి కథలాగా...ప్రపంచమంతా ఎండగా ఉందంటే వైసీపీ నేతలు మాత్రం రాత్రి అని వాదిస్తున్నారని ఎద్దేవా చేశారు. లిక్కర్ విషయంలో కూడా గతంలో ల్యాబ్ రిపోర్టులు వస్తే వైసీపీ సమాధానం చెప్పలేదని, వారి హయాంలో అవినీతి, కల్తీ పరాకాష్టకు చేరా యని మండిపడ్డారు. దేవుడి ప్రసాదం విషయంలో జరిగిన ఈ అపచారాన్ని ప్రజలు ఎవరూ నమ్మే స్థితిలో లేరని హితవుపలికారు. సిట్ రిపోర్టులో తమకు క్లీన్‌చిట్ వచ్చిందని వైసీపీ నేతలు సంకలు కొట్టుకోవడం ఆపాలని, చట్టం తన పని తాను చేసుకుపోతుందని హెచ్చరించారు. ఈ కల్తీ వ్యవహారంపై ఏ రోజైనా, ఎక్కడైనా బహిరంగ చర్చకు తాము సిద్ధమని వైసీపీ నేతలకు, ముఖ్యంగా జగన్ రెడ్డికి సవాల్ విసిరారు. టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్‌ను కూడా వెంట పెట్టుకుని రావాలని, రిపోర్టులతో సహా నిరూపిస్తామని స్పష్టం చేశారు. జగన్ రిపోర్టులు చదవకుండా ఆవుకి జబ్బు వచ్చిందనే తరహాలో మాట్లాడటం ఆయన అపరిపక్వతకు నిదర్శనమని మండిపడ్డారు.

# బూతు నేతలను దండించకుండా పరామర్శలా?

అమరావతి (చైతన్యరథం): జగన్మోహన్‌రెడ్డి గుంటూరు రోడ్లపై ట్రాఫిక్ ఉల్లంఘిస్తూ జంగిల్‌రాజ్ మాదిరి ప్రవర్తిస్తూ ప్రజలను ఇబ్బం దులకు గురిచేశాడని వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మండిపడ్డారు. తాడేపల్లి నుంచి గుంటూరుకు 34 కిలోమీటర్లు.. 30 నిమిషాల్లో వెళ్లవచ్చు.. కానీ జగన్ మాత్రం 9 గంటలు ప్రయాణించాడు. మునిగిపోతున్న వైసీపీని కాపాడుకోవడానికి జగన్ విఫల ప్రయత్నం చేస్తున్నాడు. తిరుగు ప్రయాణం మాత్రం 30 నిమిషాల్లోనే చేశాడు. ప్రజాబలం లేని జగన్ పరామర్శ యాత్రను టీవీ సీరియల్ మాదిరి సాగదీశాడు. అసభ్యంగా బూతులు మాట్లాడిన వారికి మద్దతుగా రాష్ట్ర బంద్ చేస్తామంటున్న జగన్‌రెడ్డిని, ఆ పార్టీని ప్రజలు బంద్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. వైసీపీ నాయకులను రెచ్చగొట్టే విధంగా జగన్ ఇవాళ గుంటూరులో నానాయాగి సృష్టించాడు. దాడులు, అల్లర్లు, విధ్వంసాలను తెలుగుదేశం పార్టీ ఎన్నడూ ప్రోత్సహించదు. మరీ ముఖ్యంగా అభివృద్ధికి బ్రాండ్‌గా నిలుస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు అస్సలు ప్రోత్సహించరు. రెండురోజుల క్రితం అంబటి చేసిన మురికి వ్యాఖ్యలపై క్షమాపణ చెప్పాలని మా పార్టీ నాయకులు వాళ్ల ఇంటికి వెళ్లి డిమాండ్ చేస్తే



- జగన్ పర్యటనలు డ్రామాలు మాత్రమే
- వెళ్లేటప్పుడు 9 గంటలు.. వచ్చేందుకు 30 నిమిషాలేనా?
- ప్రజాబలం లేని యాత్రలతో మభ్యపెట్టలేరు
- జంగిల్ రాజ్ పాలన చూసే 11 సీట్లకు దించారు
- ప్రజా సమస్యలపై దమ్ముంటే అసెంబ్లీ చర్చకు రావాలి
- ఆయనను, వైసీపీ పార్టీని ప్రజలు బంద్ చేస్తారు
- వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

దానిని దాడిగా వైసీపీ క్రియేట్ చేసింది. ఆ ఘటనను చంద్రబాబు సైతం తీవ్రంగా ఖండించారు. ఇక్కడ హింసా రాజకీయాలకు, కక్ష సాధింపులకు తావులేదు. ఈ ఘటనలో మా పార్టీకి చెందిన వారిపైనే 31 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. జగన్‌రెడ్డి మాత్రం ఇవాళ తన మంది మాలబల్యంతో గుంటూరు రోడ్లపై ట్రాఫిక్ ఉల్లంఘిస్తూ జంగిల్ రాజ్ మాదిరి ప్రవర్తించాడు. వైసీపీ నాయకులను రెచ్చగొట్టే విధంగా ఆయన ప్రయాణం సాగించారు. బెంగళూరు ప్యాలెస్‌కు పరిమితమైన జంగిల్ రాజ్... నేడు గుంటూరుకు వచ్చి ప్రజలను భయభ్రాంతులకు గురి చేశాడు.

అడుగడుగునా ట్రాఫిక్ ఉల్లంఘిస్తూ.. సాక్షి మీడియాకు ఫోజులు ఇస్తూ.. బూతుల నేత ఇంటికి పరామర్శకు బయల్దేరాడు. మాజీ సీఎంగా పని చేసిన జగన్మోహన్ రెడ్డి.. బూతుల నేతలకు చీవాట్లు పెట్టాల్సింది పోయి.. వారికి సంఘీభావం తెలుపుతున్నాడు. గతంలో గంజాయి, కల్తీ మద్యం కేసుల్లో అరెస్టైన వారిని పరామర్శించిన జగన్.. నేడు బూతుల నేతలకు సంఘీభావం తెలుపుతున్నాడు. 2019-24 మధ్య కాలంలో జగన్.. ఆయన చేసిన జంగిల్ పాలన మరిచిపోయినట్లు ఉంది. మా పార్టీ నాయకులైన పట్టాభిరామ్‌పై దాడి, మా దేవాలయం పార్టీ ఆఫీసుపై దాడి, చంద్రబాబు నాయుడు గారి ఇంటిపై దాడి ఇలా చెప్పుకుపోతే పదుల సంఖ్యలో మా పార్టీ ముఖ్య నాయకులపై, వందల సంఖ్యలో మా కార్యకర్తలపై దాడులు చేశారు. జంగిల్‌రాజ్ పాలనను చూసి ప్రపంచ కంపెనీల నుండి రోడ్డు పక్కన కొట్టుల సైతం రాష్ట్రం నుంచి పారిపోయాయి. జగన్ పాలన చూసి తట్టుకోలేక రాష్ట్ర ప్రజలు ఆయన్ను 151 సీట్లు నుంచి 11 సీట్లకు దించారు. మరలా కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు గారు విజన్ చూసి మరల క్యూ కడుతుంటే.. రాష్ట్రంలో అల్లర్లు చేసి రాజకీయ అనిశ్చితి సృష్టించాలని చూస్తున్నారు. జగన్ మంచి బుద్ధి తెచ్చుకుని రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలి. అంతేగానీ వాళ్ల నాయకులను రెచ్చగొట్టి అల్లర్లు సృష్టించడం మానుకోవాలని హితవుపలికారు. జగన్ ప్రజా సమస్యలపై మాట్లాడాలంటే ఆయన తన 11 మంది ఎమ్మెల్యేలతో ఈనెల 11 నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాలకు రావాలని కోరారు.

# లండన్, దోహాలో మంత్రి నారాయణ బృందం

- అమరావతిలో ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ
- టూరిజం ప్రాజెక్టుల నిర్మాణం కోసం పర్యటన
- క్వీన్ ఎలిజబెత్ ఒలింపిక్ పార్క్ సందర్శన
- రివర్ ఫ్రంట్ ప్రాజెక్టులపైనా అధ్యయనం
- దోహా స్పోర్ట్స్ సిటీ తరహాలో అమరావతిలో
- స్పోర్ట్స్ సిటీలో పలు ప్రాజెక్టుల నిర్మాణం
- థేమ్స్ నది రివర్ ఫ్రంట్ తరహాలో
- కృష్ణా రివర్ ఫ్రంట్ అభివృద్ధికి ప్రణాళికలు

లండన్: అమరావతిలో నిర్మించే పలు ప్రాజెక్టుల అధ్యయ నానికి పురపాలక మంత్రి పొంగూరు నారాయణ బృందం విదేశీ పర్యటనకు వెళ్లింది. ప్రజా రాజధాని అమరావతిని ప్రపంచంలో టాప్ 5 రాజధానులలో ఒకటిగా నిర్మిస్తామని ముఖ్యమంత్రి చంద్ర బాబు చెబుతున్నారు..దానికి తగినట్లుగానే మాస్టర్ ప్లాన్ రూపకల్ప నతో పాటు కీలక ప్రాజెక్టుల నిర్మాణం కోసం అనేక దేశాల్లో అధ్యయనం చేస్తున్నారు. దీనికోసం మంత్రి నారాయణతో పాటు అధికారులు పలు దేశాల్లో ప్రపంచ ప్రఖ్యాత ప్రాజెక్టులను, ప్రాంతాలను పరిశీలించి బెస్ట్ మోడల్స్‌ను పరిగణనలోకి తీసుకుంటున్నారు. తాజాగా అమరావతిలో నిర్మించే ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ, టూరిజం ప్రాజెక్టుల అధ్యయనానికి యూకేలోని లండన్, ఖతార్ రాజధాని దోహాలో పర్యటించారు. ఈ పర్యటనలో మంత్రి నారాయణ వెంట మున్సిపల్



శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్, అమరావతి గ్రోత్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఎండీ శ్రీనివాస్ కూడా ఉన్నారు. రెండురోజుల పాటు లండన్‌లో పర్యటించిన మంత్రి నారాయణ బృందం సిటీ ఆఫ్ లండన్ కార్పొరేషన్ అధికారులతో సమావేశమై లండన్ అభివృద్ధి ప్రణాళి కలు, టూరిజం ప్రాజెక్టులపై చర్చించారు. థేమ్స్ నది ఒడ్డున అత్యంత సుందరంగా తీర్చిదిద్దిన రివర్ ఫ్రంట్‌ను పరిశీలించా రు. కృష్ణా నదీ తీరాన రివర్ ఫ్రంట్ అభివృద్ధికి థేమ్స్ రివర్ ఫ్రంట్‌ను పరిగణనలోకి తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. లండన్‌లోని బాటర్సీ పవర్ స్టేషన్‌ను సందర్శించారు. ఆ తర్వాత ప్రపంచం లోనే ఎత్తైన కాంతిలివర్డ్ అబ్జర్వేషన్ వీల్ అయిన లండన్ ఐను అధ్యయనం చేశారు. ఇప్పటికే అమరావతిలో లండన్ ఐ తరహాలో ఒక భారీ వీల్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.

### క్వీన్ ఎలిజబెత్ పార్క్ సందర్శన

ఇక రెండో రోజు లండన్ స్ట్రాట్ ఫోర్డ్‌లోని క్వీన్ ఎలిజబెత్ ఒలింపిక్ పార్క్‌ను మంత్రి నారాయణ బృందం పరిశీలించింది. 2012లో ఒలింపిక్ గేమ్స్ కోసం నిర్మించిన ఈ స్పోర్ట్స్ పార్క్‌లోని పలు క్రీడా పార్కులు(ప్లే జోన్స్)ను పరిశీలించి వాటి నిర్మాణం గురించి అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రసిద్ధ లండన్ స్టేడియం, లండన్ ఆక్వాటిక్స్ సెంటర్, హైడ్ పార్క్, లీ వ్యాలీ వేలోపార్క్‌ల నిర్మాణాలను సందర్శించి వాటిని అధ్యయనం చేశారు. రెండు రోజుల పర్యటన తర్వాత లండన్ నుంచి నేరుగా ఖతార్ రాజధాని దోహాకు చేరుకున్న మంత్రి నారాయణ బృందం అక్కడి స్పోర్ట్స్ ప్రాజెక్టులను సందర్శించింది. ఆస్పైర్ జోన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌గా పిలిచే దోహా స్పోర్ట్స్ సిటీని మంత్రి బృందం సంద ర్శించింది. స్పోర్ట్స్ సిటీలోని ఖలీఫా ఇంటర్నేషనల్ స్టేడియం, ఆస్పిటర్ స్పోర్ట్స్ హాస్పిటల్, ఆస్పైర్ అకాడమీలను పరిశీలించి వాటి ప్రత్యేకతలను అడిగి తెలుసుకున్నారు. అంతర్జాతీయ క్రీడల కు గమ్య స్థానంగా దోహా స్పోర్ట్స్ సిటీ పేరుగాంచింది..250 హెక్టార్లలో భారీ విస్తీర్ణంలో ఉన్న స్పోర్ట్స్ సిటీలో 2006లో ఆసియన్ గేమ్స్ నిర్వహించారు. అలాగే 2022 ఫిఫా వరల్డ్ కప్ నిర్వహించిన లుసైల్ స్టేడియంను సందర్శించి అంతర్జాతీయ క్రీడలను ఏ విధంగా నిర్వహించారని అడిగి తెలుసుకున్నారు. అమరావతిలో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ నిర్మాణానికి అవసరమైన ప్రణాళికల గురించి దోహా అధికారులతో చర్చించారు. త్వరలోనే అమరావతిలో అంతర్జాతీయ స్పోర్ట్స్ సిటీ నిర్మించేందుకు మాస్టర్ ప్లాన్ కూడా సిద్ధం చేస్తుంది. లండన్, దోహాల పర్యటన తర్వాత అక్కడ అభివృద్ధి చేసిన కొన్ని ప్రాజెక్టులను అమరావతిలో కూడా అమలు చేసేలా ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. మూడు రోజుల పర్యటన ముగించుకుని భారత కాలమానం ప్రకారం గురువారం ఉదయం విజయవాడ చేరుకోనున్నారు.

# మంత్రి కొండపల్లికి అంతర్జాతీయ పురస్కారం

అమరావతి(చైతన్యరథం): సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, సెర్ప్, ఎన్ఆర్ఐ సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు ప్రతిష్టాత్మక అంతర్జాతీయ పురస్కారం వరించింది. వాషింగ్టన్ డీసీ కేంద్రంగా పనిచేస్తున్న ప్రముఖ వ్యాపార ప్రతిపాదన సంస్థ యూఎస్-ఇండియా ఎస్ఎంఈ కౌన్సిల్ మంత్రి విశేష సేవలను గుర్తిస్తూ ఈ గౌరవాన్ని ప్రకటించింది. యూఎస్-ఇండియా ఎస్ఎంఈ కౌన్సిల్ వాషింగ్టన్ డీసీలో ప్రధాన కార్యాలయం కలిగిన ఒక లాభాపేక్షలేని సంస్థ. ప్రపంచవ్యాప్తంగా ఉన్న చిన్న, మధ్యతరహా పరిశ్రమల (SMEs) అభివృద్ధి కోసం ఈ కౌన్సిల్ కృషి చేస్తోంది. యూఎస్-ఇండియా ఎస్ఎంఈ కౌన్సిల్ సీఈఓ, ప్రెసిడెంట్ ఎలీషా బి.పులివరి అమెరికా అధ్యక్షుని పేరుతో ఇచ్చే "ది ప్రెసిడెంట్స్ వాలంటీర్ సర్వీస్ అవార్డును మంత్రికి అందజేశారు. రాష్ట్రంలో చిన్న తరహా పరిశ్రమల బలోపేతం, మహిళా నేతృత్వంలోని పరిశ్రమలకు ప్రోత్సాహం, సెర్ప్ ద్వారా గ్రామీణ స్థాయిలో ఉపాధి అవకాశాల పెంపు, స్థానిక పరిశ్రమలను అంతర్జాతీయ మార్కెట్‌తో అనుసంధానం చేయడం కోసం చేసిన కృషిని గుర్తించి ఈ అవార్డును ప్రదానం చేశారు.

### ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం

రాష్ట్రంలో చిన్న, మధ్యతరహా పరిశ్రమల ప్రోత్సాహం కోసం యూఎస్-ఇండియా ఎస్ఎంఈ కౌన్సిల్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మధ్య ఒక అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా అమెరికాలోని పెట్టుబడులను, సాంకేతికతను ఆంధ్రప్రదేశ్‌కు తీసుకుంావడానికి, ఎన్ఆర్ఐల భాగస్వామ్యాన్ని పెంచడానికి మార్గం సుగమం కానుంది. ఈ కార్యక్రమంలో యూఎస్-ఇండియా ఎస్ఎంఈ కౌన్సిల్ సిఈఓ/ప్రెసిడెంట్ ఎలీషా బి.పులివర్తి, వైస్ చైర్మన్ కె.శ్రీహరి, ఏపీ ఎంఎస్ఎమ్ఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సీఈఓ విశ్వ మనోహరన్, ప్రధాన సాంకేతిక సలహాదారు ఎమ్.శ్రీనివాస శంకరప్రసాద్ పాల్గొన్నారు.



చైతన్యరథం

# పేదల ఆరోగ్యానికి భరోసా సీఎం సహాయనిధి

**- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**

**- 29 మంది లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ**

రామచంద్రపురం(చైతన్యరథం): పేదల కష్టకాలంలో భరోసాగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఆదుకుంటుందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని మంత్రి స్పష్టం చేశారు. బుధవారం మంత్రి సుభాష్ క్యాంపు కార్యాలయంలో 29 మంది లబ్ధిదారులకు రూ.20,68,996 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిది ద్వారా మంజూరైన ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను మంత్రి సుభాష్, జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, పట్టణ టీడీపీ అధ్యక్షులు ఉండవల్లి శివ, కాజులూరు మండల అధ్యక్షులు చవ్వాకుల నారాయణమూర్తి (డాక్టర్ బాబు) కె.గంగవరం మండల అధ్యక్షుడు మేడిశెట్టి రవికుమార్, రామచంద్రపురం రూరల్ మండలం అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, గరికపాటి సూర్యనారాయణ,



క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు, వనుం వీరబ్రహ్మాం తదితరుల సమక్షంలో అర్హులైన లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ప్రజల కష్టాలను అర్థం చేసుకుని తక్షణ సాయం అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అత్యవసర వైద్య ఖర్చుల సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి పేదల జీవితాలకు ఆర్థిక ఊరటగా నిలుస్తోందని పేర్కొన్నారు.

# రెవెన్యూ సమస్యలు పెండింగ్‌లో ఉంచొద్దు

**తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి: మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

రాయచోటి(చైతన్యరథం): సంబేపల్లి మండలంలో రెవెన్యూ సమస్యలు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని రవాణా, యువజన, క్రీడల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సంబేపల్లి మండలం పర్యటన సందర్భంగా తిరుమల రాయుని గుట్టలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తహసీల్దార్, వీఆర్వోలకు సూచించారు. ప్రభుత్వం రెవెన్యూ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని ప్రజలు రెవెన్యూ సమస్యలపై కార్యాలయాలు చుట్టూ తిరగకుండా ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. సంబేపల్లి మండలం లో రెవిన్యూ సమస్యలు ఉన్నట్లు నా దృష్టికి రాకుండా మండల స్థాయిలోనే భూ సమస్యలు పరిష్కరించాలని సూచించారు.



## సంతృప్తి స్థాయి పెంపే లక్ష్యంగా పనిచేయాలి

**- స్వర్ణ గ్రామ, వార్డు సిబ్బంది పదోన్నతులకు చర్యలు**

**- పర్యవేక్షణకు జిల్లా, మండల స్థాయిలో అధికారులు**

**- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి**



అమరావతి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయ సాధనకు అనుగుణంగా స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల సిబ్బంది పనిచేయాలని రాష్ట్ర స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు. బుధవారం వెలగపూడి సచివాలయంలో స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు అధికారులతో మంత్రి డిఎస్ బీవీ స్వామి సమీక్ష నిర్వహించారు. ఉద్యోగుల రేషనలైజేషన్, పదోన్నతులు, మూడంచెల వ్యవస్థ తదితర అంశాలపై మంత్రి సమీక్షించారు. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాలపై పర్యవేక్షణకు ప్రతి జిల్లాకొక అధికారి, ప్రతి మండలానికొక అధికారి చొప్పున డిప్యూటేషన్‌పై నియామకంపైనా అధికారులతో చర్చించారు. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు ఉద్యోగులందరికీ ఇబ్బందులు లేకుండా పదోన్నతులు కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల్లో పని చేయని కంప్యూటర్లు, ఎలక్ట్రానిక్ పరికరాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఆధార్ క్యాంపులో ఏర్పాటు చేయాలన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆశయాలకనుగుణంగా స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు సిబ్బంది పనిచేయాలని, సిబ్బంది పనితీరుపై ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరిస్తున్నామని, ప్రజల్లో సంతృప్తి పెంపే లక్ష్యంగా మెరుగైన సేవలందించాలనిమంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# మాజీ మంత్రి పెద్దిరెడ్డి బంధువుల అక్రమాలు

- **వారసత్వ భూమిపై వైసీపీ నేతల దౌర్జన్యం**
- **నకిలీ డాక్యుమెంట్లతో భూమి కబ్జా**
- **ప్రజావినతుల్లో బాధితుల ఫిర్యాదు**
- **అర్జీలు స్వీకరించిన మంత్రి అనగాని, ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ ఎస్.రాజశేఖర్**

మంగళగిరి (చైతన్యరథం): టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వ హించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి బంధువుల అక్రమాలపై ఫిర్యాదు చేశారు. రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఏపీఈడబ్ల్యూఐడీసీ చైర్మన్ ఎస్.రా జశేఖర్ అర్జీలు స్వీకరించారు. చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం రెడ్డివారిపల్లి గ్రామానికి చెందిన చెందిన ముల్లింగి వెంకటరమణ సమస్యను వివరిస్తూ తమ గ్రామం పరిధిలోని సర్వే నెం.80/1ఏలో మూడు ఎకరాల విస్తీర్ణం కల భూమి ల్యాండ్ సీలింగ్ కేటగిరీకి చెందిన భూమి ఉంది. ల్యాండ్ సీలింగ్ చట్టం అమలులోకి వచ్చిన సమయంలో ఈ భూమిని భూస్వాముల నుంచి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని దళితులకు పంపిణీ చేయాల్సిన భూమిగా గుర్తించింది. అయితే ఆ సమయం లో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి బంధువులు ఈ భూములను అక్రమంగా ఆక్రమించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఈ భూములు దళితులకు కేటాయించినట్లుగా చూపిం చినప్పటికీ వాస్తవంగా పుంగనూరు పరిధిలోని అధికారుల సహకారంతో ఆ భూములను తిరిగి స్వాధీనం చేసుకుని ప్రస్తుతం అక్కడ కమర్షియల్ నిర్మాణాలు చేపట్టారు. ఇది ల్యాండ్ సీలింగ్ చట్టానికి, దళితుల హక్కులకు పూర్తిగా విరుద్ధం.. ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు ప్రయోజనాలకు ఉపయోగిస్తున్నారు. వారిపై చర్యలు తీసుకుని ల్యాండ్ సీలింగ్ భూములపై జరిగిన అక్రమ ఆక్రమణలను తొలగించాలనికోరారు.

### స్థలం కబ్జాకు వైసీపీ నేతల యత్నం

పల్నాడు జిల్లా దుర్గికి చెందిన సుబ్బారావు గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం.195 –బీలో వారస త్వంగా సంక్రమించిన 0.09 సెంట్ల స్థలం ఉంది. అయితే అదే గ్రామానికి చెందిన వైసీపీకి సంబంధించిన కొందరు వ్యక్తులు తాము ఆ స్థలానికి హక్కుదారుల మని చెబుతూ అక్రమంగా జోక్యం చేసుకుంటున్నారు. ఈ క్రమంలో వారు తమ ఇంటిపైకి వచ్చి తనపై తన కుటుంబసభ్యులపై దాడి చేశారు. దీనిపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించాలని కోరాడు.

### భూమిపై హక్కులు ఉన్నా..కోర్టు చెప్పినా...

తిరుపతి జిల్లా దుర్గసముద్రం గ్రామానికి చెందిన గోవర్ధన్ రెడ్డి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో సర్వే నెం. 141/1ఏలో



తమ తండ్రి ఎ.శివారెడ్డి 1963లో సదరు 1.07 ఎకరాల వ్యవసాయ భూమిని చట్టబద్ధంగా కొనుగోలు చేశారు. ఈ భూమికి సంబంధించి పట్టాదారు పాసుపుస్తకం, 1బీ, 10–1 అండగలు, రెవెన్యూ రికార్డులు పూర్తిగా తమ కుటుంబం పేరిటనే ఉన్నాయి. అయితే సి.రాజశేఖర్ రెడ్డి అనే వ్యక్తి అప్పట్లో తిరుపతి ఆర్డీవోగా ఉన్న కనక నరసారెడ్డి సహకారంతో నకిలీ పత్రాలు సమర్పించి తన హక్కులను రద్దు చేయించి, అక్రమంగా తన పేరున భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నాడు. ఈ అక్రమ చర్యలపై న్యాయస్థానాన్ని ఆశ్రయించగా భూమిపై హక్కులు తమకే ఉన్నాయని స్పష్టంగా కోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఇప్పటివరకు సంబంధిత అధికారులు ఆ ఆదేశాలను అమలు చేయలేదు. వారిపై చర్యలు తీసుకుని పరిష్కరించాలని కోరాడు.

### పొలం చుట్టూ కంచె వేసి ఆక్రమణ

గుంటూరు జిల్లా పెదకాకాని మండలం కంతేరు గ్రామానికి చెందిన ఏసుమణి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తమ తండ్రిగారైన బండ్లమూడి రాఘవులు గారికి ప్రభుత్వం వారు సర్వే నెం.257/2బి1లో 1 ఎకరం 76 సెంట్ల భూమిని డీకే పట్టా కింద మంజూరు చేశారు. అప్పటి నుంచే ఆ భూమిని తన తండ్రిగారు స్వాధీనంలో ఉంచుకొని సాగు చేస్తూ వచ్చారు. తండ్రిగారు మరణించిన అనంతరం అదే భూమిని తానే సాగు చేస్తూ, వ్యవసాయం చేయడంతో పాటు యూనివర్సిటీలో ఆయాగా పని చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాను. భూమిపై తనకున్న హక్కులు పూర్తి చట్టబద్ధమైనవని. అయితే ఇటీవల కన్నెగంటి శ్రీనివాసరావు అనే వ్యక్తి, ఆ భూమి తనదని చెబుతూ పొలం చుట్టూ అక్రమంగా కంచె వేసి ఆక్రమించు కున్నాడు. ఆ భూమికి అతనికి ఎలాంటి హక్కు లేదని ఈ విష యమై ప్రశ్నించగా పోలీసుల సహకారంతో తనను భయభ్రాం తులకు గురి చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నాడు. వారిపై చర్యలు తీసుకుని భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.



### భూమిని ఆక్రమించి బెదిరింపులు

సత్యసాయి జిల్లా చెన్నెకొత్తపల్లి మండలం వెంకటాంపల్లి గ్రామానికి చెందిన నరసమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ భర్త చెన్నప్పకు 1999 సంవత్సరంలో పూలేటిపల్లి పరిధిలోని సర్వే నెంబర్లు 508/3, 508/4లో మొత్తం 0.94 ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రభుత్వం మంజూరు చేసింది. అప్పటి నుంచి తాము ఆ భూమిని సాగు చేసుకుంటూ కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ వస్తున్నాం. అయితే ఇటీవల అదే గ్రామానికి చెందిన రెడ్డి కులస్తులైన ఎం.బి. శివా రెడ్డి, ఎం.బి. హనుమంతు రెడ్డి అనే వ్యక్తులు, తమకు తెలియకుండానే తమ భూమిని అక్రమంగా ఆక్రమించుకొని తమను పొలం వద్దకు వెళ్లకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారు. తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

### 15 ఎకరాల భూమి ఆక్రమణ

పల్నాడు జిల్లా మాచవరం మండలం పిన్నెల్లి గ్రామానికి చెందిన దానమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..తమ గ్రామంలో తమ పూర్వీకుల నుంచి తమకు మొత్తం 15 ఎకరాల వ్యవసాయ భూమి చట్టబద్ధంగా సంక్రమించింది. కుటుంబ అవస రాల నిమిత్తం ప్రస్తుతం పిన్నెల్లి గ్రామంలో నివాసం ఉంటున్న ప్పటికీ, ఆ భూమిని ప్రతి సంవత్సరం సాగు చేస్తూ కందుల వ్యవసాయం ద్వారా జీవనం సాగిస్తున్నాం. అయితే ఇటీవల అదే ప్రాంతానికి చెందిన బోను బోయ్యి వెంకటేశ్వర్లు (డీలర్), పోతురాజు వెంకటేశ్వర్లు, నాగిల్లజోజి అనే ముగ్గురు వ్యక్తులు కలిసి తమకు చెందిన 15 ఎకరాల భూమిని అక్రమంగా ఆక్రమించి, ఇతరులకు పంచిపెట్టే ప్రయత్నం చేస్తు న్నారు. ఈ భూమికి సంబంధించిన అడంగల్ రికార్డులు, ఫారం–13 తదితర రెవెన్యూ పత్రాలు తమ వద్ద పూర్తిగా ఉన్నాయి. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన న్యాయం జరగలేదు. వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.

## అంబేద్కర్ గురుకులాల్లో 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యం

- పెంచితే సన్మానాలు.. తగ్గితే మెమోలు
- మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి
- డీసీవోలు, ప్రిన్సిపాళ్లతో వీడియో కాన్ఫరెన్స్



అమరావతి(చైతన్యరథం): అంబేద్కర్ గరుకులాల్లో 100 శాతం ఉత్తీర్ణత,100 శాతం అడ్మిషన్లే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి తెలిపారు. బుధవారం తాడేపల్లి APSWREIS కార్యాలయంలో డీసీవోలు, ప్రిన్సిపాళ్ళతో మంత్రి జామ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. టెన్త్, ఇంటర్ పరీక్షలకు విద్యార్థుల సన్నద్ధం, వచ్చే విద్యా సంవత్సరం అడ్మిషన్లపై సుమారు 3 గంటల పాటు ఈ సమావేశంలో మంత్రి సమీక్షించారు. పాఠశాలల వారీగా ఎంతమంది విద్యార్థులు పాస్ అవుతారు, ఎంతమంది విద్యార్థులు ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...ప్రతి పాఠశాలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి. ఉత్తీర్ణత శాతం పెంచితే డిసివోలు, ప్రిన్సిపాళ్లకు సన్మానాలు చేస్తాం, ఉత్తీర్ణతా శాతం తగ్గితే మెమోలు జారీ చేస్తాం. వచ్చే విద్యా సంవత్సరం అడ్మిషన్లపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలి. ప్రభు త్వ కార్యాలయాలు, స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల్లో బయట ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి. అడ్మిషన్ల పెంపునకు ఆయా జిల్లాల కలెక్టర్లు, స్థానిక ఎమ్మెల్యేల సహకారం తీసుకోవాలి. పేద విద్యార్థుల భవిష్యత్తు, సంక్షేమంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. ప్రస్తుతం ఉన్న నీట్, ఐఐటీ ఎక్సలెన్సీ సెంటర్లను మరిన్ని ఏర్పాటు చేస్తాం. ప్రిన్సిపాళ్లు విద్యార్థుల చేత ఎంసెట్, ఐఐటీ, నీట్, పలు ప్రఖ్యాత యూనివర్సిటీలకు దరఖాస్తులు చేయించాలి. విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. సిబ్బంది బాధ్యతయుతంగా పనిచేసి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు కృషి చేయాలని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఈ సమావేశంలో APSWREIS సెక్రటరీ IAS వి.ప్రసన్న వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### రాయలసీమకు ద్రోహం చేసి..

# నేడు దొంగ దీక్షలా?

- జగన్‌రెడ్డి నాటకాలు ప్రజలు గమనిస్తున్నారు
- ఎత్తిపోతలను ఆపింది మీరేనని చెబుతారా?
- చంద్రబాబు సీమకు న్యాయం చేస్తున్నారు
- టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి



మంగళగిరి (చైతన్యరథం): రాయలసీమకు గత ఐదేళ్ల ద్రోహం చేసి నేడు రాయలసీమ వైసీపీ నాయకులు నీళ్ల డ్రామాలు ఆడు తున్నారని టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి ధ్వజమెత్తారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో గురువా రం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్‌రెడ్డి హయాంలో రాయలసీమ లిఫ్ట్ పథకాన్ని ఎన్జీటీ నిలుపుదల చేస్తే... నాలుగేళ్లు కౌంటర్ దాఖలు చేయలేదు. నేడు చంద్రబాబు ప్రభు త్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. వైసీపీ నాయకులు పోతి రెడ్డిపాడుకు పోయి ఏం చెబుతారు రాయలసీమ లిఫ్ట్ ఆపింది జగన్ పాలనలోనే అని చెబుతారా? రాయలసీమలో 49 ఎమ్మెల్యే, 8 ఎంపీలు ఇస్తే సీమకు చేసింది గుండు సున్నా. జగన్‌రెడ్డి కుటుంబం రాయలసీమకు ద్రోహం చేస్తే.. చంద్రబాబు ప్రభుత్వం న్యాయం చేస్తోంది. కూటమి ప్రభుత్వంలో ఈ 19 నెలల పాలన లోనే రూ.8 వేల కోట్లు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం ఖర్చు చేశాం. హంద్రీనీవాను రూ.3870 కోట్లు ఖర్చు చేసి 738 దూరంలో ఉన్న కుప్పానికి నీళ్లు తీసుకెళ్లాం. 190 రోజుల్లో హంద్రీనీవా ద్వారా 40 టీఎంసీలు తరలించాం. రాయలసీమలోని ప్రతి జిల్లాకు కృష్ణా జలాలను అందించాం.

**రూ.12 వేల కోట్లుకు జీఓలు ఇచ్చి..**
**రూ.12 కోట్లు కూడా ఖర్చు చేయలేదు**

2014-19 మధ్య కాలంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను జగన్ రెడ్డి పట్టించుకోలేదు. రాయలసీమకు చెందిన దాదాపు 102 ప్రాజెక్టులను ప్రీ క్లోజ్ పేరుతో రద్దు చేశాడు. రూ.12 వేల కోట్లకు జీఓలు ఇచ్చి ఒక్క ప్రాజెక్టుకు రూ.12 కోట్లు కూడా ఖర్చు చేయలేదు. రాజోలు ప్రాజెక్టుకు జీఓ ఇచ్చి పూర్తి చేయలేదు. జీఎన్‌ఎస్‌ఎస్ కెనాల్స్‌ను పూర్తి చేయలేదు. నేడు పోతిరెడ్డిపాడుకు పోయి మొసలి కన్నీరు కారిస్తే ప్రజలు నమ్ముతారా. ప్రాంతీయ విధ్వేషం కోసమే వైసీపీ పోతిరెడ్డిపాడు డ్రామా ఆడుతోంది. జగన్ తన గురువైన కేసీఆర్‌ను ఎందుకు రాయలసీమ లిఫ్ట్ కోసం ఒప్పించలేదు. వంద సార్లు ప్రధానమంత్రిని కలిసి ఎందుకు ఎన్జీటీ స్టేని ఎత్తించలేక పోయావు జగన్ రెడ్డి. పోతిరెడ్డిపాడు నుంచి 366 టీఎంసీల నీటిని రాయలసీమలోని సాగునీటి ప్రాజెక్టులు, చెరువు లు, రిజర్వాయర్లకు తరలించి నిల్వ చేశాం. చంద్రబాబు పాలనలో రాయలసీమ రైతులు నేడు ప్రశాంతంగా సాగు చేసుకుంటున్నారు. రాయలసీమలో వలసలు లేవు, కరువు లేదు. లక్షల కోట్ల పెట్టుబ డులు రాయలసీమకు తీసుకొస్తున్న ఘనత చంద్రబాబు, మంత్రి నారా లోకేష్‌లది. నీ పాలనలో డ్రిప్ ఇరిగేషన్‌ను రద్దు చేస్తే... చంద్రబాబు పాలనలో డ్రిప్ ఇరిగేషన్‌లోనే దేశంలోనే అనంతపు రం జిల్లాను అగ్రభాగాన నిలిపాం. ఉద్యాన పంట హబ్‌గా మార్చేందుకు రూ.40 వేల కోట్లతో పుర్వోదయ ప్రాజెక్టు ద్వారా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.

**ముచ్చుమర్రి ద్వారా 798 అడుగుల నుంచి నీరు తీసుకునే సౌకర్యం**

2017లోనే సీఎం చంద్రబాబు ప్రభుత్వం కృష్ణా జలాలు శ్రీశైలం ప్రాజెక్టులో 798 అడుగుల వద్ద కూడా నీటిని తీసుకునే వెసులుబాటును తీసుకొచ్చింది. కేవలం చంద్రబాబుకు మంచి పేరు వస్తుందని రాయలసీమ లిఫ్ట్ పేరుతో డ్రామా ఆడాడు. ముచ్చుమర్రి పంపులకు విద్యుత్ బిల్లులను కూడా జగన్ చెల్లిం చలేదు. శ్రీశైలం పంజ్ పూల్ ప్రమాదంలో ఉన్నా జగన్ నిధులు ఇవ్వలేదు. అలగనూరు, గోరుకల్లుకు మరమ్మతులకు డబ్బులు ఇవ్వలేదు. రాయలసీమకు తీరని ద్రోహం చేసి నేడు వెళ్లి దీక్షలు చేస్తే రాయలసీమ ప్రజలు నమ్ముతారా? 2014-19లో రూ. 12,011 కోట్లు ఖర్చు చేశాం. 19 నెలల్లో రూ.8 వేల కోట్లు ఖర్చు చేశాం. జగన్ రెడ్డి కనీసం రూ.2 వేలకోట్లు ఖర్చు చేయలేదు. అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయి 60 మంది చనిపోతే పరామ ర్శించేందుకు కూడా జగన్ పోలేదు. నేడు రాయలసీమ పేరుతో దొంగ దీక్ష చేస్తున్నారు. రాయలసీమకు రూ.4.5 లక్షల కోట్ల పెట్టుబడులు, 2 లక్షల ఉద్యోగాలు కల్పించే దిశగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నారు. రాయలసీమను డ్రోన్ హబ్, సోలార్ హబ్‌గా మార్చేలా చంద్రబాబు తీర్చిదిద్దుతున్నారు. జగన్ తన హయాంలో ఏడు సార్లు కరెంట్ బిల్లులు పెంచితే... మేం కరెంట్ బిల్లులు తగ్గించాం. జనం దృష్టిని మళ్ళించేందుకే జగన్‌రెడ్డి దొంగ దీక్షల డ్రామా ఆడుతున్నారు. పెట్టుబడిదారులను బెదిరించేలా రాష్ట్రంలో అల్లర్లు, అశాంతిని రెకెత్తించే కుట్రలు చేస్తున్నారు. పోతిరెడ్డి పాడుతో సహా రాయలసీమలోని అన్ని ప్రాజెక్టులను ప్రారంభించి పూర్తి చేస్తున్న ఘనత టీడీపీ ప్రభుత్వానికే దక్కుతుంది. పులివెందులకు 40 ఏళ్ల తర్వాత చంద్రబాబు కృషితో కృష్ణా జలాలు తీసుకొస్తే.. పిల్ల కాలువలను కూడా తవ్వలేని అసమర్థుడు జగన్. జగన్ ఇంటి వద్ద తాడేపల్లి ప్యాలెస్, బెంగళూరు, ఇడుపులపాయ ప్యాలెస్ లో రాయలసీమ నాయకులు దీక్షలు చేయాలి. రాబోయే మూడేళ్లల్లో రాయలసీమ రూపురేఖలు మార్చే విధంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. ప్రజలు వైసీపీ నాయకుల దొంగ దీక్షలను నమ్మే స్థితిలో లేరని హితవుపలికారు.

### అధికారం పోయినా

# జగన్ జంగిల్‌రాజ్ మనస్తత్వం మారలేదు

- అరాచకాలకు బీజం వేసింది వైఎస్ కుటుంబమే
- పులివెందులలో మీ అరాచకత్వానికి మేం బాధితులం
- మీ ఘాతుకాలు, దాష్టీకాలకు సమాధానం చెబుతారా?
- వైసీపీ పాలనలో వ్యవస్థలను మేనేజ్ చేసింది మీరే
- మా ఇళ్లపై దాడులు జరిగితే కేసు కూడా లేదు
- ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి ధ్వజం




మంగళగిరి(చైతన్యరథం): అధికారం కోల్పోయినా జగన్‌రెడ్డి జంగిల్‌రాజ్ మనస్తత్వం మాత్రం మారలేదని టీడీపీ ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి ధ్వజమెత్తారు. బుధవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఆస్తులను, పరిశ్రమలను విధ్వంసం చేయడం, రాజకీయ ప్రత్యర్థులను హతమార్చడం, అడ్డొచ్చిన వారిని భౌతికంగా తొలగించే సంస్కృతికి రాష్ట్రంలో తొలిసారిగా బీజం వేసింది వైఎస్ కుటుంబమేనని మండిపడ్డారు. నాడు రాజారెడ్డి, మొన్న రాజశేఖర్ రెడ్డి, నేడు జగన్‌రెడ్డి వరకు అదే విధమైన అరాచక పాలన కొనసాగుతోందని గుర్తుచేశారు. రాష్ట్రంలో ఏదో జరిగి పోతుందంటూ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నది వైసీపీ నేతలేనని మండిపడ్డారు. పులివెందులలో జగన్‌రెడ్డి అరాచక పాలనకు తాము ప్రత్యక్ష బాధితులమని పేర్కొన్నారు. జగన్‌రెడ్డి రాక్షస పాలనకు ఎదురు తిరిగిన టీడీపీ కార్యకర్తలను ఎంతమందిని నాశనం చేశారో లెక్క లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2005 అక్టోబర్ 18న జరిగిన సహకార సంఘ ఎన్నికల్లో టీడీపీ నామినేషన్లు వేయకుండా అడ్డుకున్న ఘటనను గుర్తుచేశారు. ఆ రోజు జరిగిన దాడుల్లో పోలీసులు రక్షణ చర్యల్లో భాగంగా కాల్పులు జరిపితే ఇద్దరు కాంగ్రెస్ కార్యకర్తలు మృతి చెందారని, ఆ ఘటనను సాకుగా తీసుకుని 16 మంది టీడీపీ నేతలు, కార్యకర్తలపై జంట హత్య కేసులు పెట్టి రిమాండ్‌కు పంపిన రాజారెడ్డి అరాచక పాలన జగన్‌రెడ్డికి గుర్తు లేదా అని ప్రశ్నించారు. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో టీడీపీ కార్యాల యాన్ని, తమ ఇంటిని డైనమెట్లతో పేల్చిన విషయం నిజం కాదా అని నిలదీశారు. టీడీపీ సానుభూతిపరుడు హిమగుళ్ల నాగవర్ధన్‌రెడ్డి ఇంటిని దోచి తగలబెట్టిన దుర్ఘటనను పులివెందుల ప్రజలు ఇప్పటికీ మర్చిపోలేదని గుర్తుచేశారు. ఇన్ని అరాచకాలు చేసి కూడా తాము శాంతికాముకులమని, ప్రజాస్వామ్యవాదులమని చెప్పుకోవడం సిగ్గుచేటని మండిపడ్డారు. వేల్పుల జంట హత్య కేసులో 20 ఏళ్లుగా కోర్టుల చుట్టూ తిరుగుతున్న తమపై, పులివెందుల మెజిస్ట్రేట్‌ను మేనేజ్ చేసి జీవిత ఖైదు వేయించేందుకు జగన్‌రెడ్డి ప్రయత్నించాడని ఆరోపించారు. వ్యవస్థలను మేనేజ్ చేసేది మీరు..మా ఇళ్లపై దాడులు జరిగితే కనీసం కేసులు నమోదు చేయని సంస్కృతి మీదేనని ధ్వజమెత్తారు. తాడిపర్తి జేసీ ప్రభాకరరెడ్డి ఇంటిపై దాడి చేయించడమే కాకుండా ఆయనను, ఆయన కుమారుడిపై అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపిన విషయం ప్రజలకు గుర్తుందని అన్నారు. రాజారెడ్డి వారస్వత రాజ్యాంగం పేరుతో టీడీపీ నేతల పొలాలను నాశనం చేసి, పంటలు తగలబెట్టి, ఇళ్లు కూల్చి, దాడులు చేసిన చరిత్ర వైసీపీదేనని గుర్తుచేశారు. వైసీపీ నేతలే బూతులు తిడతారని, దాడులు చేయిస్తారని, మళ్లీ వారే రాష్ట్రంలో ఏదో జరిగిపోతుందంటూ భయాందోళనలు సృష్టిస్తున్నారని ప్రశ్నించారు. జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి చేయించిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. జగన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి చేసింది ఎవరు? ప్రశ్నించిన పట్టాభిపై దాడులు జరగలేదా? అంగళ్లులో చంద్రబాబు నాయుడు సాగునీటి ప్రాజెక్టుల పరిశీలనకు వెళ్లినప్పుడు అకారణంగా దాడి చేయించింది మీరు కాదా అని నిలదీశారు. జెడ్ ప్లస్ భద్రత ఉన్న చంద్రబాబు నాయుడుపై కూడా దాడికి పాల్పడిన విషయం ప్రజలు మర్చిపోలేదని అన్నారు. యువ నాయకుడు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో అడుగడుగునా వేధింపులకు గురి చేసిన విషయం గుర్తుచేశారు. కుప్పం పర్యటనకు వచ్చిన చంద్రబాబు నాయుడును సరిహద్దుల్లో అడ్డుకున్నది మీరు కాదా అని ప్రశ్నించారు. మీరు చేసిన అరాచకాలను మీరు మరిచిపోవచ్చు, కానీ రాష్ట్ర ప్రజలు మాత్రం మర్చిపోరని హెచ్చరించారు. జగన్ రెడ్డి కారు కింద పడి ఒక దళిత వృద్ధుడు మృతి చెందిన ఘటనలో కూడా కనీస మానవత్వం చూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 1983 నుంచి నేటి వరకు పులివెందులలో రాజారెడ్డి నుంచి జగన్ రెడ్డి వరకు ఆ కుటుంబం వలన బాధపడని కుటుంబం లేదని మండిపడ్డారు. 2019--24 మధ్య కాలంలో వైసీపీ చేయని అరాచకం లేదని, చూడని అఘాయిత్యం లేదని తీవ్ర విమర్శలు గుప్పించారు. రాజకీయాల్లో కుటుంబాలను లాగకూడదని, సిద్ధాంతపరమైన వైరం మాత్రమే ఉండాలని స్పష్టం చేశారు. మహిళలను దూషించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని, గల్లా మాధవి గారిపై నమోదు చేసిన కేసులే ఇందుకు నిదర్శనమని భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు.

# హాయ్‌గా 'మనమిత్ర'

## అరకోటికి పెరిగిన యూజర్లు

- 2.50 కోట్లకు పైగా సేవలు
- వాట్సప్ గవర్నెన్స్‌కు పెరుగుతున్న ఆదరణ
- ఉన్న చోటు నుంచే క్షణాల్లో పనులు పూర్తి
- బిల్లుల చెల్లింపు నుంచి పాసుపుస్తకాల డౌన్‌లోడ్ వరకు
- అన్నీ మొబైల్ ఫోన్‌లోనే పూర్తి చేసుకునే సదుపాయం
- రాష్ట్రం బయట ఉన్న ఏపీ వారికి సులువుగా సేవలు
- ప్రతి ఇంటి చిరునామాగా మారిన మనమిత్ర

అమరావతి(చైతన్యరథం): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మనమిత్ర, వాట్సాప్ గవర్నెన్స్‌కు ప్రజల ఆదరణ పెరుగుతోంది. ప్రజలు ఇప్పుడిప్పుడే ఈ సదుపాయం ఉపయోగాలేంటో అర్థం చేసుకుంటున్నారు. వాట్సాప్ ఉపయోగించడానికి మొగ్గు చూపుతున్నారు. మనమిత్ర ఉపయోగించేవారి సంఖ్య ప్రస్తుతం అరకోటి దాటింది. రాష్ట్రంలో ప్రజలెవ్వరూ కూడా తమ పనుల కోసం ప్రభుత్వ కార్యాల యాలు, అధికారుల చుట్టూ తిరగకుండా ప్రభుత్వాన్ని ప్రజల వద్దకే తీసుకెళ్లాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం. ఆయన ఆశయాలకు అనుగుణంగా ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువ చేస్తూ మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ కార్యక్ర మానికి రూపుకల్పన చేశారు. గత ఏడాది జనవరిలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఏడాది కాలంలో వాట్సాప్ గవర్నెన్స్ యూజర్ల సంఖ్య రోజురోజుకీ గణనీయంగా పెరుగుతూ ప్రజాదరణ చూరగొంటోంది.

### వెయ్యికిపైగా సేవలు

మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పౌరులకు దాదాపు వెయ్యికిపైగా సేవలు కల్పించనుంది. ప్రస్తుతం 900కుపైగా సేవలు మనమిత్ర ద్వారా అందుతున్నాయి. ఈ నెలలో ఈ సేవలు వెయ్యికి దాటనున్నాయి. ఆర్టీసీ బస్సు టికెట్ల రిజర్వేషన్లు మొదలు, మున్సిపాల్టీ, పంచాయతీల్లో ఆస్తిపన్ను, నీటి పన్నుల చెల్లింపులు, కరెంటు బిల్లుల చెల్లింపులు, రెవెన్యూ, పోలీసు, పింఛన్లు, రిజిస్ట్రేషన్




సేవలు, తల్లికి వందనం, సర్టిఫికెట్లు, ఓబీసీ, ఇన్‌కమ్, ప్రభుత్వం నిర్వహించే అన్ని ప్రవేశ పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్లు, ఫలితాలు కూడా ఇందులోనే డౌన్ లోడు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకునే సదుపాయం ఇలా పలు రకాల సేవలను మనమిత్ర ద్వారా పౌరులకు అందిస్తోంది.

### పట్టాదారు పాసుపుస్తకం పొందొచ్చు

మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా రెవెన్యూ సేవలు మరింత సులభతరం చేశారు. ప్రజలు తమ ఆస్తులకు సంబంధించిన వివరాలన్నీ తమ సెల్‌ఫోన్ లోని వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా తెలుసుకోవచ్చు. 1-బీ అడంగళ్ కాపీని ఇందులోనే డౌన్ లోడు చేసుకోవచ్చు. పట్టాదారుపాసుపుస్తకం ఈ-కాపీని కూడా ఇందులో డౌనులోడు చేసుకోవడంతో పాటు తమ ఆస్తులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. గతంలో ఈ పనుల కోసం ప్రజలు పనులు మానేసుకుని రెవెన్యూ కార్యాలయాలు, రెవెన్యూ అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ అవసరం లేదు. రిజిస్ట్రేషన్లకు సంబంధించి ఈసీ (ఎన్‌కుంబరెన్సు సర్టిఫికెట్)కూడా ఇందులోంచి డౌను లోడు చేసుకోవచ్చు.

### ఆలయాల సేవలు

తిరుమల శ్రీవారి ఆలయంలో వేంకటేశ్వరస్వామికి చేసే ఆర్జిత సేవల టికెట్లు, దర్శనాల టికెట్ల బుకింగ్ మొదలు, శ్రీశైలం, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం, సింహాచలం, అన్నవరం, తదితర ప్రముఖ ఆలయాలతో పాటు దేవాదాయ శాఖ పరిధిలోని ప్రధాన ఆలయాల్లో సేవలకు సంబంధించి వాట్సాప్‌లో భక్తులు ముందుగానే నమోదు చేసుకోవచ్చు. అలాగే ఆయా ఆలయాలకు భక్తులు కానుకలను కూడా వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈ-హుండీకి పంపొచ్చు.

### 9552300009 సేవ్ చేసుకోండి

మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులందరూ సులభంగా సేవలు పొందడానికి వారి యాండ్రాయిడ్ మొబైల్ ఫోనులో 9552300009 నెంబరు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి. వాట్సాప్‌లో ఈ నెంబరుకు హాయ్ అని మెసేజ్ పంపితే చాలు, అందులో ప్రభుత్వం పౌరులకు అందిస్తున్న సేవలన్నీ కనిపిస్తాయి. పౌరులు తమకు ఎలాంటి సేవలు కావాలో అందులో తెలుసుకుని చాలా సులభంగా ఇట్టే క్షణాల్లో ఆ సేవలను పొందవచ్చు.

### తెలుగులోనూ పనిచేస్తుంది

మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ఇంగ్లీషు, తెలుగు భాషల్లోనూ పనిచేస్తుంది. అందువల్ల పౌరులు దీన్ని ఉపయోగించడం ఎంతో తేలిక. పైగా సేవలు కూడా ఎంతో సులభంగా పనిచేస్తాయి. వాట్సాప్‌లో టైపు చేయడం తెలీని వారు తమకు ఏం కావాలో వాయిస్ ద్వారా చెప్పడం ద్వారా కూడా ఆ సేవలు పొందవచ్చు. ఆ విధంగా పనిచేసేలా మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌ను ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సు) ఆధారితంగా పనిచేస్తుంది. మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్‌ను రాష్ట్రంలో వినియోగించేవారి సంఖ్య 50 లక్షలకు చేరు కుంది. వీరు పలుమార్లు ప్రభుత్వ సేవలను వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పొందారు. ఈ ప్రకారం ఈ యూజర్ల అందుకున్న సేవలు, చేసిన లావాదేవీలు 2.50 కోట్లకు పైగా ఉన్నాయి. వీరంతా కూడా ఎలాంటి అంతరాయాలు లేకుండా క్షణాల్లో సేవలను వాట్సాప్ గవర్నెన్సప్ ద్వారా పొందారు.

# చంద్రబాబు విజన్‌తో "ఆరోగ్యాంధ్ర" విప్లవం

## వైద్యరంగంలో ఏఐతో ఏపీకి కొత్త యుగం

ఆరోగ్య రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను దేశానికి మోడల్ రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే స్పష్టమైన విజన్‌తో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ముందుకు సాగుతోంది. టెక్నాలజీ ఆధారిత పాలనకు ప్రతీకగా నిలిచిన చంద్రబాబు, ఆరోగ్య సేవల్లో కూడా ఏఐ, డిజిటల్ టెక్నాలజీని విస్తృతంగా వినియోగించాలనే దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ప్రజల ఆరోగ్యం రాష్ట్ర సంపదగా భావిస్తూ గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రతి పౌరుడికి నాణ్యమైన వైద్యసేవలు అందించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. 2047 నాటికి ఆరోగ్యవంత మైన, సాంకేతికంగా అభివృద్ధి చెందిన స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణమే చంద్రబాబు లక్ష్యం.

### సంజీవని..రాష్ట్ర ఆరోగ్య సంస్కరణలకు పునాది

ఆంధ్రప్రదేశ్‌లో ఏఐ ఆధారిత ఆరోగ్య సేవలకు పునాదిగా నిలు స్తున్న ప్రధాన కార్యక్రమం "సంజీవని డిజిటల్ హెల్త్ ప్రాజెక్టు". కుప్పంలో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తోంది. ఇప్పటివరకు దాదాపు 72 లక్షల మందికి ఉచిత ఆరోగ్య పరీక్షలు చేసి డిజిటల్ హెల్త్ రికార్డులు రూపొందిస్తు న్నారు. బిల్/మెలిండా గేట్స్ ఫౌండేషన్ సహకారంతో అమలవు తున్న ఈ ప్రాజెక్టులో ఏఐ ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించే అవకాశం ఉంది. డయాబెటిస్, బీపీ, గుండె జబ్బులు వంటి జీవనశైలి వ్యాధులను తొందరగా గుర్తించి నివారణపై దృష్టి పెట్టుతున్నారు. డిజిటల్ హెల్త్ ప్రొఫైల్‌లు, ఇంటివద్దే స్క్రీనింగ్, ఏఐ అలర్ట్స్ ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షించే విధానం అమలులో ఉంది.

### గిరిజన ప్రాంతాలకు డ్రోన్ వైద్యసేవలు

దూరప్రాంతాలు, గిరిజన ప్రాంతాలకు వైద్య సేవలు వేగంగా చేరవేయడంలో డ్రోన్ టెక్నాలజీ కీలక పాత్ర పోషిస్తోంది. రెడ్ వింగ్ సంస్థతో ఒప్పందం కుదుర్చుకుని అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నుంచి మందులు, రక్త యూనిట్లు, వ్యాక్సిన్లు డ్రోన్ల ద్వారా ఆసుపత్రులకు పంపిస్తున్నారు. రక్తం, మూత్రం, మల నమూనాలను కూడా డ్రోన్ల ద్వారా ల్యాబ్ పరీక్షలకు పంపించి త్వరగా రిపోర్టులు అందిస్తున్నారు. మన్యం, విశాఖపట్నం, విజయ వాడ, తిరుపతి, గుంటూరు, రాజమహేంద్రవరం తదితర ప్రాంతాల్లో ఈ సేవలు విస్తరిస్తున్నాయి. డెంగీ, మలేరియా వంటి వ్యాధుల నివారణకు దోమల నియంత్రణలో కూడా డ్రోన్ల వినియోగం జరుగుతోంది.

### ఏఐ స్క్రీనింగ్‌తో ముందస్తు నిర్ధారణ

క్షయ వ్యాధి నియంత్రణకు ఏఐ ఆధారిత టెక్నాలజీని వినియో గిస్తున్నారు. దగ్గు శబ్దం, లక్షణాలను మొబైల్ పరికరాల ద్వారా విశ్లేషించి క్షయ వ్యాధిని ముందుగానే గుర్తించే విధానం అమలవు తోంది. హైరిస్క్ కేసుల గుర్తింపు, ప్రభావిత ప్రాంతాల మ్యాపింగ్, నిరంతర పర్యవేక్షణ కోసం డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు సిద్ధమవు తున్నాయి. డయాబెటిక్రెటినోపతి స్క్రీనింగ్ కోసం కూడా ఏఐ ఆధారిత సేవలు త్వరలో అందుబాటులోకి వస్తున్నాయి. మొబైల్ ల్యాబ్ కిట్‌లతో తీసిన రెటీనా చిత్రాలను ఏఐ విశ్లేషించి వ్యాధి తీవ్రతను గుర్తిస్తుంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటి వద్దే తొలి దశ స్క్రీనింగ్ చేసి అవసరమైన వారిని నిపుణ వైద్యుల వద్దకు రిఫర్ చేసే విధానం అమలవుతోంది.

### శిశు సంరక్షణ..గ్రామీణ ఆరోగ్యసేవల విస్తరణ

శిశువు పుట్టిన 42 రోజుల లోపు బరువు, పొడవు, శరీర చుట్టుకొలతలను ఏఐ ద్వారా అంచనా వేసే వ్యవస్థను ప్రభుత్వం ప్రవేశపెడుతోంది. ఈ సాధనం ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందికి అందుబాటులో ఉంటుంది. దీని ద్వారా శిశు ఆరోగ్యాన్ని తొలిదశలోనే పర్యవేక్షించనున్నారు. ఏపీ డిజిటల్ హెల్త్ మిషన్ ద్వారా టెలిమెడిసిన్, రిమోట్ మానిటరింగ్, ప్రజారోగ్య డేటా విశ్లేషణ సేవలు గ్రామీణ ప్రాంతాలకు విస్తరిస్తున్నాయి. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌లో రాష్ట్రం 4.84 కోట్ల ABHA అకౌంట్లతో 96 శాతం జనాభా కవరేజ్ సాధించి దేశంలో అగ్రస్థానంలో నిలిచింది.

### జాతీయ-అంతర్జాతీయ సహకారం-భవిష్యత్ దృష్టి

ఆరోగ్య రంగంలో ఏఐ వినియోగానికి జాతీయ స్థాయిలో వ్యూహం రూపొందించేందుకు 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్' వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయి. 2025 డిసెంబర్‌లో విజయవాడలో నిర్వహించిన నేషనల్ ఏఐ స్ట్రాటజీ ఫర్ హెల్త్ వర్క్‌షాప్‌లో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషించింది. అమరావతిలో భారతదేశంలో తొలి ఏఐ యూనివర్సిటీ NVIDIA సహకా రంతో 2026 ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభం కానుంది. హెల్త్‌కేర్‌లో ప్రిడిక్టివ్ అనలిటిక్స్, డయాగ్నోస్టిక్స్ వంటి రంగాల్లో ప్రత్యేక కోర్సులు, పరిశోధనలు జరుగుతాయి. ఏఐ ఆధారిత వైద్య సేవలతో వ్యాధులను ముందుగానే గుర్తించి నివారణపై దృష్టి పెట్టడం ద్వారా రాష్ట్ర ఆరోగ్య రంగంలో పెద్ద మార్పులు వస్తున్నా యి. గ్రామీణ-పట్టణ ఆరోగ్య సేవల మధ్య వ్యత్యాసం తగ్గడం, ఖర్చులు తగ్గడం,



మెరుగైన ఆరోగ్య ఫలితాలు సాధించడం లక్ష్యం గా ప్రభుత్వం పనిచేస్తోంది. "ఆరోగ్య ఆంధ్రప్రదేశ్" లక్ష్య సాధనలో ఏఐ కీలక పాత్ర పోషిస్తోంది.

### జగన్ ప్రచారాల పర్వం-చంద్రబాబు సాంకేతిక విప్లవం

గత జగన్ ప్రభుత్వం ఆరోగ్య రంగంలో ప్రధానంగా పథకాల ప్రకటనలు, భవనాల నిర్మాణం, సంక్షేమ హామీలపైనే దృష్టి పెట్టిం ది. డిజిటల్ హెల్త్, ఏఐ, టెలిమెడిసిన్ వంటి ఆధునిక టెక్నాలజీపై స్పష్టమైన వ్యూహం లేకపోవడంతో గ్రామీణ-పట్టణ ఆరోగ్య సేవల మధ్య వ్యత్యాసం కొనసాగింది. ఇప్పుడు చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని టెక్నాలజీ ఆధారిత వ్యవస్థగా మార్చే దిశగా అడుగులు వేస్తోంది. వినూత్న కార్యక్రమాలతో వైద్య సేవలను ప్రజల ఇంటి వద్దకే తీసుకెళ్లే ప్రయత్నం జరుగుతోంది. దీనిద్వారా ప్రజలకు వేగవంతమైన, నాణ్యమైన, తక్కువ ఖర్చుతో వైద్యసేవలు అందే అవకాశం ఏర్పడు తోంది. ఇది కేవలం సంక్షేమం కాదు..ఆరోగ్య రంగంలో దీర్ఘకాలి క సంస్కరణలకు బలమైన పునాది. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే కీలక మార్పు.

## ముడి పొగాకు ఉత్పత్తులపై సున్నా ఎక్సైజ్ సుంకం హర్షణీయం : మంత్రి అచ్చెన్నాయుడు



అమరావతి (చైతన్యరథం): బ్రాండ్ లేని ముడి పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకాన్ని సున్నా శాతానికి తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్ నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వాగతిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఈ నిర్ణయం రాష్ట్రంలోని పొగాకు రైతులు, చిరువ్యాపారులకు ప్రత్యక్షంగా లాభం చేకూరుస్తుందని పేర్కొన్నారు. పొగాకు HS కోడ్ 2401 కిందకు వచ్చే, రీటైల్ విక్రయాల కోసం ప్యాక్ చేయని అన్ బ్రాండెడ్ ముడి పొగాకుపై ఇకపై ఎలాంటి ఎక్సైజ్ డ్యూటీ వర్తించదని తెలిపారు. గతంలో అస్పష్టమైన నిబంధనల వల్ల రైతులు, వ్యాపారులు ఎదుర్కొన్న ఇబ్బందులు ఈ గెజిట్‌తో తొలగిపోతాయని చెప్పారు. అయితే బ్రాండెడ్‌గా ప్యాక్ చేసిన పొగాకు ఉత్పత్తులపై 18 శాతం ఎక్సైజ్ సుంకం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో పన్నుల విషయంలో స్పష్టత, పారదర్శకత పెరుగుతాయని, రైతులకు మెరుగైన ధర లభించే అవకాశం ఉందని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. ఈ మార్పులతో ముడి పొగాకు సరఫరా వ్యవస్థకు ఉపశమనం లభిస్తుందని, ప్రభుత్వ ఆదాయానికి ఎలాంటి భంగం కలగదని మంత్రి స్పష్టం చేశారు. గతంలో ప్యాకింగ్, రీటైల్ విక్రయాలపై పన్ను వర్తింపుపై ఉన్న సందేహాలు ప్రస్తుత గెజిట్‌తో పూర్తిగా తొలగిపోయాయని మంత్రి తెలిపారు. బల్క్ ముడి పొగాకుపై ఎలాంటి పన్ను లేకపోవడం వల్ల రైతులకు నేరుగా లాభం చేకూరుతుందని, మెరుగైన ధర లభించే అవకాశం ఉందన్నారు. అలాగే బ్రాండెడ్ ఉత్పత్తుల పేరుతో జరిగే దుర్వినియోగానికి ఈ కొత్త మార్గదర్శకాలు అడ్డుకట్ట వేస్తాయని మంత్రి పేర్కొన్నారు.

## సీఎం చంద్రబాబు అధ్యక్షతన నీటి సంఘాల సమావేశం

● పార్వతీపురం నుంచి తరలి వెళ్లిన నీటి సంఘాల అధ్యక్షులు



పార్వతీపురం (చైతన్యరథం): అమరావతి సచివాలయంలో గురువారం నీటి వినియోగదారుల సంఘాల అధ్యక్షులతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన ప్రత్యేక శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యేందుకు పార్వతీపురం నియోజకవర్గంలోని బలిజిపేట, సీతానగరం, పార్వతీపురం మండలాల్లోని నీటివినియోగదారుల సంఘాల అధ్యక్షులు బుధవారం పార్వతీపురం నుంచి ప్రత్యేక బస్సుల్లో అమరావతికి పయనమయ్యారు. ఈ బస్సులకు ఎమ్మెల్యే విజయ్ చంద్రగారు బుధవారం మధ్యాహ్నం టీడీపీ కార్యాలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. కొద్దిసేపు ఈ బస్సులో నీటి వినియోగ దారుల సంఘాల అధ్యక్షులతో ప్రయాణించి వీరికి ఎమ్మెల్యే కొన్ని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఆళ్ల శ్రీనువాసురావు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి నిర్మాణ ప్రొసీడింగ్స్ అందజేసిన : ఎమ్మెల్యే గణబాబు



విశాఖపట్నం (చైతన్యరథం): ప్రధానమంత్రి ఆవాస్ యోజన - యన్.టి.ఆర్ హౌసింగ్ 2.0 పథకంలో భాగంగా పక్కా ఇల్లు నిర్మాణానికై ప్రభుత్వ సాయంగా 2.5 లక్షలు రూపాయలతో ఇల్లు నిర్మించుకునేందుకు 89,90,91, 92 వార్డులకు సంబంధించిన సుమారు 56 మంది లబ్ధిదారులకు BLC ప్రొసీడింగ్స్‌ని ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు అందజేశారు.

## తహశీల్దార్ నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే బగ్గు చర్యలు



నరసన్నపేట (చైతన్యరథం): పోలాకి తహసిల్దార్ కార్యాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవటంతో కొత్త నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. బుధవారం నాడు రెవెన్యూ మరియు ఆర్ అండ్ బి అధికారులతో కలిసి స్థల సేకరణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పటికే కోటి 95 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశామన్నారు. ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో భవన నిర్మాణాన్ని చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం రోడ్ల నిర్మాణంలో నూతన అధ్యాయం

•రూ.2కోట్లతో నిర్మించిన పలు బీటీ రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే కూన రవికుమార్



ఆముదాలవలస (చైతన్యరథం): నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు శర వేగంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఆముదాలవలస నియోజకవర్గ శాసనసభ్యులు, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ పొందూరు మండలం తాడివలస పంచాయతీ పరిధిలో నిర్మించిన తాడివలస ఆర్అండ్‌బీ రోడ్డు నుండి పీహెచ్‌సీ వరకు, లచ్చయ్య పేట నుండి కావలి గ్రామం వరకు పలు బీటీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా రహదారులు గ్రామాల ప్రగతికి ప్రాణాధారమని, నాణ్యమైన రోడ్ల నిర్మాణం వల్ల ప్రజల జీవన విధానం మెరుగుపడటంతో పాటు వ్యవసాయ, వాణిజ్య కార్యకలాపాలకు కూడా ఊతం లభిస్తుందని అన్నారు. తాడివలస పంచాయతీ పరిధిలో ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న రోడ్ల సమస్యను పరిష్కరించగలిగినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కావాలి గ్రీష్మ తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే వెలగపూడి శ్రీకారం



విశాఖపట్నం (చైతన్యరథం): విశాఖ తూర్పు, 12వ వార్డు, సూర్య తేజనగర్‌లో మంచి నీటి కుళాయి ఏర్పాటుకు రూ. 50లక్షలు, బీటీఆర్ నగర్‌లో యూజీడీ అండర్ గ్రౌండ్ డ్రైయినేజీకి సుమారు రూ. 20 లక్షలతో నియోజకవర్గ వెలగపూడి రామకృష్ణ బాబు బుధవారం శంకుస్థాపన చేశారు. అనంతరం బీసీ కాలనీకొండపై సుమారు రూ. 1.60 లక్షలతో నిర్మాణం చేపట్టిన రక్షణ గోడ పనులను ఆయన పరిశీలించి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. కొండపైకి మెట్లు, రోడ్లు నూతనంగా నిర్మాణం కొరకు, వెంటనే ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. అభివృద్ధి పనులు పెద్దఎత్తున చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నూతన పౌరసరఫరాల సబ్ డిపోను ప్రారంభించిన కురుపాం ఎమ్మెల్యే



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా, కొమరాడ మండలం, ఇరిడి పంచాయతీ పరిధిలోని కొత్తగూడ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన పౌరసరఫరాల సబ్‌డిపోను కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగదీశ్వరి మాట్లాడుతూ... సబ్‌డిపో ఏర్పాటు కావడంతో స్థానిక ప్రజలకు రేషన్ సరుకులు మరింత సులభంగా, సకాలంలో అందుతాయని తెలిపారు. దూర ప్రాంత ప్రజలు ఇకపై రేషన్ కోసం ఎక్కువ దూరం ప్రయాణించాల్సిన అవసరం ఉండదని, ఈ చర్య ప్రజలకు సమయం, ఖర్చు రెండింటినీ ఆదా చేస్తుందని అన్నారు. ప్రభుత్వం పేదలు, బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, పౌరసరఫరాల వ్యవస్థను మరింత పటిష్టం చేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల విస్తరణతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్ పర్సన్ కడ్రక కళావతి, మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, నాయకులు బిడ్డిక పద్మావతి, పాడి సుదర్శన్ రావు, మండంగి భూషణ్ రావు, నిమ్మక సింహాచలం, బిడ్డిక కొండలరావు, తహసీల్దార్ ఎన్ శేఖరం, పౌరసరఫరాల శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సేవల్లో పారదర్శకతే ప్రభుత్వ ధ్యేయం

● రైతులకు నూతన పాస్‌పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి



రంపచోడవరం (చైతన్యరథం): రెవెన్యూ శాఖ సేవల్లో పూర్తి పారదర్శకతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పటిష్ఠంగా పనిచేస్తుందని రంప చోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీషాదేవి పేర్కొన్నారు. రంపచోడవరం మండలం ఈతపల్లి గ్రామంలో బుధవారం రైతులకు మీ భూమి - మీ హక్కు అనే కార్యక్రమంలో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని తహసిల్దార్ బాలాజీ అధ్యక్షతన నిర్వహించారు. సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ పథక నిర్వహణ అధికారి ITDA PO బచ్చు స్మరణ రాజులతో కలిసి ఆమె పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీషాదేవి మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వం హయాంలో రైతుల పట్టాదారు పాసు పుస్తకాల మీద జగన్ మోహన్ రెడ్డి బొమ్మతో మంజూరు చేశారని దుయ్యబట్టారు. ఆయన చేసిన పని సొమ్ము ఒకడిది సోకు ఒకడిది అన్నట్లు చేశారన్నారు. భూ యజమానులకు ఉండాల్సిన హక్కులు లేకుండా నియంతలా వ్యవహారం చేయడం దారుణమన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో అత్యంత పారదర్శకంగా ఉండాలని బాధ్యతాయుతంగా పని చేస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజముద్రతో రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే 15 మంది రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని, ఆయా పత్రాల్లో కూడా ఎలాంటి అక్షర దోషాలు లేకుండా చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులకు రెవెన్యూ సేవల్లో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా త్వరగా పరిష్కారం చేయాలని రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. అలాగే ప్రభుత్వం నుండి లబ్ధిదారులకు వచ్చే ఐవీఆర్ఎస్ ఫోన్ కాల్స్‌లో మీ యొక్క అభిప్రాయం స్పష్టంగా చెప్పాలని కోరారు. కూటమి ప్రభుత్వం పటిష్ఠంగా చేపట్టిన కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యం ఉండాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెంటపాటి అనంత మోహన్, సలాది బాపిరాజు, సర్పంచ్ పండ్రా సరస్వతి, ఎంపీటీసీ మర్రి పాపారావు, రంపచోడవరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు షేక్ పోటు, ఉప సర్పంచ్ సుంట్రు పద్మ, సీతపల్లి గుడి దేవస్థానము చైర్మన్ కుంజం బాపన్న దొర, సీతపల్లి దేవస్థానం సభ్యులు సిద్దా వెంకన్న దొర, మాజీ ఎంపీపీ పల్లాల మాధవరెడ్డి, క్లస్టర్ ఇంచార్జి కారం సింహాచలం, యూనిట్ ఇంచార్జి నెరం వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అరుగోలను జడ్పీ హైస్కూల్ వార్షికోత్సవం

**•రూ.58.5 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం**

గన్నవరం (చైతన్యరథం): కృష్ణా జిల్లా బాపులపాడు మండలం ఆరుగొలను గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జడ్పీ స్కూల్ ప్రహరీ గోడ, సిమెంటు రోడ్డు ప్రారంభోత్సవం మరియు పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవాణా రోడ్లు మరియు భవనాల శాఖ మౌలిక సదుపాయాలు-పెట్టుబడుల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంటీ కృష్ణబాబు, ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు, కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పాల్గొని అభివృద్ధి పనులను ప్రారంభించారు. MGNREGS నిధులు రూ.23 లక్షలతో నిర్మించిన ప్రహరీ గోడను, రూ.7 లక్షలతో వేసిన సిమెంటు రోడ్డును వారు ప్రారంభించారు. అలాగే జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు మరియు ప్రభుత్వ నిధులు కలిపి మొత్తం రూ.21 లక్షలతో నిర్మించిన మూడు తరగతి గదులు, సాయి దీపా రాక్ డ్రిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. అనంతరం పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విద్యలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎంటీ కృష్ణబాబు మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల సంఘం (అలుమ్ని అసోసియేషన్) కీలక పాత్ర పోషిస్తున్నదని అన్నారు. ప్రభుత్వ నిధులతో పాటు పూర్వ విద్యార్థులు 30 నుంచి 40 శాతం వరకు ఆర్థిక సహకారం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో 330 నుంచి 350 మంది విద్యార్థులు చదువుతుండగా, అందులో 97 మంది పదవ తరగతి విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక సదుపాయాలు, సమర్థులైన ఉపాధ్యాయులు ఉన్నారని చెప్పారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందించి ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.



**ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ...** దాతల సహకారంతో ఏర్పాటు చేసిన విద్యాలయాల వల్ల అనేక మంది ఉన్నత శిఖరాలకు ఎదిగారని అన్నారు. ఇదే పాఠశాలలో చదువుకుని ఐఏఎస్ అధికారిగా ఎదిగి రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృష్ణబాబు ఈ ప్రాంతానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఆయన తీసుకున్న విధానపరమైన నిర్ణయాలు ప్రజలకు ఎంతో మేలు చేస్తున్నాయని తెలిపారు. గతంలో సీతారామయ్య సెయింట్ జాన్స్ స్కూల్ ఏర్పాటుకు భూమిని దానం చేయడం వల్ల అనేక మంది ఎన్ఆర్ఐలుగా విదేశాల్లో స్థిరపడిన ఉదాహరణను గుర్తు చేస్తూ, గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. కృష్ణబాబు సేవలను ఆదర్శంగా తీసుకుని ఎన్ఆర్ఐలు కూడా ముందుకు రావాలని కోరారు.

**కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ...** పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ తమ చదువుకున్న పాఠశాలను మర్చిపోకుండా, ఉన్నత స్థాయిలో ఉన్న వారు వీలైనంత మేర సహాయం అందించాలని ఆయన కోరారు.

# కృష్ణా జిల్లాలో లక్షల కొద్దీ దొంగ నోట్ల కలకలం

కృష్ణా జిల్లా (చైతన్యరథం): కృత్తివెన్ను మండలం సంగమూడిలో నకిలీ నోట్ల చెలామణి చర్చనీయాంశంగా మారింది. సంగమూడిలో ఓ మద్యం దుకాణం దగ్గరికి వెళ్లిన ఓ వ్యక్తి.. తనకు నచ్చిన బ్రాండ్ కొన్నాడు. అందు కోసం షాపు నిర్వాహకుడికి కొంత డబ్బు చెల్లించాడు. అయితే, అది ఫేక్ నోటు అని మద్యం షాపు నిర్వాహకులు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులు రంజిత్ సింగ్, బ్రహ్మ ఉమాశంకర్, దిలీప్‌గా గుర్తించారు. వీరి నుంచి సుమారు రూ.6లక్షల విలువైన దొంగ నోట్లతోపాటు ప్రింటింగ్ మిషన్, పేపర్ స్వాధీనం చేసుకున్నారు. అయితే, ఈ నకిలీ నోట్ల దందా వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఆర్బీఐ) ఎన్ని చర్యలు తీసుకుంటున్నా, అత్యాధునిక సెక్యూరిటీ ఫీచర్లను ప్రవేశపెడుతున్నా దొంగనోట్ల ముఠాలు మాత్రం రెచ్చిపోతున్నాయి. సామాన్య ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, నకిలీ కరెన్సీని మార్కెట్‌లోయథేచ్ఛగా చెలామణి చేస్తూ ఆర్థిక వ్యవస్థకు తూట్లు పొడుస్తున్నాయి.



# ఏపీలోని బీడు భూముల్లో కాశ్మీర్ ఆపిల్

రోజూ ఒక్క యాపిల్ తింటే చాలు.. డాక్టర్ దగ్గరకు వెళ్ళాల్సిన అవసరం లేదు.. ఈ క్యాప్షన్ అందరికీ సుపరిచితమే.. అయితే అలాంటి నాణ్యమైన యాపిల్ ఎక్కువగా ఎముకలు కొరికే చలిప్రాంతాల్లో మాత్రమే పండుతాయి. కాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో యాపిల్ సాగు ఎక్కువగా ఉంటుంది. రోజూ ఒక్క యాపిల్ తింటే చాలు.. డాక్టర్ దగ్గరకు వెళ్ళాల్సిన అవసరం లేదు.. ఈ క్యాప్షన్ అందరికీ సుపరిచితమే.. అయితే అలాంటి నాణ్యమైన యాపిల్ ఎక్కువగా ఎముకలు కొరికే చలిప్రాంతాల్లో మాత్రమే పండుతాయి. కాశ్మీర్, హిమాచల్‌ప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో యాపిల్ సాగు ఎక్కువగా ఉంటుంది. కొన్ని రకాలు తక్కువ చలి ప్రాంతాల్లో కూడా పండే అవకాశం ఉండటంతో చలికాలంలో ఈ రకమైన యాపిల్‌ను పండించేందుకు రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రయోగాలు చేస్తున్నారు రైతులు.. నిన్నటి వరకు తెలంగాణాలో కొంతమంది రైతులు యాపిల్ సాగును ప్రయోగాత్మకంగా చేపడితే.. నేడు ఆంధ్రప్రదేశ్‌లో కూడా యాపిల్ సాగును చేపట్టి కాయలు కాసేలా ప్రయోగాలకు తెరతీస్తున్నారు. అలా పండిందే ఇక్కడ ఫోటోలో కనిపిస్తున్న యాపిల్ పండు.. ఏపీలోని ప్రకాశం జిల్లా కొమరోలు మండలం తాటిచర్ల మోటు సమీపంలో ఓ రైతు యాపిల్ సాగు చేస్తున్నాడు. తక్కువ చలి ఉన్నా పండే కొన్ని రకాల యాపిల్ మొక్కలను కర్నాటక రాష్ట్రం నుంచి తీసుకొచ్చి తన పొలంలో మొక్కలు నాటాడు. ఏడాది క్రితం నాటిన యాపిల్ మొక్కలకు నేడు పండ్లు కాయడం ప్రారంభించాయి. మరో రెండు నెలల్లో పూర్తిస్థాయి పంట చేతికి వస్తుందని భావిస్తున్నారు. తక్కువ చలిలో కూడా పండే ఈ రకం యాపిల్ మొక్కలు 48 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు తట్టుకుంటాయని చెబుతున్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులు ఉపయోగించి, సేంద్రీయ ఎరువులను వినియోగించి మొక్కలు పెరిగేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తొలి ఏడాది కావడంతో అక్కడక్కడ కాయలు కనిపిస్తున్నాయి. రెండో ఏడాది నుంచి యాపిల్ కాయలు ఎక్కువగా కాస్తాయన్న ఆశాభావంతో ఉన్నారు. తొలిసారి తమ ప్రాంతంలో యాపిల్ పంట సాగు చేస్తుండటం, వాటికి యాపిల్ పండ్లు కాస్తుండటంతో స్థానిక రైతులు ఆశక్తిగా గమనిస్తున్నారు.



# వైసీపీ అసత్యాలు ప్రచారం చేస్తోంది : బడేటి



ఏలూరు (చైతన్యరథం): పవిత్రమైన తిరుమల లడ్డూలో రసాయనాలు కలిపి మహాపాపం వైసీపీ నాయకులు చేశారని, వాటిని సమర్థించుకుంటూ ఇప్పుడు ఎదురుదాడి చేయడం దుర్మార్గమని ఏలూరు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ వ్యాఖ్యానించారు. బుధవారం ఆయన ఏలూరు టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గంలోని పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... తిరుమల లడ్డూ విషయంలో వైసీపీ చేస్తున్న అసత్యాలపై ధ్వజమెత్తారు. నెయ్యి వాడవలసిన పదార్థాలలో రసాయనాలు కలిపి భక్తుల మనోభావాలు దెబ్బతీశారని అన్నారు. కల్తీ నెయ్యి విషయంలో దోషులంతా జైలుకు వెళ్లడం ఖాయమని, ప్రజల దృష్టిని మళ్లీంచేందుకే వైసీపీ నాయకులు బూతులు మాట్లాడుతూ ప్రజల్లో అలజడులు సృష్టిస్తున్నారని అన్నారు. వైసీపీ నాయకులు ఎన్ని వేషాలు వేసిన ప్రజలు నమ్మే పరిస్థితి లేదని బడేటి చంటి పేర్కొన్నారు. పేదల పాలిట సీఎంఆర్ఎఫ్ వరంలా మారిందని, అనారోగ్య సమస్యల కారణంగా చికిత్స తీసుకుంటున్న వారికి ఈ పథకం ఎంతో ఉపయోగకరంగా మారిందన్నారు. అడిగిన వెంటనే సీఎంఆర్ఎఫ్ ద్వారా సాయం చేసిన సీఎం చంద్రబాబునాయుడుకు బడేటి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బూతు నేత ఇంటికి జగన్

**•అంబటి సంస్కారవంతమైన వ్యక్తి అంటూ కుసంస్కారి జగన్ కితాబు**

**•తిరుమల లడ్డూ విషయాన్ని సైడ్ ట్రాక్ పట్టించడానికే పరామర్శ డ్రామా**

**•మండిపడ్డ ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ**



గుంటూరు (చైతన్యరథం): వైసీపీ నాయకుడు జగన్మోహన్‌రెడ్డి పరామర్శకు రావాలంటే బెట్టింగ్ కింగ్ అయినా అయి ఉండాలి... లేదంటే గంజాయి స్మగ్లర్ అయినా అయి ఉండాలి... లేదా జనం ఛీ కొట్టే బూతు చరిత్ర ఉన్నవాడై ఉండాలి. అలాంటి బూతు చరిత్ర ఉన్న అంబటి రాంబాబుకు సంస్కారవంతుడని కుసంస్కారి అయిన జగన్ సర్టిఫికేట్ ఇవ్వడం అతనిలోని జంగిల్ రాజ్ మనస్తత్వాన్ని మరోసారి బయటపెట్టుకున్నట్లు అయిందని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పు చేసిన వాళ్లను మందలించాల్సిందిపోయి... శెభాష్ అంటూ వారికి కితాబు ఇస్తూ పరామర్శ పేరుతో అలజడులు సృష్టించడం జగన్‌రెడ్డికి పరిపాటిగా మారిపోయిందన్న మన్నవ మోహనకృష్ణ... రాజకీయ ప్రత్యర్థులను హతమార్చడం, అడ్డొచ్చిన వారిని భౌతికంగా తొలగించే సంస్కృతికి రాష్ట్రంలో తొలిసారిగా బీజం వేసింది వైఎస్ కుటుంబమేనని మండిపడ్డారు. నాడు రాజారెడ్డి, మొన్న రాజశేఖర్‌రెడ్డి, నేడు జగన్‌రెడ్డి వరకు అదే విధమైన అరాచక పాలన కొనసాగుతోందని ఆయన గుర్తుచేశారు. ఈరోజు రాష్ట్రంలో ఏదో జరిగిపోతుందంటూ ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నది వైసీపీ నేతలేనని అన్నారు. పదేపదే అరాచకాలు చేసి కూడా తాము శాంతికాముకులమని, ప్రజాస్వామ్యవాదులమని జగన్ రెడ్డి చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. సీఎం చంద్రబాబును తీవ్ర పదజాలంతో దూషించి అరెస్టైన వైసీపీ నాయకుడు అంబటి రాంబాబు కుటుంబసభ్యులను పరామర్శించేందుకు బుధవారం గుంటూరుకు వచ్చిన జగన్... మరోసారి తన మార్క్ అబద్ధాలను వండి వార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డబ్బులిచ్చి జనాన్ని పోగేసి నోటికొచ్చినట్లు మాట్లాడితే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. తన ఉనికి కోసం కులాల మధ్య చిచ్చు పెట్టడం, ఆయా సామాజిక వర్గాలను రెచ్చగొట్టడం జగన్ కు వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. ఈ మేరకు బుధవారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మన్నవ మోహనకృష్ణ మీడియాతో మాట్లాడుతూ... రాజారెడ్డి వారసత్వ రాజ్యాంగం పేరుతో టీడీపీ నాయకులు, కార్యకర్తల పొలాలను నాశనం చేసి, పంటలు తగలబెట్టి, ఇళ్లు కూల్చి, దాడులు చేసిన చరిత్ర వైసీపీదేనని గుర్తుచేశారు. వైసీపీ నేతలే బూతులు తిడతారని, దాడులు చేయిస్తారని, మళ్లీ వారే రాష్ట్రంలో ఏదో జరిగిపోతుందంటూ భయాందోళనలు సృష్టిస్తున్నారని అన్నారు. జగన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి చేయించిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. జగన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి చేసింది ఎవరు? ప్రశ్నించిన పట్టాభిపై దాడులు జరగలేదా? అంగళ్లలో చంద్రబాబునాయుడు సాగునీటి ప్రాజెక్టుల పరిశీలనకు వెళ్లినప్పుడు అకారణంగా దాడి చేయించింది మీరు కాదా జగన్ రెడ్డి అని నిలదీశారు. జెడ్ ప్లస్ భద్రత ఉన్న చంద్రబాబునాయుడుపై కూడా దాడికి పాల్పడిన విషయం ప్రజలు మర్చిపోలేదని, నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో అడుగడుగునా వేధింపులకు గురి చేసిన విషయాన్ని ఎవరూ మర్చిపోలేదన్నారు. రాజకీయాల్లో కుటుంబాలను, కులాలను లాగకూడదని, సిద్ధాంతపరమైన వైరం మాత్రమే ఉండాలని, మహిళలను దూషించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా కూటమి ప్రభుత్వం ఉపేక్షించదని మన్నవ మోహనకృష్ణ హెచ్చరించారు.

## పీకలవాగును పరిశీలించిన ఎమ్మెల్యే గళ్లా మాధవి

**◆ సిల్ట్ క్లియరెన్స్, ప్రహరీగోడ నిర్మాణం చేపట్టాలని అధికారులకు ఆదేశం**



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు పశ్చిమ నియోజకవర్గములో ప్రవహించే కీలకమైన పీకలవాగు ప్రాంతాన్ని ఎమ్మెల్యే గళ్లా మాధవి బుధవారం నగర కమిషనర్ మయూర అశోక్‌తో కలిసి విస్తృతంగా పరిశీలించారు. ప్రధానంగా 1/18 బ్రాడీపేట, కోబాల్ట్‌పేట 6వ లైన్, దేవాపురం 4వ లైన్, కంకరగుంట ఆర్యూబీ తదితర ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. వర్షాకాలంలో ఏర్పడే వరద పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. పీకలవాగులో పేరుకుపోయిన సిల్ట్‌ను యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని, అవసరమైన చోట్ల ప్రహరీగోడ నిర్మాణం చేపట్టాలని కమిషనర్‌ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ... పీకలవాగు నగరానికి అత్యంత కీలకమైన ప్రధాన డ్రైనేజీ వ్యవస్థ అని తెలిపారు. గతంలో సుమారు 60 అడుగుల వెడల్పుతో ప్రవహించిన ఈ వాగు ప్రస్తుతం కేవలం 10 అడుగులకు పరిమితమైందని ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ ఆక్రమణల కారణంగానే ఈ పరిస్థితి ఏర్పడిందని, వెంటనే ఆక్రమణల తొలగింపు ప్రక్రియను ప్రారంభించాలని స్పష్టం చేశారు. పీకలవాగు పరిసర ప్రాంతాల ప్రజలు చెత్త, వ్యర్థాలను వాగులో వేయడం వల్ల మరింత సమస్యలు పెరుగుతున్నాయని తెలిపారు. ప్రజారోగ్య అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు ప్రజలకు అవగాహన కల్పించి వ్యర్థాలు వాగులో వేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

కోబాల్ట్‌పేట వంటిలో లెవల్ ప్రాంతాల్లో కొత్తగా డ్రైన్ నిర్మాణాలు చేపట్టాలని, పీకలవాగులో పూడిక తొలగింపు పనులు వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. పూడిక తీయకపోవడం, ఆక్రమణల కారణంగా వర్షాకాలంలో స్థానిక ప్రజలు మురుగునీటిలోనే నివసించాల్సిన దుస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నగరపాలక సంస్థ అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, మాస్టర్ ప్లాన్ ప్రకారం ఆయా ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ పనులు చేపట్టాలని కోరారు. పీకలవాగుపై ఉన్న కల్వర్టుల మరమ్మతులు కూడా వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే గళ్లా మాధవి ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనులు చేపట్టి, వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

## సాగునీటి సంఘాల సమావేశాన్ని జయప్రదం చేయండి

**◆ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పిలుపు**



వినుకొండ (చైతన్యరథం): నీటి సంరక్షణ- భద్రత- భవిష్యత్తు సాగునీటి సంఘాల పాత్ర అంశంపై ఫిబ్రవరి 5వ తేదీన సాగునీటి సంఘాల అధ్యక్షులతో సీఎం చంద్రబాబునాయుడు నిర్వహించే సమావేశానికి వినుకొండ నియోజకవర్గంలోని సాగునీటి సంఘాల అధ్యక్షులు అందరూ తప్పనిసరిగా హాజరై జయప్రదం చేయాలని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు బుధవారం కోరారు. నీటి యాజమాన్య పద్ధతులపై దిశా నిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. గత వైసీపీ పాలనలో జరిగిన తప్పిదాలను సరి చేసుకుంటూ ఇరిగేషన్ రంగాన్ని సీఎం చంద్రబాబునాయుడు గాడిలో పెడుతున్నారని అన్నారు. సమావేశానికి నేటి సంఘాల అధ్యక్షులు ప్రతి ఒక్కరు హాజరు కావాలని ఆయన కోరారు.

## పెడన పట్టణాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తాం

**◆ పలు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్**



పెడన (చైతన్యరథం): వైసీపీ పాలనలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన పెడన పట్టణ అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి శరవేగంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని నియోజకవర్గ ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. బుధవారం కూటమి నాయకులతో కలిసి ఎన్టీఆర్ పార్క్‌లో 15వ ఆర్థిక సంఘ నిధులు రూ.11.36 లక్షలతో జరుగుతున్న వాకింగ్ ట్రాక్, సిట్టింగ్ బెంచెస్, వాల్ పెయింటింగ్ తదితర పనులను పరిశీలించారు. అనంతరం డంపింగ్ యార్డులో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధులు రూ.42.49 లక్షలతో బయో రెమిడేషన్ మరియు బయో మైనింగ్ ద్వారా లెగసీ వ్యర్థ భూమి పునరుద్ధరణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. పెడన పట్టణంలో మెరుగైన పారిశుధ్య నిర్వహణతో పాటు పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి కృషి చేస్తున్నామని అన్నారు.

# శివరాత్రి ఉత్సవాల్లో విద్యుత్ ప్రభలే ప్రధానాకర్షణ

**◆కోటప్పకొండ క్షేత్ర అభివృద్ధి, శివరాత్రి ఉత్సవాలకు అవసరమైన నిధులు కేటాయించాలి : ప్రత్తిపాటి**



చిలకలూరిపేట (చైతన్యరథం): కోటప్పకొండ తిరునాళ్లకు విద్యుత్ ప్రభలే ప్రధానాకర్షణ అని, అవి లేని శివరాత్రి ఉత్సవాలను ఊహించుకోవడమే కష్టంగా ఉంటుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. బుధవారం కోటప్పకొండ శివరాత్రి ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లపై కొండపైన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, చీఫ్ విప్ జీవీ.ఆంజనేయులు, నరసరావుపేట, మాచర్ల ఎమ్మెల్యేలు చదలవాడ అరవిందబాబు, జూలకంటి బ్రహ్మారెడ్డిల సమక్షంలో, జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అధ్యక్షతన జరిగిన విస్తృతస్థాయి సమావేశంలో మాజీమంత్రి ప్రత్తిపాటి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన కోటప్పకొండ ఉత్సవాల ఏర్పాట్లు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలు, ఆలయ అభివృద్ధి, రోడ్ల నిర్మాణం.. విస్తరణపై మంత్రులు, అధికారులకు ప్రత్తిపాటి విస్పష్టంగా అభిప్రాయాలు తెలియచేశారు. కొండదిగువన విద్యుత్ ప్రభలు నిలిపేందుకు ఇబ్బంది లేకుండా చూడాలని, రియల్ ఎస్టేట్ వెంచర్ల పేరుతో పొలాలను చదునుచేసి వేసిన ప్లాట్లపై అధికారులు దృష్టి పెట్టాలని ప్రత్తిపాటి సూచించారు. ప్లాట్లు ఉంటే.. విద్యుత్ ప్రభలు నిలపడానికి, వాటిని చూడటానికి భారీగా తరలివచ్చే ప్రజలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. ప్లాట్లు వేసిన వారితో మాట్లాడి, ప్రభలకు ఇబ్బంది లేకుండా అధికారులు వాటి తొలగింపుపై దృష్టి పెట్టాలన్నారు. చీకట్లో పాతుడు రాళ్లు, కర్రలు తగిలి భక్తులు ప్రమాదానికి గురయ్యే అవకాశముందన్నారు.

**కోటప్పకొండ ఉత్సవాల నిర్వహణకు అవసరమైన నిధులు కేటాయించాల్సిందే**

నరసరావుపేట శాసనసభ్యులు అరవిందబాబుకి, తనకు మంచి సన్నిహిత సంబంధాలున్నాయని మా మైత్రిని ఎవరూ తప్పుగా భావించాల్సిన పనిలేదని ప్రత్తిపాటి తెలిపారు. కోటప్పకొండ ప్రముఖ ఆధ్మాత్మిక శైవక్షేత్రమని, రాష్ట్రవ్యాప్తంగా పేరున్న గొప్ప దేవాలయమని, ఆలయ అభివృద్ధికి శివరాత్రి ఉత్సవాల నిర్వహణకు అవసరమైన నిధులు కేటాయించాల్సిందేనని ప్రత్తిపాటి, మంత్రి ఆనంను కోరారు. కొండవీడు కోట పర్యాటక ప్రదేశమని, దానితో కోటప్పకొండకు పొంతన లేదన్నారు. కోటప్పకొండకు వచ్చే విద్యుత్ ప్రభల్లో 80శాతం చిలకలూరిపేట నియోజకవర్గం నుంచే వస్తాయని ప్రత్తిపాటి చెప్పారు. 7, 8 తేదీల్లో కొండవీడు ఉత్సవాలను ఘనంగా నిర్వహించున్నామని, అందుకు అవసరమైన ఏర్పాట్లలో అధికార యంత్రాంగం ఇప్పటికే తలమునకలైందన్నారు.

# కేడీసీసీ బ్యాంకు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

**●ముఖ్యమంత్రిని కలిసిన కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం**



అమరావతి (చైతన్యరథం): కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురాం బుధవారం అమరావతిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి, కేడీసీసీ బ్యాంక్ పరిధిలో పనిచేస్తున్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు వాటిలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలు పరిపాలనా అంశాలపై పరిష్కారాన్ని కోరుతూ ముఖ్యమంత్రి వినతిపత్రం సమర్పించారు. కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ పరిధిలో PACS సంఘాల్లో సీఈఓ పోస్టులు ఖాళీగా ఉండటం వల్ల పరిపాలనలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, సుదీర్ఘకాలంగా సేవలందిస్తున్న అర్హులైన ఉద్యోగులకు ఒకసారి ప్రత్యేక ప్రమోషన్లను పరిశీలించవలసిందిగా ఆయన అభ్యర్థించారు. పలు గ్రామీణ PACS సంఘాలు డైలీవేజ్ సిబ్బందిపై ఆధారపడి పనిచేస్తున్నాయని, అందువల్ల అర్హత పరీక్ష నిర్వహించి, అర్హులైన వారికి న్యాయబద్ధంగా అవకాశం కల్పించాలనే విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. కేడీసీసీ బ్యాంక్ మరియు PACS ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు విషయమై రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తింపజేసిన విధంగా వీరికి కూడా పదవీ విరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచితే అనుభవజ్ఞులైన సిబ్బంది సేవలు మరింత కాలం అందుబాటులో ఉంటాయని తెలిపారు. కొన్ని వేతనాలు Suspense Due To Account కింద నిల్వ ఉండటం వల్ల ఆర్థిక లావాదేవీల్లో ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వాటిని క్రమబద్ధీకరించేందుకు తగిన మార్గదర్శకాలు జారీ చేయవలసిందిగా ఆయన కోరారు. అదేవిధంగా, అవసరమైన విద్యార్హతలు పొందేందుకు గతంలో ఇచ్చిన గడువును మరికొంత కాలం పొడిగిస్తే గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన ఉద్యోగులకు ఉపశమనం కలుగుతుందని, వారి ఉద్యోగ భద్రత కాపాడబడుతుందని అభ్యర్థించారు. ఈ వినతులన్నీ ఉద్యోగుల ప్రయోజనాలకే పరిమితం కాకుండా, గ్రామీణ సహకార వ్యవస్థ బలోపేతానికి, రైతులకు నిరంతర సేవలందించేందుకు దోహదపడతాయని నెట్టెం రఘురాం తెలిపారు. తాను ఇచ్చిన వినతిని శ్రద్ధగా విని, సంబంధిత శాఖలతో పరిశీలించి సాధ్యమైన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చినట్లు నెట్టెం రఘురాం వెల్లడించారు.

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్




పెదకూరపాడు (చైతన్యరథం): మండలం రామాపురం గ్రామంలో ఉన్నా రెవెన్యూ ఆన్లైన్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మండల అధికారులను ఆదేశించారు. 37వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100రోజులు 100 గ్రామాలు కార్యక్రమాన్ని పెదకూరపాడు మండలం రామాపురం గ్రామంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారమయ్యేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమయం పట్టే సమస్యలను నిర్ణిత సమయంలో పరిష్కరించాలని సూచించారు. సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలతో మమేకమై వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా పనిచేయాలన్నారు. గ్రామ నాయకులతో సమావేశమై కలిసి కట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలన్నారు. గ్రామంలోని కార్యకర్తల ఇళ్లలో జరిగిన కార్యక్రమాల నేపథ్యం వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాలతో మాట్లాడారు. కార్యకర్తలకు ఎలాంటి సమస్య తలెత్తినా వారికి అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అమరావతి మండల పార్టీ అధ్యక్షులు, ఎమ్మార్వో,ఎంపిడిఓ, మండల, గ్రామ అధికారులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకల్యాణ వేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలకు భారీ ఏర్పాట్లు



తిరుపతి, (చైతన్యరథం): శ్రీనివాసమంగాపురం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేపట్టాలని తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) జేఈవో వి. వీరబ్రహ్మం అధికారులను ఆదేశించారు. ఫిబ్రవరి 8 నుంచి 16వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈ మేరకు ఏర్పాట్లపై జేఈవో బుధవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ, ఫిబ్రవరి 8వ తేదీన ధ్వజారోహణంతో ప్రారంభమై, ఫిబ్రవరి 16వ తేదీన ధ్వజావరోహణంతో ముగియనున్న బ్రహ్మోత్సవాలకు రాజీలేని విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. శ్రీనివాసమంగాపురం పరిసర ప్రాంతాల గ్రామాల్లో ప్రచార రథాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. తిరుమల తరహాలో భక్తులను ఆకట్టుకునేలా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.



తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్.సవితమ్మను కలిసి ధన్యవాదాలు తెలియజేసిన రాష్ట్ర పద్మశాలీ సంఘం ప్రతినిధులు, చేనేత సంఘం ప్రతినిధులు. మగ్గం నేతన్నలకు 200 యూనిట్లు, మరమగ్గం నేతన్నలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షం వ్యక్తంచేసిన రాష్ట్ర పద్మశాలీ సంఘం, చేనేత సంఘం ప్రతినిధులు. మంత్రి సవితను దుశ్శాలువాతో సత్కారించిన రాష్ట్ర పద్మశాలీ సంఘం, చేనేత సంఘం ప్రతినిధులు. మంత్రి సవితకు ధన్యవాదాలు తెలియజేసిన వారిలో జె.శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, వెంకట సాంబశివరావు, కొల్లి బాబూరావు, గౌరీ శంకర్రావు, తుమ్మలచర్ల గణపతి ఉన్నారు.

# ఆదర్శంగా 'మోడల్ పార్క్'

**నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి వెల్లడి**



నెల్లూరు, (చైతన్యరథం): రాష్ట్ర పురపాలక శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నెల్లూరు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంలో భాగంగా, 13వ డివిజన్ జగదీష్ నగర్‌లోని పార్కును నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సందర్శించి అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ప్రాంత పార్కు అభివృద్ధిపై మంత్రి నారాయణ ప్రత్యేక శ్రద్ధ వహించారని తెలిపారు. ముఖ్యంగా, వివాదరహితుడు, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ ముంగమూరు శ్రీధర కృష్ణారెడ్డి జ్ఞాపకార్థం ఈ పార్కుకు వారి పేరు పెట్టాలని తాను మంత్రి గారికి ప్రతిపాదించగా, మంత్రి నారాయణ సానుకూలంగా స్పందించి వెంటనే అంగీకారం తెలిపారని పేర్కొన్నారు. మంత్రి ఆదేశాల మేరకు ఇక్కడ ముంగమూరు శ్రీధర కృష్ణారెడ్డికాంస్య విగ్రహాన్ని కూడా సగర్వంగా ప్రతిష్ఠిస్తున్నట్లు వెల్లడించారు. ఈ పార్కు కేవలం వినోదానికే పరిమితం కాకుండా, సమాజంలో మార్పు తెచ్చే ఒక గొప్ప వేదిక కాబోతోందని చైర్మన్ వివరించారు. మత్తు పదార్థాలకు బానిసలైన యువతను సన్మార్గంలో పెట్టేందుకు 'స్పై లైవ్ రిహాబిలిటేషన్ సెంటర్' నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కోటంరెడ్డి ప్రకటించారు. వాకింగ్ వచ్చే వారి కోసం రిటైర్డ్ ఉద్యోగుల సౌకర్యార్థం అదనపు వ్యాయామ పరికరాలకు మరో 25 లక్షల రూపాయలతో టెండర్లు పిలుస్తున్నామని ఆయన తెలిపారు. 10వ తరగతి ఫెయిల్ అయిన వారికి, ఐటిఐ చేసిన వారికి శిక్షణ ఇచ్చి వారి భవిష్యత్తుకు భరోసా కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. నెల్లూరు నగరానికే మకుటాయమానంగా నిలిచే ఈ ఆధునిక పార్కును త్వరలోనే మంత్రి నారాయణ చేతుల మీదుగా ప్రజలకు అంకితం చేస్తామని కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, కో క్లస్టర్ అంచురు శ్రీనివాసులు నాయుడు, 13వ డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తానే మస్తాన్, కాయల తిరుపతి, నవులూరు శ్రీకృష్ణ, ఆమంచర్ల ప్రభాకర్, పావురాల రమేష్, మోహన్, 16 వ డివిజన్ అధ్యక్షులు సాయిరాం, రవి శీలం మల్లికార్జున, సుభాన్ భాషా, ఎలమంద రెడ్డి పసుపులేటి మల్లికార్జున, పత్తి మల్లికార్జున, 13 వ డివిజన్ ప్రాంత స్థానికులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



కదిరి నియోజకవర్గ శాసనసభ్యులుకందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి నీటి సంరక్షణ భద్రత భవిష్యత్తు సమావేశానికి పెద్ద ఎత్తున అమరావతికి బయలుదేరి వెళ్లిన సాగునీటి సంఘాల నాయకులు కార్యక్రమంలో పాల్గొనడానికి కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ అధ్వర్యంలో నియోజకవర్గం నుంచి బస్సులలో పెద్దఎత్తున బయల్దేరిన సాగునీటి సంఘాల అధ్యక్షులు, డైరెక్టర్లు టీడీపీ నాయకులు

# రాయలసీమ ద్రోహులు ... వైసీపీ నాయకులు!

**ధ్వజమెత్తిన విప్ రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**



రాయదుర్గం, (చైతన్యరథం): జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమే రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులను అత్యంత వివాదాస్పదంగా మార్చి, సీమ ప్రయోజనాలకు శాశ్వతంగా గండి కొట్టిందని ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాయదుర్గంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, రాయలసీమకు మిగులు జలాల ప్రాజెక్టులకు రూపకల్పన చేసిన మహానాయకుడు స్వర్గీయ ఎన్టీరామారావేనన్నారు. వరద జలాల ఆధారిత ప్రాజెక్టు ద్వారా సీమ కరువును శాశ్వతంగా రూపుమాపవచ్చని తొలిసారి ఆయన ఆలోచించారన్నారు. ఫలితంగా హంద్రీనీవా, గాలేరు నగరి, తదితర ప్రాజెక్టులకు ప్రాణం పోశారన్నారు. అలాగే చెన్నైకి తాగునీటి సమస్యను తీర్చాలన్న ఉద్దేశంతో తెలుగుగంగ పథకాన్ని చేపట్టారన్నారు. ఈ మూడు ప్రాజెక్టులు చేపట్టకపోయి ఉంటే రాయలసీమ పరిస్థితి అత్యంత ఘోరంగా ఉండేది అన్నారు. ఎక్కడో కురిసిన వర్షపు నీటిని ఈ ప్రాజెక్టుల ద్వారా తీసుకొచ్చి నేడు రాయలసీమలో వేసవి కాలంలో సైతం చెరువులు నింపామన్నా, భూగర్భ జలాలు పెరిగాయన్నా అందుకు అధ్యుడు ఎన్టీఆర్ కాగా ఆ ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనన్నారు. ఇది ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త ఘనంగా, గర్వంగా చెప్పుకునే విషయమన్నారు. రాయలసీమ కరువు, వెనుకబాటుతనాన్ని రాజకీయ లబ్ధికి ఉపయోగించుకున్న పార్టీలు నాడు కాంగ్రెస్ నేడు వైసీపీ లేనని విమర్శించారు. ఈ రెండు పార్టీల నాయకులు రాయలసీమకు చేసిన ద్రోహం అంతా ఇంత కాదన్నారు. మీరు ఏమి చేశారని పోతిరెడ్డిపాడుకు సందర్శన పెడతారని వైసీపీ నేతలను కాలవ నిలదీశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో జగన్మోహన్ రెడ్డి వందల కోట్ల రూపాయలు స్వాహా చేశారని చెప్పుకోవడానికి పెడుతున్నారా అని ప్రశ్నించారు. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా కేవలం జగన్మోహన్ రెడ్డి దోపిడీ చేయడానికి ఈ ప్రాజెక్టును ప్రారంభించారని చెప్పుకోవడానికి వెళుతున్నారా అని ధ్వజమెత్తారు. ఏమి చేశారని మీరు రాయలసీమ పేరు ఎత్తుతారు..? ఈ ప్రాంతం గురించి మాట్లాడతారన్నారన్నారు. ఈ ప్రాజెక్టుకు 2020లోనే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ అభ్యంతరాలు చెప్పినా మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డి 2024 వరకు ఎందుకు అనుమతులు తెప్పించలేకపోయారని సూటిగా ప్రశ్నించారు. నికర జలాల ఆధారిత తుంగభద్ర ఎగువ కాలువ మరమ్మతులు కూడా పట్టించుకోని నాటి జగన్ ప్రభుత్వం, హంద్రీనీవాకు కనీసం విద్యుత్ బిల్లులు కూడా చెల్లించలేని వారు రాయలసీమకు అదనంగా చుక్క నీరు ఇవ్వలేని అసమర్థత మీది కాదా ..? అని నిలదీశారు. ఇలాంటివారు నేడు రాయలసీమ గురించి మాట్లాడుతుంటే..! దయ్యాలు వేదాలు వల్లించినట్లు లేదా అని రాజకీయ నిపుణులు ఒకసారి ఆలోచించాలన్నారు. సీమ ప్రాజెక్టులు, సాగునీటి వనరుల్లో సుమారు 464 టీఎంసీల నీటిని నిల్వ చేసుకునే సామర్థ్యం ఉందన్నారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాల వల్ల దాదాపు 360 టీఎంసీల నీటిని నిలువ చేసుకోగలుగుతున్నామంటే. ! చంద్రబాబు వల్ల అది సాధ్యమైందని స్పష్టం చేశారు. నేడు అనంతపురం జిల్లాలో ఒక పీఏబీఆర్ మొదలు ఎంపీఆర్, జీడిపల్లి, గొల్లపల్లి తదితర రిజర్వాయర్లతో పాటు అనేక చెరువులు, కుంటలు 80శాతం పైగా నీటితో కళకళలాడుతున్నాయంటే ఆ ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందన్నారు. రాయలసీమపై చంద్రబాబుకు ప్రత్యేక బాధ్యత, అభిమానం, రైతుల పట్ల మమకారం ఉంది కాబట్టే సీమ ప్రాజెక్టులకు ఆయన పెద్దపీట వేస్తున్నారన్నారు. భారీ ఎత్తున నిధులు ఇచ్చి ప్రాజెక్టులను వేగంగా పరుగులు పెట్టిస్తున్నారన్నారు. 2014 –19 మధ్య సీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.12,100 కోట్ల ఖర్చు పెట్టిన ఘనత చంద్రబాబు దేనన్నారు. అందులో హంద్రీనీవా ప్రాజెక్టుకే అధిక మొత్తం ఖర్చు చేశారన్నారు. అదే జగన్మోహన్ రెడ్డి 2019 నుంచి 2024 వరకు ఐదేళ్ల కాలంలో కేవలం రూ.2వేల కోట్లు మాత్రమే ప్రాజెక్టులకు ఖర్చు చేశారని దుయ్యబట్టారు. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఏడాదిన్నర కాలంలో ఈ ప్రాంత సాగునీటి రంగానికి రూ.8వేల కోట్లు ఖర్చు చేయటం జరిగిందన్నారు. మరి ముఖ్యంగా రూ.3వేల కోట్లతో హంద్రీనీవా ప్రాజెక్టు మొదటి దశ విస్తరణ పనులను రికార్డు సమయంలో పూర్తిచేసి 3850 క్యూసెక్కుల సామర్థ్యానికి పెంచామన్నారు. కేవలం 190రోజుల్లో 40 టీఎంసీల నీటిని తరలించడం ఓ రికార్డు కాదా అన్నది ఆలోచించాలన్నారు. చంద్రబాబు నాయకత్వంలో 2014 నుండి ఐదేళ్ల తో పాటు ప్రస్తుత ఏడాదిన్నర పాలనలో సుమారు రూ.20వేల కోట్ల రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులకు ఖర్చు చేయగా, జగన్మోహన్ రెడ్డి ఐదేళ్ల దరిద్ర పాలనలో కేవలం రూ.2వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీన్నిబట్టి ఎవరికి రాయలసీమ పైన ప్రేమ ఉంది..? ఎవరు రాయలసీమ ప్రయోజనాలు కాపాడుతున్నారు..? ఎవరు రాయలసీమ ఉజ్వల భవిష్యత్తు గురించి ఆలోచిస్తున్నారు.? ఒకసారి సీమ ప్రజానీకం ఆలోచించుకోవాలన్నారు. వైసీపీ పార్టీ నాయకులు ప్రాంతాలు, కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి కేవలం రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి నీచ, దౌర్భాగ్య,రాజకీయ నేతల పట్ల అప్రమత్తంగా ఉండాలని రాయలసీమ ప్రజానీకానికి ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ యు.హనుమంత రెడ్డి, పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, మాజీ కౌన్సిలర్లు టంకశాల హనుమంతు, గాజుల వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

# మీ భూములకు మరింత భద్రత

## రైతులకు కొత్త పాసు పుస్తకాల పంపిణీలో ఎమ్మెల్యే సిందూర



పుట్టపర్తి, (చైతన్యరథం): నల్లమాడ మండలంలోని వంకరకుంట, గోపేపల్లి గ్రామాల్లో మండల రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, ఆర్డీఓ సువర్ణ చేతుల మీదుగా రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం అమడగూరు మండలం కస్సముద్రం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల భూ హక్కులకు శాశ్వత భద్రత కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, పారదర్శకంగా సాగుతున్న ఈ ప్రక్రియ రైతులకు ఎంతో ఉపయోగకరం అని తెలిపారు. రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాల ద్వారా భూ వివాదాలకు ముగింపు పలికి, రైతులకు న్యాయం చేకూర్చేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకొందన్నారు. పట్టాదారు పాసు పుస్తకాల ద్వారా బ్యాంకు రుణాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా పొందే అవకాశం రైతులకు లభిస్తుందని వివరించారు. మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ రైతు సంక్షేమం, భద్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. మన ఆస్తిపై మనకి మాత్రమే హక్కు ఉండేలా రాజముద్రతో కూడిన పట్టా దారు పాసుపుస్తకాలు ప్రభుత్వం పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని, తమ భూమి యొక్క వివరాలు ఆన్లైన్లో చూసుకునే విధంగా ఇందులో క్యూఆర్ కోడ్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకూ ప్రభుత్వ పథకాలు అందేలా ఈ కొత్త పాసుపుస్తకాన్ని ప్రభుత్వం రూపొందించిందని తెలిపారు. భూమిపై హక్కు ఉన్న ప్రతి రైతు ఎలాంటి వివాదాలు లేకుండా గర్వంగా జీవించేలా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలియజేశారు. ఇలాంటి ప్రభుత్వానికి ప్రజలు ఎల్లవేళలా అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఆర్డీఓ సువర్ణ మాట్లాడుతూ రైతులకు వారి వారి భూములపై వారికి హక్కులు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పట్టాదారు పాసు పుస్తకాలు రైతులకు ఆర్థిక భరోసా కల్పించడంలో కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



"రాష్ట్రస్థాయి నీటి సంరక్షణ - భద్రత, భవిష్యత్తు" కార్యక్రమంలో పాల్గొనడానికి పుట్టపర్తి నియోజకవర్గం నుండి బస్సులో బయల్దేరిన సాగునీటి సంఘాల అధ్యక్షులు, డైరెక్టర్లు. పుట్టపర్తి సత్యమ్మ సర్కిల్ వద్ద జండా ఊపి సాగనంపిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

# అవినీతిపరులు వైసీపీ నేతలు

## కేసీ కెనాల్ 24వ బ్లాకును పరిశీలించిన ఎమ్మెల్యే భూమా

ఆళ్లగడ్డ, (చైతన్యరథం): ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దొర్నిపాడు మండలం కేసీ కెనాల్ 24వ బ్లాక్ వద్ద నీటి లెవెల్స్ పరిశీలించారు. గత ప్రభుత్వంలో అడుగు నీరు అందక చాలా ఇబ్బందులకు గురయ్యారని, కూటమి ప్రభుత్వంలో చివరి ఆయకట్టు వరకు రైతులకు నీరు పుష్కలంగా అందుతుందని అన్నారు. వైసీపీ వాళ్ళు పిచ్చి పట్టినట్టు మాట్లాడుతున్నారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు వయసుకు కూడా విలువ ఇవ్వకుండా, జగన్మోహన్ రెడ్డి ఏం చెప్తే అది మాట్లాడే పనిగా పెట్టుకున్నారన్నారు. ఇదే చంద్రబాబు నాయుడు లేకుంటే రాయలసీమకు ఇలా నీరు వచ్చేదా ముఖ్యంగా ముచ్చుమరి లేకపోతే మన పరిస్థితి ఏంది అంటూ ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో పోలవరం అంటే అర్థం తెలియని వాడు కూడా మంత్రిగా పనిచేశారు, వైసీపీ నాయకులు లిఫ్ట్ ఇరిగేషన్ గురించి ఎవరైతే మాట్లాడుతున్నారో గత ప్రభుత్వంలో మేము 80 శాతం పని పూర్తి చేశామని మాట్లాడుతున్నారు, 3800 కోట్ల రూపాయలు ప్రాజెక్టులో 882 కోట్ల రూపాయలు మీ వైసీపీ నాయకులు వాడుకొని కేవలం మన్ను తీయడం కోసమే ఎన్ని కోట్ల రూపాయలు వాడారు అంటే మీరు ఎంత అవినీతిపరులో అర్థం అవుతుంది.. చంద్రబాబు నాయుడు ప్రజల మనిషి రైతులకు ఎప్పటికీ అందుబాటులో ఉంటూ రైతు సమస్యలను వినే ఏకైక వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు నాయుడు అని వైసీపీ నాయకులకు అందరికీ తెలియజేస్తున్నానన్నారు.



# జగన్ పాలనలో జరిగింది ద్రోహమే!

## జిల్లా టీడీపీ అధ్యక్షుడు పూల నాగరాజు



రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఆపేసారంటూ దుష్ప్రచారం చేస్తున్న వైసీపీ నాయకులు.. గత ఐదేళ్లలో ఏం చేశారో సమాధానం చెప్పాలని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ పూల నాగరాజు గారు డిమాండ్ చేశారు. జోన్-5 కోఆర్డినేటర్ కోవెలమూడి నాని, ఎమ్మెల్యేలు బండారు శ్రావణి గారు, దగ్గుపాటి ప్రసాద్ గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి గారు, ఏడీసీసీ బ్యాంకు ఛైర్మన్ ముంటిమడగు కేశవ రెడ్డి గారు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆలం నరసానాయుడు గారు, టిడిపి నాయకులతో కలిసి ఆయన గార్లదిన్నె మండలంలోని ఎంపీఆర్ డ్యామ్ ను పరిశీలించారు. ప్రస్తుతం ఆ డ్యామ్ లో నీటి నిల్వ ఎంత ఉంది... ఎన్ని ఎకరాలకు సాగునీరు అందుతోందన్న వివరాలను తెలుసుకున్నారు. రాయలసీమ ప్రాంతానికి గతంలో ఎప్పుడూ లేనివిధంగా అత్యధికంగా నీరు అందుతోందన్నారు. ఎక్కడా సాగు, తాగునీటికి ఇబ్బందులు లేకుండా సరఫరా చేస్తున్నారన్నారు. ముఖ్యంగా హంద్రీనీవా కాలువను వెడల్పు చేసి ఇప్పటికే 40 టీఎంసీలకు పైగా నీరు తీసుకొచ్చారన్నారు. ఇంకా నీరు వచ్చే అవకాశం ఉంటుందని చెప్పారు. గత ఐదేళ్లలో హంద్రీనీవా ప్రాజెక్టుకు వైసీపీ ప్రభుత్వం ఎంత ఖర్చు పెట్టిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం రాయలసీమలో ప్రస్తుతం ఉన్న అన్ని నీటిపారుదల ప్రాజెక్టులు, జలాశయాలలో నీరు సంవృద్ధిగా ఉందన్నారు. ఇది నినాదాలకు, నిశ్శబ్దానికి మధ్య జరుగుతున్న పోరాటం కాదని..ఇది ప్రత్యక్షంగా కనిపిస్తున్న నీరు, పనిచేస్తున్న కాలువలు, సాగులో ఉన్న పొలాలకు, రాజకీయంగా సృష్టించబడిన ఆందోళనకు మధ్య ఉన్న వ్యత్యాసం ఉందని పూల నాగరాజు గారు వ్యాఖ్యానించారు.

# కూటమి పాలనలో పులికనుమ పదిలం... జగన్ హయాంలోనే దారుణం!

## మంత్రాలయం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి



మంత్రాలయం, (చైతన్యరథం): నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి రాఘవేంద్ర రెడ్డి పులికనుమ సాగునీటి ప్రాజెక్టును సందర్శించారు. అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ప్రాజెక్టు పురోగతి, నీటి నిల్వలు, రైతులకు అందుతున్న సాగునీటి పరిస్థితులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పులికనుమ ప్రాజెక్టు వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ, రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. గతంలో చంద్రబాబు నాయుడు పాలనలో రాయలసీమ కరువు సమస్యకు శాశ్వత పరిష్కారంగా అనేక కీలక సాగునీటి ప్రాజెక్టులు రూపకల్పన చేసి అమలు చేశారని గుర్తు చేశారు. 19 నెలల కూటమి ప్రభుత్వ పాలనలోనే దాదాపు రూ. 8 వేల కోట్లు రాయలసీమ సాగునీటి ప్రాజెక్టుల కోసం ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా హంద్రీ నీవా ప్రాజెక్టును రూ. 3,870 కోట్లతో పూర్తి చేసి దాదాపు 6 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించడం జరిగిందన్నారు. కేవలం 190 రోజుల్లో 40 టీఎంసీల నీటిని తరలించి రికార్డు సృష్టించామని చెప్పారు. ప్రస్తుతం రాయలసీమలోని మేజర్, మీడియం, మైనర్ రిజర్వాయర్లు కలిపి మొత్తం 464 టీఎంసీల నిల్వ సామర్థ్యానికి గాను 366 టీఎంసీల నీరు నిల్వ ఉండటం కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. చెరువులు, జలాశయాలు జలకళతోకళకళాడుతున్నాయని తెలిపారు. ఇదే సమయంలో వైసీపీ పాలనలో రాయలసీమకు జరిగిన అన్యాయాన్ని రాఘవేంద్ర రెడ్డి వివరించారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో 102 సాగునీటి ప్రాజెక్టులను రద్దు చేసి సీమను ఎడారి చేసే ప్రయత్నం చేశారని ఆరోపించారు. కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర ప్రయోజనాలను జగన్ ప్రభుత్వం గాలికొదిలేసిందన్నారు. తుంగభద్ర డ్యామ్ క్రెస్ట్ గేట్లు దెబ్బతిన్న సమయంలో కూటమి ప్రభుత్వం కేవలం ఐదు రోజుల్లో మరమ్మతులు పూర్తి చేసి సుమారు 40 టీఎంసీల నీటిని కాపాడిందని గుర్తు చేశారు. ఇదే పాలనలో గోదావరి మిగులు జలాలను రాయలసీమకు తీసుకువచ్చే దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పులికిరం ప్రాజెక్టు వంటి సాగునీటి ప్రాజెక్టులు రైతులకు ప్రాణాధారమని, రాయలసీమ భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని సాగునీటి రంగానికి అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్నామని రాఘవేంద్ర రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కోసిగి మండల నాయకులు ముత్తరెడ్డి, కోసిగి మండల అధ్యక్షులు రామిరెడ్డి,మార్కెట్ యార్డ్ ఛైర్మన్ నర్సిరెడ్డి, సొసైటీ ఛైర్మన్ అయ్యన్న, సాతనూరు కోసిగయ్య, హోలగుంద కోసిగయ్య, షోరూం వీరేష్, ఎస్.వీరన్న, దొడ్డి రంగారెడ్డి, గోపాలు చింతకుంట హనుమంతు తెలుగుదేశం కుటుంబ సభ్యులు కూటమి నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# బడ్జెట్‌లో లోపాలను నిలబడి చెప్పగలరా!

## రాహుల్ గాంధీకి నిర్మలా సీతారామన్ సవాల్





మంత్రి నిర్మలా సీతారామన్ సవాల్ విసిరారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సమగ్రంగా లేదని రాహుల్ చేసిన వ్యాఖ్యలపై సీతారామన్ మాట్లాడుతూ, ఆయన చేసిన వ్యాఖ్యలకు ఎటువంటి ఆధారం లేదని అన్నారు. బడ్జెట్లో లోపాలు ఉన్నాయని చేస్తున్న ఆరోపణలను నిరూపించే అంశాలను కాంగ్రెస్ నేత తన ముందు నిలబడి చెప్పగలరా? అని సవాల్ చేశారు. ఆయన చేసిన వ్యాఖ్యలకు తగిన ఆధారాలు చూపించాలన్నారు. తమ ప్రభుత్వం యువత నైపుణ్యం, వ్యవస్థాపకత, కృత్రిమ మేధస్సు వంటి అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై బడ్జెట్‌లో ప్రధానంగా దృష్టి సారించిందని నిర్మలా సీతారామన్ తెలిపారు. దేశంలో అభివృద్ధి చెందుతున్న కార్మిక మార్కెట్ అవసరాలను తీర్చడానికి వ్యవసాయం, గ్రామీణ ఉపాధి, యువతకు ఉపాధి శిక్షణ కేంద్రాలు వంటి వాటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జె రాహుల్ గాంధీ ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ సమగ్రంగా లేదని.. దేశం ఎదుర్కొంటున్న నిజమైన సంక్షోభాలపై దృష్టి సారించలేకపోయిందని పేర్కొన్నారు. యువతకు ఉద్యోగాలు లేవని, తయారీ రంగం పతనమవుతోందని ఆరోపించారు. పెట్టుబడిదారులు పెట్టుబడులను ఉపసంహరించుకుంటున్నారన్నారు. రైతుల ఇబ్బందులు, ప్రపంచ దేశాల నుంచి తగులుతున్న ఎదురు దెబ్బలు వంటి అంశాలను ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.



# జమ్మూకశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

## ఇద్దరు ఉగ్రవాదులను మట్టుబెట్టిన భద్రతా బలగాలు

జమ్మూకశ్మీర్‌లో ఎన్ కౌంటర్ చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఇద్దరు ఉగ్రవాదులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయి. వారు జైషే మహమ్మద్‌కు చెందినవారుగా గుర్తించారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, జైషేకు చెందిన ఇద్దరు ఉగ్రవాదులకు సంబంధించి నిఘా సమాచారం అందింది. దీంతో భద్రతా దళాలు, సీఆర్పీఎఫ్ బలగాలు సంయుక్తంగా గాలింపు చర్యల చేపట్టాయి. ఈ క్రమంలో ఉగ్రవాదులు కాల్పులు జరపడంతో ఎన్ కౌంటర్ ప్రారంభమైంది. అనంతరం మిలిటెంట్లు పారిపోయారు. ఉదంపూర్ ప్రాంతంలోని గుహల్లో వారు ఉన్నట్టు సమాచారం అందడంతో మళ్లీ గాలింపు చేపట్టారు. గుహలో ఉన్న వారిపై కాల్పులు జరపడంతో ఇద్దరు మిలిటెంట్లు హతమయ్యారని వారిలో ఒకరు పాక్ జాతీయుడు కాగా మరొకరు స్థానిక వ్యక్తి అని. పేర్కొన్నారు. వారి నుంచి ఎం4 కార్బైన్ రైఫిల్స్, ఏకే-47 రైఫిల్స్, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

# కార్యకర్తలకు అండగా నిలవడమే కర్తవ్యం

## ఎన్సీపీ (ఎస్పీ)శరద్ పవార్ వెల్లడి



విమాన ప్రమాదంలో మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ కన్నుమూయడంతో ఆ రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ను ఉద్దేశిస్తూ ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరత్ పవార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్సీపీ రెండు వర్గాల విలీనం చర్చల్లో సీఎం పాల్గొనలేదని, దీనిపై మాట్లాడే హక్కు ఆయనకు ఎక్కడిదీ అంటూ ప్రశ్నించారు. ఇటీవల ఎన్సీపీ వర్గాల విలీనంపై సీఎం చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. అన్ని విషయాలపై అజిత్ తనతో చర్చించేవారని, పార్టీ విలీనం నిజమైతే ఎన్డీయే వీడేవారని తెలిపారు. కానీ అలా జరగలేదంటూ, అజిత్ మరణానంతరం పార్టీ విలీనమంటూ ప్రచారం చేస్తున్నారని వ్యాఖ్యనించారు. దీనిపై తాజాగా శరద్ పవార్ స్పందించారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, "ఎన్సీపీ రెండు వర్గాల విలీనంపై అజిత్ సానుకులంగా ఉండేవారు. గత రెండు నెలలుగా మా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జయంతాపాటిల్‌తో చర్చలు జరుపుతున్నారు. ఈ చర్చల్లో సీఎం పాల్గొనలేదు. మరి ఈ వ్యవహారంలో జోక్యం చేసుకునే హక్కు ఆయనకు ఎక్కడిదీ?" అంటూ ప్రశ్నించారు. అజిత్ ఆకాల మరణంతో తమ కుటుంబంలో విషాదం నెలకొందన్నారు. డిప్యూటీ సీఎంగా సునేత్రా పవార్ బాధ్యతలు స్వీకరించడాన్ని స్వాగతిస్తున్నామని, ప్రస్తుతం రాజకీయాలపై చర్చించే సమయం కాదన్నారు. తమకు మద్దతుగా నిలిచిన కార్యకర్తలకు అండగా నిలవడమే పార్టీ ముందున్న కర్తవ్యమన్నారు.

## ఇండిగో విమానాల షెడ్యూల్‌లో సర్దుబాటు

దూరప్రాంతాలకు వెళ్లే తమ విమానాల షెడ్యూల్‌లో సర్దుబాటు చేయనున్నట్లు ఇండిగో విమానయాన సంస్థ ప్రకటించింది. ఈ నెల 17వ తేదీనుంచి తదుపరి నోటీసులు జారీ చేసేవరకు డెన్మార్క్ రాజధాని కోపెన్ హేగన్‌కు విమాన సర్వీసులు నిలిపివేయనున్నట్లు వెల్లడించింది. అదేవిధంగా ఈ నెల 7 నుంచి ఢిల్లీ-మాంచెస్టర్, 9 నుంచి దిల్లీ- లండన్ హీత్రూ మార్గాల్లో సర్వీసులను తగ్గించనున్నట్లు పేర్కొంది."భౌగోళిక రాజకీయ పరిస్థితుల వల్ల గగనతలంలో ఆంక్షలు నిరంతరం మారుతున్నాయి. భారత్ తోపాటు విదేశాల్లోని విమానాశ్రయాల్లో రద్దీ నెలకొంటోంది. దీంతో విమాన ప్రయాణ సమయం భారీగా పెరుగుతోంది. ఫలితంగా సంస్థకు చెందిన వైడ్ బాడీ విమానాల (787-9) షెడ్యూళ్లపై తీవ్ర ఒత్తిడి నెలకొంది. దీంతో దూరప్రాంత విమానాల షెడ్యూల్లో సర్దుబాటు నిర్ణయం తీసుకున్నాం. వాస్తవానికి ఈ ఏడాది వేసవి షెడ్యూల్లో ఈ చర్యలు చేపట్టాలని భావించాం. కానీ, మిగతా దూరప్రాంత విమానాల కార్యకలాపాలు సాఫీగా, స్థిరంగా నడిచేలా చూసేందుకు ముందుగానే అమలు చేస్తున్నాం." అని ఇండిగో ఓ ప్రకటనలో తెలిపింది.

# భారత్ ప్రయోజనాలే ప్రధానం

## కేంద్ర మంత్రి పీయూష్ గోయల్



అమెరికాతో వాణిజ్య ఒప్పందం చేసుకున్నప్పటికీ వ్యవసాయం, పాడి రంగాల్లో భారత్ తన ప్రయోజనాలను వీడలేదని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. దేశంలోని ముఖ్యమైన రంగాల్లో దేనినీ విస్మరించలేదన్నారు. ఇరుదేశాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని దౌత్య సంబంధాలపై ఒప్పందాలు చేసుకున్నామన్నారు. ఇందులో భాగంగా 140 కోట్ల మంది దేశ ప్రజల ఇంధన భద్రతకు ప్రాధాన్యం ఇచ్చామన్నారు. ఏడాది పాటు అమెరికాతో పలుమార్లు చర్చలు జరిపిన అనంతరం దీనిపై ట్రంప్ ప్రకటన వెలువరించారని తెలిపారు. భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై లోక్‌సభలో మాట్లాడుతూ పీయూష్ గోయల్ ఈ వ్యాఖ్యలు చేశారు. అగ్రరాజ్యంతో ఒప్పందం వల్ల భారత్‌లో తయారీదారులు, ఎగుమతిదారులు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు బలపడతారని గోయల్ పేర్కొన్నారు. తోలు ఉత్పత్తులు, సేంద్రియ రసాయనాలు, రబ్బరు ఉత్పత్తులు, యంత్రాలు, విమాన తయారీ రంగంలోని కార్మికులకు మరిన్ని అవకాశాలు లభిస్తాయని వెల్లడించారు. చైనా, బంగ్లాదేశ్, మలేసియా, కంబోడియా, వియత్నాంల కన్నా తక్కువ సుంకాలే మనకు అమలు కానున్నాయని పేర్కొన్నారు. దీనిపై త్వరలో రెండు దేశాలు సంయుక్త ప్రకటన చేయనున్నాయని, అందులో మరిన్ని వివరాలు వెల్లడవుతాయని అన్నారు.

# గజియాబాద్‌లో ఘాతుకం

## ఆన్‌లైన్ గేమ్‌కు బానిసలుగా మారి ముగ్గురు అక్కాచెల్లెళ్ల ఆత్మహత్య



ఆన్లైన్ గేముకు బానిసలైన గజియాబాద్‌లో ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఆత్మహత్య చేసుకోవడం దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ ఘటనకు కొరియన్ గేమింగ్ యాప్‌నకు సంబంధం ఉందని తెలుస్తోంది. ఆ ఆన్లైన్ ఆటలో ఆత్మహత్యే చివరి టాస్క్ అని బాలికల తండ్రి మీడియాకు వెల్లడించారు. "రెండున్నరేళ్లుగా మా ముగ్గురు పిల్లలు ఈ గేమ్ ఆడుతున్నారు. దీంతో వీరు క్రమక్రమంగా కుటుంబానికి దూరమవుతూ వచ్చారు. ఎప్పుడూ ఫోన్లు పట్టుకొని వారి గదుల్లోనే ఉండేవారు. వారిలో ఒకరు ఇన్‌స్ట్రక్టర్‌గా ఉంటే.. మిగతా ఇద్దరు ఆదేశాలు పాటించేవారు. వారి ఫోన్లలో చివరి టాస్క్ సూసైడ్ అని ఉందని దర్యాప్తు అధికారులు మాకు చెప్పారు" అని మీడియాకు వెల్లడించారు. ఆ బాలికలు కింద పడిపోవడాన్ని తాను ప్రత్యక్షంగా చూసినట్లు పక్క ఫ్లాట్ వ్యక్తి వెల్లడించారు. రెండు గంటల సమయంలో నేను నిద్ర పోవడానికి ముందు బాల్కనీలోకి వచ్చాను. అప్పుడు ఆ అక్కాచెల్లెళ్లు బాల్కనీలోనే ఉన్నారు. కానీ అక్కడ కూర్చున్నది ఎవరో నాకు అర్థం కాలేదు. వారు దూకేందుకు ప్రయత్నిస్తున్నట్టు అనిపించింది. తొలుత ఒక అమ్మాయి రెయిలింగ్‌పై కూర్చున్న మరో అమ్మాయిని తోసింది. భార్యాభర్తలేమో అనుకున్నాను. నేను ఆ ఇంటి సభ్యులను అప్రమత్తం చేసేలోపే ఒకరి తర్వాత ఇంకొకరు దూకారు. వెంటనే నేను పోలీసులు, అంబులెన్సు ఫోన్ చేశాను. కానీ అంబులెన్స్ గంట తర్వాత వచ్చింది." అని ఆ వ్యక్తి వెల్లడించారు. ఈ ఆత్మహత్యకు ముందు ముగ్గురు బాలికలు తమ గదిలోకి వెళ్లి బోల్ట్ పెట్టుకున్నారు. తర్వాత గది నుంచి బాల్కనీకి వచ్చి ఒకరి తర్వాత ఒకరు కిందకు దూకేశారు. వారి కేకలు, వారు నేలపై పడిన శబ్దాలతో అపార్ట్మెంట్లోని వారు, సెక్యూరిటీ పరిగెత్తుకు వచ్చారు. శబ్దం వచ్చిన వైపు వెళ్లగా ముగ్గురు నేలపై రక్తపుమడుగులో కనిపించారు.

# ముగియనున్న అమెరికా-రష్యా అణ్వాయుధ ఒప్పందం



అమెరికా-రష్యా అణ్వాయుధ నియంత్రణ ఒప్పందం ఫిబ్రవరి 5 ముగియనుంది. దీంతో అణ్వాయుధ నిల్వలపై ఉన్న పరిమి తులు తొలగిపోనున్నాయి. ఈ ఒప్పందం ముగింపు అనేది అణ్వా యుధ పోటీకి దారితీయొచ్చనే భయాలు మొదలవుతున్నాయి. అయితే, అమెరికా ఈ ఒప్పందాన్ని కొనసాగించేందుకు ముందు కొస్తే.. తాము కూడా మరో ఏడాది పాటు దీనికి కట్టుబడి ఉంటామని రష్యా అధ్యక్షుడు ఇటీవల ప్రకటించారు. కానీ, ట్రంప్ యంత్రాంగం నుంచి ఎటువంటి ప్రకటన రాలేదు. దీనిపై సరైన సమయంలో అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయం తీసుకుంటారని వైట్ హౌస్ వర్గాలు ప్రకటించాయి.

**నాటి ఒప్పందం..**

అణ్వాయుధ నిల్వలకు సంబంధించి 1972లో అమెరికా అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్, సోవియట్ నేత బ్రెజ్నెవ్ల మధ్య తొలిసారి ఒప్పందం జరిగింది. అయితే, 2001లో అధ్యక్షుడు జార్జ్ డబ్ల్యూ బుష్ సమయంలో అమెరికా బయటకు వచ్చింది. మళ్లీ 2010లో అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామా, రష్యా అధ్యక్షుడు దిమిత్రి మెద్వెదేవ్ల మధ్య 'న్యూ స్టార్ట్' పేరుతో ఒప్పందం కుదిరింది. దీని ప్రకారం.. ఇరుదేశాలూ 700 కన్నా ఎక్కువ క్షిపణులు, యుద్ధ విమానాలపై 1550 కన్నా ఎక్కువ అణ్వస్త్రాలను వినియోగానికి సిద్ధంగా ఉంచకూడదు. ఒకరి అణు కేంద్రాలను మరొకరు తనిఖీ చేసుకోవచ్చు. అయితే ఇది 2021లోనే ముగియాల్సి ఉన్నప్పటికీ ఐదేళ్ల పాటు పొడిగించారు.

**విఫలమైతే విస్తరణే..**


తాజాగా అది ఫిబ్రవరి 5తో ముగియనుంది. 35 ఏళ్లలో తొలిసారి ఇలాంటి పరిస్థితి రావడంతో అణ్వాయుధాల సంఖ్యను పెంచుకునే అవకాశం లభిస్తుందనే ఆందోళన మొదలైంది. ఈ పరిస్థితి రష్యా, అమెరికా మధ్య అణ్వాయుధ పోటీకి దారితీయడం తో పాటు ప్రపంచవ్యాప్తంగా అస్థిరత, 'అణు' ఘర్షణల ముప్పును పెంచుతుందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఒప్పందం కొనసాగింపు పై ఇరుపక్షాలు అంగీకరించడంలో విఫలమైతే.. అణ్వాయుధ విస్తరణ భారీగా పెరిగే అవకాశం ఉందని అమెరికాలోని ఆయుధ నియంత్రణ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డారిల్ కింబాల్ పేర్కొన్నారు. అమెరికా అణు నిల్వలపై పరిమితులు లేకుంటే ప్రమాదకరమైన ప్రపంచమే అవుతుందని క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ ఇటీవల హెచ్చరించారు. తమ జాతీయ ప్రయోజనాలను రక్షించుకునేందుకు అన్ని మార్గాలను (అణ్వాయుధాలను ఉద్దేశిస్తూ) ఉపయోగించడానికి రష్యా సిద్ధంగా ఉందని అధ్యక్షుడు పుతిన్ ఉక్రెయిన్‌పై దండయాత్ర మొదలుపెట్టినప్పటి నుంచి చెబుతున్న సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన ఓ ఆర్డర్‌పై 2024లో ఆయన సంతకం కూడా చేశారు. అయితే, న్యూస్టార్ట్ ఒప్పందం పరిమితులపై ఇరు పక్షాలు చర్చించేందుకు అనుగుణంగా దీనిని మరో ఏడాది పొడిగించేం దుకు సిద్ధంగా ఉన్నామని పుతిన్ ప్రకటించిప్పటికీ అమెరికా నుంచి ఎటువంటి ప్రకటన రాలేదు.

# మీరు నవ్వడం ఎప్పుడూ చూడలేదు..

***- జర్నలిస్ట్‌పై ట్రంప్ ఆగ్రహం***



సీఎన్ఎన్ ఛానల్‌కు చెందిన ఓ మహిళా రిపోర్టర్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్ష భవనంలోని ఓవల్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సీఎన్ఎన్ ఛానెల్‌కు చెందిన కైట్లాన్ కొల్లిన్స్ అనే మహిళా జర్నలిస్ట్‌పై ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నువ్వు ఒక చెత్త రిపోర్టర్'వి అంటూ విమర్శించారు. 'నేను గత పదేళ్ళుగా మిమ్మల్ని చూస్తున్నాను. మీరు నవ్వడం ఇప్పటివరకు ఒక్కసారి కూడా చూడలేదు. మీలాంటి రిపోర్టర్ల వల్లనే సీఎన్ఎన్ రేటింగ్ పడిపోతోంది. మీరు నిజాలు ఎప్పుడూ చెప్పరు. ఆ విషయం మీకు కూడా తెలుసు. అందుకే మీరు ఎప్పుడూ సీరియస్‌గా ఉంటారు. ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో నా పేరుతో పాటు చాలా మంది పేర్లను కుట్ర పూరితంగా విడుదల చేశారు. అలాంటి వాటి గురించి కాకుండా దేశం మొత్తం గురించి ఆలోచిస్తే మంచిది' అని ట్రంప్ పేర్కొ న్నారు. ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఎప్‌స్టీన్ ఫైల్స్ కుంభకోణం దర్యాప్తునకు సంబంధించిన ఫైల్స్‌ను అమెరికా న్యాయశాఖ తాజాగా విడుదల చేసింది. ఈ ఫైల్స్‌లో అమెరికా అధ్యక్షుడు బిల్ క్లింటన్, మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, ఎలన్ మస్క్, పాప్ స్టర్ మైఖేల్ జాక్సన్‌ల ప్రస్తావన, వారి ఫొటోలు బయ టపడ్డాయి. ఆ ఫైల్స్‌లో డొనాల్డ్ ట్రంప్ పేరు కూడా ఉన్నట్టు వార్తలు వచ్చాయి. తాజాగా జరిగిన విలేకరుల సమావేశంలో ట్రంప్‌ను దీని గురించే జర్నలిస్ట్ ప్రశ్నించారు.



# ఉక్రెయిన్‌పై దాడులు తీవ్రతరం

***ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ఆగ్రహం***

అమెరికా మధ్యవర్తిత్వంతో అబుదాబిలో ఉక్రెయిన్‌తో శాంతి చర్చలు పున:ప్రారంభం కాబోతున్న దశలో రష్యా మరోసారి దాడులకు పాల్పడింది. రష్యా తమపై 450 దీర్ఘశ్రేణి డ్రోన్‌లతో పాటు భిన్న రకాలైన 70 క్షిపణుల్ని ప్రయోగించిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ప్రకటించారు. నాటో కూటమి సెక్రటరీ జనరల్ మార్క్ రుట్ ఉక్రెయిన్ పర్యటనకు ఒకరోజు ముందు కీవ్‌పై ఈ దాడి జరగడం గమనార్హం. అబుదాబిలో ఉక్రెయిన్-రష్యా మధ్య శాంతి చర్చలు బుధవారం పున:ప్రారంభం కాబోతున్నాయి. ఈ చర్చలకు సిద్ధమవుతూనే ఉక్రెయిన్‌పై రష్యా దాడికి దిగింది. ఉక్రెయిన్‌లోని ఐదు ప్రాంతాలపై రష్యా ఏక కాలంలో దాడులకు పాల్పడిందని, ఈ సంవత్సరం తమ విద్యుత్ నెట్‌వర్క్‌పై జరిగిన అతి పెద్ద దాడి ఇదేనని ప్రైవేట్ విద్యుత్ సంస్థ డీటెక్ పేర్కొంది. మరోవైపు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ కూడా ఈ దాడులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉక్రెయిన్‌లో విద్యుత్ సదుపాయాలనే లక్ష్యంగా చేసుకుని దాడు లు చేశారని, ప్రజలకు వేడిని, వెలుగును అందించే విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగించేందుకే రష్యా ఈ దాడులకు పాల్పడిందని జెలెన్‌స్కీ ఆరోపించారు. తమకు గగనతల రక్షణ సాధనాలను సరఫరా చేయాలని, దాడులను ఆపేలా రష్యాపై ఒత్తిడి తీసుకురావాలని మిత్ర దేశాలను కోరారు.

# లిబియా మాజీ నేత గడాఫీ కుమారుడి హత్య..



లిబియా ఒకప్పటి నియంత గడాఫీ కుమారుడు సయిఫ్ అల్ ఇస్లాం (53) హత్యకు గురవడం సంచలనంగా మారింది. గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు ఇంట్లోకి చొరబడి సయిఫ్‌ను కాల్చి చంపారు. ఈ విషయాన్ని సయిఫ్ సలహాదారుడు మీడియాకు వెల్లడించారు. గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు జింటాన్‌లోని గడాఫీ ఇంట్లోకి ఆయుధాలతో చొరబడ్డారని సయిఫ్ సలహాదారుడు వెల్లడించారు. ఇంట్లోని నిఘా కెమెరాలను ధ్వంసం చేసి, సయిఫ్‌ను కాల్చి చంపారని తెలిపారు. అయితే ఈ హత్య వెనుక ఎవరున్నారనే విషయంలో ఇప్పటివరకు క్లారిటీ రాలేదు. గడాఫీ మరణం తర్వాత సయిఫ్ లిబియా రాజకీయాల్లో చురుగ్గా ఉన్నారు. 2021లో లిబియా అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేయనున్నట్టు సయిఫ్ ప్రకటించారు. అయితే పలు కారణాల వల్ల ఆ ఎన్నికలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. కాగా, కొన్ని రోజుల ముందు తన భద్రత గురించి స్నేహితుడి వద్ద సయిఫ్ ఆందోళన వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. భయపడినట్టుగానే ఆయనను కొందరు దుండగులు హత్య చేసి చంపేశారు.

# విమానంలో అర్ధనగ్నంగా యువకుడి వీరంగం

***అత్యవసర ల్యాండింగ్.. అదుపులోకి తీసుకున్న పోలీసులు***



సాధారణంగా బస్సులు, రైళ్లలో ప్రయాణికుల మధ్య వివాదాలు చూస్తుంటాం. కానీ, గాల్లో ప్రయాణించే విమానంలో ఓ యువకుడు సృష్టించిన బీభత్సం ప్రయాణికులను వణికించింది. బట్టలు విప్పేసి అర్ధనగ్నంగా సీట్లపైకి దూకుతూ సదరు యువకుడు చేసిన రచ్చతో విమానంలో ప్రయాణికులు భయ భ్రాంతులకు గురయ్యారు. విమానాన్ని అత్యవసరంగా ల్యాం డింగ్ చేయాల్సి వచ్చింది. వియత్నాంలోని సహా ట్రాంగ్ నుంచి బ్యాంకాక్ బయలుదేరిన 'ఎయిర్ ఏషియా' అంతర్జాతీయ విమానంలో ఈ ఘటన చోటు చేసుకుంది. విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ఒక యువకుడు ఊహించని విధంగా ప్రవర్తించాడు. అందరూ చూస్తుండగానే తన బట్టలు విప్పడం మొదలుపెట్టాడు. అది చూసి షాక్ తిన్న సిబ్బంది వెంటనే అత న్ని వారించగా, వారిపై గొడవకు దిగాడు. అంతటితో ఆగకుం డా సీట్లపై నుంచి దూకుతూ తోటి ప్రయాణికులను భయ భ్రాంతులకు గురి చేశాడు.

**అత్యవసర ల్యాండింగ్..**

యువకుడి విపరీత చేష్టల వల్ల పరిస్థితి చెయ్యి దాటిపోతోందని గ్రహించిన పైలట్లు, సిబ్బంది వెంటనే విమానాన్ని ఎమర్జెన్సీ ల్యాండింగ్ చేశారు. విమానం భూమిపై ల్యాండ్ కాగానే, ఆ యువకుడు బయటకు పరిగెత్తాడు. అప్రమత్తమైన పోలీసులు అతన్ని వెంబడించి అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

స్పోర్ట్స్
చైతన్యరథం



## అండర్ 19 వన్డే ప్రపంచకప్..

# ఫైనల్‌కు దూసుకెళ్లిన భారత్

### ఆఫ్ఘాన్‌పై 311 పరుగుల లక్ష్యం ఉఫ్

అండర్-19 వన్డే ప్రపంచ కప్‌లో ఫైనల్‌కు యువ భారత్ దూసుకెళ్లింది. అఫ్ఘానిస్థాన్‌తో జరిగిన సెమీ ఫైనల్-2లో టీమిండియా ఏడు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. అఫ్గాన్ నిర్దేశించిన 311 పరుగుల భారీ టార్గెట్‌ని భారత్ 41.1 ఓవర్లలోనే ఛేదించింది. ఓపెనర్ అరోన్ జార్జి (115) సెంచరీతో చెలరేగాడు. మరోఓపెనర్ వైభవ్ సూర్యవంశీ (68; 33 బంతులు) విధ్వంసం సృష్టించగా.. కెప్టెన్ ఆయుష్ మాత్రే (62), విహాన్ మల్హోత్రా (38ని) రాణించారు. శుక్రవారం (ఫిబ్రవరి 6) జరగనున్న ఫైనల్‌లో భారత్, ఇంగ్లాండ్ తలపడనున్నాయి. సెమీ ఫైనల్-1లో ఆస్ట్రేలియాపై ఇంగ్లాండ్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. హరారే వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన అఫ్గాన్ నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 310 పరుగుల భారీ స్కోర్ చేసింది. అఫ్గాన్ బ్యాటర్లలో ఫైజల్ షినోజాదా (110), ఉజైరుల్లా (101) సెంచరీలు బాదారు. షినోజాదా, ఉజైరుల్లా మూడో వికెట్‌కు 148 పరుగుల భాగస్వా మ్యం (130 బంతుల్లో) నెలకొల్పారు. ఓపెనర్లు ఉస్మాన్ సాదత్ (39), ఖలీద్ అహ్మద్జాయ్ (31) ఫర్వాలేదనిపించారు. ఈ ఐసీసీ టోర్నీలో ఆది నుంచి యువ భారత్ అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. ఇదే దూకుడు ఫైనల్ వరకు కంటిన్యూ చేస్తే విశ్వ విజేతగా నిలవడం ఖాయం.



# భారత్‌తో మ్యాచ్ బహిష్కరించిన పాక్..



టీ20 ప్రపంచ కప్ 2026 మరో మూడురోజుల్లో ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నీకి భారత్-శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్య మిస్తున్నాయి. అయితే బంగ్లాదేశ్‌ను టోర్నీ నుంచి తప్పించడంతో.. ఆ దేశానికి మద్దతుగా పాకిస్థాన్ కూడా ప్రపంచ కప్ నుంచి వైదొలగాలనుకుంది. పాక్ ప్రభుత్వం నిర్ణయం మేరకు టోర్నీలో పాల్గొంటాం కానీ గ్రూప్ స్టేజిలో భారత్‌తో జరిగే మ్యాచును బహిష్కరిస్తున్నట్లు పీసీబీ తెలిపింది. ఈ నేపథ్యంలో భారత్-పాక్ మ్యాచ్‌పై అనిశ్చితి నెలకొంది. ఈ అంశంపై టీమిండియా హెడ్ కోచ్

### గంభీర్ స్పందనిదే!

గౌతమ్ గంభీర్‌కు ప్రశ్న ఎదురైంది. నేడు భారత్-సౌతాఫ్రికా జట్ల మధ్య వార్మప్ మ్యాచ్ జరగనుంది. దీనికి కోసం గౌతీ ముంబై బయలుదేరాడు. ఈ సందర్భంగా విమానాశ్రయంలో విలేకరులు గంభీర్‌ను పాక్ వివాదంపై ప్రశ్నలు సంధించారు. కాగా అతడు సమాధానం ఇవ్వడానికి నిరాకరించాడు. టీ20 ప్రపంచ కప్‌లో పాల్గొనడానికి పాకిస్థాన్ జట్టుకు అక్కడి ప్రభుత్వం అనుమతి ఇచ్చి నప్పటికీ.. భారత్‌తో మ్యాచ్‌కు మాత్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. భారత్, పాకిస్థాన్ జట్లు గ్రూప్ ఏలో అమెరికా, నెదర్లాండ్స్, నమీబి యాతో కలిసి ఉన్నాయి. ఫిబ్రవరి 7న కొలంబోలో పాకిస్థాన్-నెదర్లాండ్స్ మధ్య టోర్నీ ఆరంభ మ్యాచ్ జరగనుండగా అదే రోజు భారత్.. అమెరికాతో తలపడనుంది. పాక్ తన నిర్ణయాన్ని వెన క్కి తీసుకుని టీమిండియాతో మ్యాచ్ ఆడాలని పీసీబీకి పలు మార్లు ఐసీసీ హెచ్చరికలు జారీ చేసింది. రెవెన్యూ పరంగా భార త్, పాక్ మ్యాచ్‌కు ప్రాధాన్యమున్న విషయం తెలిసిందే.



# ప్లేయర్లు ఆడొద్దని బోర్డు చెప్పడం

### *సమంజసం కాదు: కపిల్ దేవ్*

టీ20 ప్రపంచ కప్ 2026లో భారత్‌తో మ్యాచ్‌ను పాకిస్థాన్ బహిష్కరించిన విషయం తెలిసిందే. ఈ అంశం ప్రస్తుతం తీవ్ర చర్చకు దారి తీసింది. టోర్నీలో పాల్గొంటాం కానీ భారత్‌తో మాత్రం ఇప్పుడే కాదు ఇంకెప్పుడు మ్యాచులు ఆడబోమని పీసీబీ ప్రకటించింది. దీనిపై ఐసీసీ తీవ్రంగా స్పందించి పాకిస్థాన్ బోర్డును హెచ్చరించినా.. ఆ దేశం మొండి వైఖరినే ప్రదర్శిస్తోంది. గ్రూప్ స్టేజిలో భారత్-పాక్ మ్యాచ్ కొలంబో వేదికగా ఫిబ్రవరి 15న జరగాల్సి ఉంది. అయితే పాకిస్థాన్ నిర్ణయాన్ని టీమిండియా మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ తప్పు బట్టాడు. 'ఒకవేళ ఈ నిర్ణయం ఆటగాళ్లు తీసుకుంటే వాళ్లు ముందకు వచ్చి చెప్పొచ్చు. కానీ ఆటగాళ్లు ఆడకూడదని బోర్డు నిర్ణయం తీసుకుంటే దేశ ప్రతిష్ఠ దెబ్బతింటుంది. ఈ నిర్ణయం పాక్ ప్రగతికి ఏ మాత్రం దోహదపడదు. వారు పాక్ క్రికెట్‌ను చంపేస్తున్నారు. ప్రపంచ కప్ ఆడకుండా క్రికెటర్లను అడ్డు కోవడం సమంజసం కాదు. వారి సొంత ఆటగాళ్లకే వారు అన్యాయం చేసినట్లవుతుంది' అని కపిల్ దేవ్ పేర్కొన్నాడు. ఒకవేళ గ్రూప్ స్టేజిలో పాక్.. భారత్‌తో మ్యాచ్ ఆడకుంటే నెట్ రన్ రేట్ పరంగా వెనకబడుతుంది. మ్యాచ్ పాయింట్లు కూడా భారత్‌కు వస్తాయి. దీంతో మెగా టోర్నీలో పాక్ ముందుకుసాగలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఆర్థికపరంగానూ పాక్ క్రికెట్ బోర్డు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉంది. ఈ వైఖరినే కొనసాగిస్తే పాక్.. ఐసీసీ నుంచి నిషేధాన్ని కూడా ఎదుర్కోవాల్సి వస్తుంది.

# బీసీసీఐ చేస్తే ఒప్పు.. పీసీబీ చేస్తే తప్పా?

### పాక్ మాజీ క్రికెటర్ బాసిత్ అలీ వివాదాస్పద వ్యాఖ్యలు




టీ20 ప్రపంచ కప్ 2026లో పాకిస్థాన్ వివాదం వేళ ఆ దేశ మాజీ క్రికెటర్ బాసిత్ అలీ వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడు. బంగ్లాదేశ్‌ను ఈ టోర్నీ నుంచి తప్పించడంతో దానికి మద్దతుగా పాక్.. భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరించిన విషయం తెలిసిందే. తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేదంటే తీవ్ర పరిణా మాలు ఎదుర్కోవాల్సి వస్తుందంటూ ఐసీసీ హెచ్చరించింది. ఐసీసీ మాట వినకపోతే పీసీబీపై నిషేధం పడుతుందని వార్తలు వచ్చాయి. ఈ నేపథ్యంలో బాసిత్ అలీ ఈ వార్తలపై స్పందించి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశాడు. 'భారత జట్టే ఈ సంప్రదాయాన్ని మొదలు పెట్టింది. పాకిస్థాన్ వేదికగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఆడేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడం లేదని అప్పట్లో బీసీసీఐ చెప్పింది. ఇప్పుడు మా ప్రభుత్వం భారత్‌తో ఆడొద్దని చెబుతోంది. భారత ప్రభుత్వం మాట బీసీసీఐ విన్నప్పుడు.. పాక్ ప్రభుత్వం మాట పీసీబీ వినకూడదా? వాళ్లు చేస్తే ఒప్పు.. మేం చేస్తే తప్పా. 1996 ప్రపంచ కప్‌లో భద్రతా కారణాల వల్ల ఆస్ట్రేలియా-వెస్టిండీస్ జట్లు శ్రీలంకతో ఆడటానికి నిరాకరించాయి. 2003 ప్రపంచ కప్‌లో ఇంగ్లండ్, న్యూజిలాండ్ జట్లు కొన్ని మ్యాచులను బహిష్కరించాయి. ఆ సమయంలో ఆ జట్ల పాయింట్లలో మాత్రమే కోత విధించారు. ఎలాంటి నిషేధం విధించలేదు. కానీ ఇప్పుడు పాకిస్థాన్ జట్టుపై నిషేధం విధిస్తామని హెచ్చరిస్తున్నారు. మీకు దమ్ముంటే ఉంటే పాక్‌పై నిషేధం విధించండి. ఐసీసీ ఇప్పుడు పీసీబీ నుంచి లిఖిత పూర్వక వివరణ అడుగుతోంది. కానీ ఛాంపియన్స్ ట్రోఫీ సమయంలో పాకిస్థాన్‌కు రాబోమని ఐసీసీకి బీసీసీఐ లిఖిత పూర్వక హామీ ఇచ్చిందా? భారత క్రికెట్ బోర్డును అడగని ప్రశ్నను పీసీబీని ఎందుకు అడుగుతున్నారు?' అని బాసిత్ అలీ ఆగ్రహం వ్యక్తం చేశాడు.

## ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్..

# అభిషేక్ అగ్రస్థానం

### 32వ స్థానానికి ఎగబాకిన ఇషాన్ కిషన్




పొట్టి ప్రపంచ కప్ 2026 ముంగిట ఐసీసీ తాజాగా టీ20 ర్యాంకింగ్స్ జాబితాను వెల్లడించింది. తన విధ్వంసకర బ్యాటిం గ్‌తో గత కొంతకాలంగా అగ్రస్థానంలో కొనసాగుతున్న టీమిండి యా స్టార్ బ్యాటర్ అభిషేక్ శర్మ.. తన స్థానాన్ని నిలబెట్టు కున్నాడు. ఇటీవలే న్యూజిలాండ్‌తో జరిగిన ఐదు టీ20 సిరీస్‌లో రెండు మ్యాచుల్లో విఫలమై పాయింట్లు కోల్పోయిన ప్పటికీ.. 917 పాయింట్లతో అగ్రస్థానం అభిషేక్ శర్మకే దక్కింది. ఈ జాబితాలో అభిషేక్ శర్మ తర్వాత 834 పాయింట్లతో ఫిల్ సాల్ట్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. మూడో స్థానంలో జోస్ బట్లర్ 769 పాయింట్లతో ఉన్నాడు. కాగా టీమిండియా ప్లేయర్లు తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్ కూడా టాప్ 10లో చోటు సంపాదించు కోవడం విశేషం. అయితే న్యూజిలాండ్‌తో జరిగిన ఐదు టీ20ల సిరీస్‌కు దూరమైన తిలక్ వర్మ.. తాజా ర్యాంకింగ్స్‌లో నాలుగో స్థానానికి పడిపోయాడు. గత నెలలో సర్జరీ కారణంగా జట్టుకు దూరమైన తిలక్ వర్మ ప్రస్తుతం పూర్తిగా కోలుకున్నాడు. అమెరికాతో భారత్ 'ఏ' జట్టు ఆడనున్న వార్మప్ మ్యాచ్‌లో ఫిట్‌నెస్ నిరూపించుకున్న అనంతరం ప్రధాన జట్టుతో చేరనున్నాడు. సరైన సమయంలో ఫామ్‌లోకి వచ్చిన భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కూడా తాజా ర్యాంకింగ్స్‌లో మెరుగయ్యాడు. సూర్య ఆరో స్థానానికి ఎగబాకి 728 రేటింగ్ పాయింట్లు సాధించాడు.

**ఇషాన్ కిషన్ విధ్వంసం**

టీమిండియా స్టార్ బ్యాటర్ వికెట్ కీపర్ ఇషాన్ కిషన్ తాజా ఐసీసీ ర్యాంకింగ్స్‌లో మెరుపు వేగంగా దూసుకొచ్చాడు. న్యూజి లాండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో సెంచరీ సాధించిన ఇషాన్.. ఏకంగా 32 స్థానాలు ఎగబాకి 32వ ప్లేస్‌కి చేరుకున్నాడు. ప్రపంచ కప్ గ్రూప్ దశలో భారత తుది జట్టులో చోటు దక్కితే వచ్చే రెండు వారాల్లోనే ఇషాన్ టాప్ 10లోకి చేరే అవకాశాలు ఉన్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

చైతన్య రథం సినిమా

గురువారం 5 ఫిబ్రవరి 2026


# దురంధర్ సారాకు మెగా ఆఫర్

## చిరంజీవి కూతురిగా నటించే అవకాశం

బాలీవుడ్‌లో తెరకెక్కిన 'ధురంధర్' చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషనల్ హిట్‌గా నిలిచిందో అందరికీ తెలిసిందే. ఈ సినిమాలో రణ్‌వీర్ సింగ్ హీరోగా నటించగా అందాల భామ సారా అర్జున్ హీరోయిన్‌గా పరిచయం అయ్యింది. చైల్డ్ ఆర్టిస్ట్‌గా పలు సినిమాలు చేసిన సారా అర్జున్ ఈ సినిమాతో అదిరిపోయే ఎంట్రీ ఇచ్చింది. ఇక ఇప్పుడు వరుసగా బ్యాక్ టు బ్యాక్ చిత్రాల్లో నటిస్తోంది ఈ బ్యూటీ. ఇప్పటికే టాలీవుడ్ దర్శకుడు గుణశేఖర్ డైరెక్షన్‌లో 'యుఫోరియా' అనే సినిమాలో సారా నటిస్తోంది. ఈ చిత్రం ఫిబ్రవరి 6న గ్రాండ్ రిలీజ్‌కు రెడీ అయింది. అయితే, ఇప్పుడు మరో గోల్డెన్ ఛాన్స్ కొట్టేసిందట ఈ బ్యూటీ. మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో 158 చిత్రాన్ని తెరకెక్కించేందుకు రెడీ అవుతున్నాడు దర్శకుడు బాబీ. మెగా 158 అనే వర్కింగ్ టైటిల్‌తో తెరకెక్కనున్న ఈ సినిమాలో మెగాస్టార్ కూతురి పాత్రలో తొలుత 'ఉప్పెన' బ్యూటీ కృతి



శెట్టిని తీసుకోవాలని భావించారట. కానీ, ప్రస్తుతం సారా అర్జున్ క్రేజ్‌తో ఇంప్రెస్ అయిన మేకర్స్ చిరు కూతురి పాత్రకు ఆమెను తీసుకోవాలని చూస్తున్నారట. ఒకవేళ ఆమె నిజంగా ఈ సినిమాలో సెలెక్ట్ అయితే, ఆమె కెరీర్‌కు మంచి బూస్ట్ లభిస్తుందని చెప్పాలి. ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవి సరసన సీనియర్ హీరోయిన్ ప్రియమణి నటిస్తోందనే టాక్ వినిపిస్తోంది. మరి నిజంగానే ఈ మెగా ఆఫర్‌ను సారా అర్జున్ వినియోగించుకుంటుందా.? అనేది చూడాలి.




# ఉత్కంఠ రేపుతున్న మారెమ్మ

## త్వరలో విడుదలకు ఏర్పాట్లు

మాస్ మహారాజా రవితేజ సోదరుడు రఘు కుమారుడు మాధవ్ భూపతిరాజు హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'మారెమ్మ'. మంచాల నాగరాజ్ దర్శకత్వంలో రూరల్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమా టీజర్‌ను చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసింది.

టీజర్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగుతూ సినిమాపై ఆసక్తిని పెంచుతోంది. ఒక గ్రామంలో అకస్మాత్తుగా ప్రబలిన వింత వ్యాధి కారణంగా మనుషులు, పశువులు మృత్యువాత పడటం.. ఆ గండం నుండి గట్టెక్కించాలని గ్రామ దేవత 'మారెమ్మ తల్లి'ని గ్రామస్థులు వేడుకోవడం మనకు టీజర్‌లో చూపెట్టారు. గ్రామ దేవతకు మొక్కుకున్న దున్నపోతు కనిపించకుండా పోవడంతో ఆ గ్రామంలో చోటు చేసుకునే పరిణామాలు ఈ చిత్ర కథగా మనకు చూపెట్టనున్నారు. మాధవ్ తన మొదటి సినిమాతోనే మాస్ లుక్‌లో, ఇంటెన్స్ బాడీ లాంగ్వేజ్‌తో ఆకట్టుకుంటున్నాడు. మరీ ముఖ్యంగా పక్కా తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ యాక్షన్ సన్నివేశాల్లో ఆయన పర్ఫార్మెన్స్ మెప్పించేలా ఉంది. నిజ జీవిత సంఘటనల ఆధారంగా రూపొందుతున్న ఈ సినిమాలో దీపా బాలు హీరోయిన్‌గా నటిస్తుండగా వినోద్ కుమార్, వికాస్ వశిష్ట, దయానంద్ రెడ్డి, రూప లక్ష్మి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. మోక్ష ఆర్ట్స్ బ్యానర్‌పై మయూర్ రెడ్డి బండారు నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రశాంత్ ఆర్ విహారి సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని త్వరలో రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.



# పక్కా మాస్‌గా రామ్ చరణ్

## సరైన సమయంలో

# పెద్ది విడుదల


మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న ది మోస్ట్ అవైటెడ్ చిత్రం 'పెద్ది' కోసం మెగా ఫ్యాన్స్, ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దర్శకుడు బుచ్చిబాబు సానా డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాలో రామ్ చరణ్ పక్కా మాస్ అవతారంలో ప్రేక్షకులను థ్రిల్ చేసేందుకు రెడీ అవుతున్నాడు. రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా రానున్న 'పెద్ది' మూవీ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి ర్యాంపేజ్ క్రియేట్ చేస్తుందా అని అభిమానులు ఆశగా చూస్తున్నారు. అయితే, ఈ సినిమాను 2026 మార్చి 27న రిలీజ్ చేస్తున్నట్లు గతంలో మేకర్స్ వెల్లడించారు. కానీ, చిత్ర షూటింగ్‌కు సంబంధించి పెండింగ్ వర్క్ ఉండిపోవడంతో ఈ చిత్ర రిలీజ్ డేట్ వాయిదా వేశారు. ఇక ఇప్పుడు అదే రోజున పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' వస్తున్నట్లు ప్రకటించారు. దీంతో 'పెద్ది' చిత్రాన్ని ఏప్రిల్ 30న రిలీజ్ చేస్తున్నట్లు చిత్ర యూనిట్ తాజాగా ప్రకటించింది. లాంగ్ వీకెండ్ కలిసొస్తుండటంతో ఈ డేట్ అయితే పర్ఫెక్ట్‌గా ఉంటుందని 'పెద్ది' మేకర్స్ భావిస్తున్నారు. ఇక సమ్మర్ స్టోర్మ్‌ను 'పెద్ది' పట్టుకొస్తుండటంతో బాక్సాఫీస్ రికార్డులు బద్దలవ్వడం ఖాయమని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమాతో రామ్ చరణ్ ఎలాంటి ర్యాంపేజ్ క్రియేట్ చేయబోతున్నాడా అని వారు ఆసక్తిగా చూస్తున్నారు. ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా శివ రాజ్‌కుమార్ ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు. ఏఆర్.రెహమాన్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నారు.

# వారణాసిపై రూమర్లకు తెర

# పెదవి విప్పిన దర్శకధీరుడు

దర్శకధీరుడు ఎస్ఎస్ రాజమౌళి దర్శకత్వంలో మహేష్ బాబు హీరోగా రూపొందుతున్న అత్యంత ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి' గురించి ప్రస్తుతం సోషల్ మీడియాలో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. నవంబర్ 2025లో విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేయగా, ఇందులో మహేష్ బాబు 'రుద్ర'గా, ప్రియాంక చోప్రా 'మందాకిని'గా కనిపించనున్నారు. పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ చిత్రంలో 'కుంభ' అనే విలన్ పాత్రను పోషిస్తున్నారు. సుమారు రూ. 1300 కోట్ల భారీ బడ్జెట్‌తో గ్లోబల్ అడ్వెంచర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమా ఏప్రిల్ 7, 2027న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

ఇటీవల హైదరాబాద్‌లో



అంతర్జాతీయ మీడియాతో జరిగిన ఇంటర్వ్యూలో రాజమౌళి ఒక కీలక విషయాన్ని స్పష్టం చేశారు. ఈ సినిమాకు రెండో భాగం ఉంటుందా అనే సందేహానికి సమాధానమిస్తూ మొదట్లో దీనిని రెండు భాగాలుగా చేయాలని అనుకున్నప్పటికీ, చివరికి ఆ ఆలోచనను విరమించుకున్నామని తెలిపారు. 'వారణాసి' కేవలం ఒకే భాగంగా వస్తుందని, సుమారు మూడు గంటల నిడివితో ప్రేక్షకులను అలరిస్తుందని ఆయన స్పష్టత ఇచ్చారు. దీంతో పార్ట్–2 గురించి వస్తున్న రూమర్లకు తెరపడింది.

శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కేఎల్ నారాయణ షోయింగ్ బిజినెస్ బ్యానర్‌పై ఎస్ఎస్ కార్తికేయ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమాలో ప్రకాష్ రాజ్ కీలక పాత్రలో నటిస్తుండగా, ఇటీవల బాలీవుడ్ బ్లాక్ బస్టర్ హిట్ కొట్టిన ఒక ప్రముఖ తమిళ స్టార్ హీరో కూడా ఇందులో భాగమవుతున్నారు.

## ఉరకలేస్తున్న 'ఉస్తాద్ భగత్‌సింగ్'

# విడుదల వచ్చే నెల 26న

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్' కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా చూస్తున్నారు. దర్శకుడు హరీష్ శంకర్ ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తుండటంతో అంచనాలు భారీగా క్రియేట్ అయ్యాయి. ఈ కాంబినేషన్‌లో వచ్చిన 'గబ్బర్‌సింగ్' ఇండస్ట్రీ హిట్‌గా నిలవడంతో ఇప్పుడు మరోసారి ఆ మ్యాజిక్ 'ఉస్తాద్ భగత్‌సింగ్'తో రిపీట్ చేస్తారని అభిమానులు ఆశిస్తున్నారు. అయితే, ఈ సినిమా రిలీజ్ డేట్‌కు సంబంధించి మేకర్స్ తాజాగా ఓ క్లారిటీ ఇచ్చారు. 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రాన్ని గతంలో వాయిదా వేశారు. దీంతో ఇప్పుడు ఈ చిత్రాన్ని మార్చి 26, 2026లో రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ తాజాగా వెల్లడించారు. దీనికి సంబంధించిన రిలీజ్ డేట్ పోస్టర్‌ను వారు రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో పవన్ తనదైన వింటేజ్ పోజ్‌లో కనిపిస్తున్నారు. ఇక పవన్ లుక్స్ ఆకట్టుకునేలా ఉండటంతో ఈ సినిమాను ఎప్పుడెప్పుడు చూద్దామా అని అభిమానులు ఆతృతగా చూస్తున్నారు. ఈ సినిమాలో పవన్ ఓ పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటిస్తున్నారు. ఆయన సరసన అందాల భామలు శ్రీలీల, రాశి ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈ చిత్రానికి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఇక మార్చి 26న రిలీజ్ కానున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తాడో చూడాలి.

